ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

SATURDAY 21ST FEBUARY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 320 COST : 3\- KHAMMAM, TELANGANA

శనివారం 21 ఫిబ్రవరి 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 320 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఏలియన్స్ గుట్టు బయటపెడతాం

- వాటికి సంబంధించిన ఫైళ్లను వెల్లడిస్తాం
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడి

వాషింగ్టన్,ఫిబ్రవరి 20 అమెరికాలో ఏలియన్స్, యూఎఫ్‌ఓలకు సంబంధించిన ప్రభుత్వ ఫైళ్లను విడుదల చేసే పక్రియను ప్రారంభించాలని ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశించారు. గ్రహాంతరవాసులు, గుర్తుతెలియని ఎగిరే వస్తువులకు సంబంధించిన రహస్య ఫైళ్లను గుర్తించి.. వాటిని బహిర్గతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ట్రంప్

2వ పేజీలో..

# సాంకేతిక విప్లవంలో ఇదో అంకం

- మానవ మేధస్సుకు సవాల్ విసిరేలా ఎఐ
- ఎఐలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి
- హైదరాబాద్‌లో వార్ రూమ్ ఏర్పాటుకు సిద్ధం
- ఏఐ రంగంలో అవకాశాలు అందిపుచ్చుకోవాలి
- ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026లో సిఎం రేవంత్ రెడ్డి



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 20 (అక్షరం న్యూస్) గతంలో పారిశ్రామిక విప్లవం వచ్చింది. ఇప్పుడు సాఫ్ట్‌వేర్ విప్లవం నడుస్తోందని, అందులో భాగమే ఏఐ విప్లవమని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ రంగంలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి. ఏఐ అభివృద్ధి కోసం ప్రత్యేకమైన వార్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు.. ఏఐ వార్ రూమ్ కోసం హైదరాబాద్ ఎంతో అనువైన ప్రదేశం. హైదరాబాద్‌లో ఏఐ వర్సిటీని ఇప్పటికే సకల వసతులతో ఏర్పాటు చేశామని అన్నారు. ఢిల్లీలో నిర్వహించిన ఏఐ సమ్మిట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం పాల్గొని ప్రసంగించారు. మానవ చరిత్రలో అగ్ని, చక్రం, వ్యవసాయం, విద్యుత్, ఇంటర్నెట్ వంటి ఆవిష్కరణలు ప్రపంచాన్ని ఎలా మార్చాయో ప్రస్తావించారు. ఏఐ కూడా అలాంటి విప్లవాత్మక సాంకేతికతేనని, ఇది కేవలం ఇంకొక టెక్నాలజీ కాదని, మానవ పరిణామ క్రమంలో అత్యంత శక్తివంతమైన మలుపని అభివర్ణించారు. మునుపటి యంత్రాల మాదిరిగా కాకుండా ఏఐ స్వయంగా నేర్చుకోగలదని, విశ్లేషించ గలదని, నిర్ణయాలు తీసుకోగలదని పేర్కొన్నారు. రోబోటిక్స్‌తో కలిసినప్పుడు యంత్రాలు మానసిక మేధస్సుతో పాటు శారీరక సామర్థ్యాన్ని కూడా పొందుతున్నాయని వివరించారు. ప్రపంచ ఏఐ పోటీ ఇప్పటికే ప్రారంభమైందని.. కొన్ని దేశాలు, కంపెనీలు ముందంజలో ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఏఐ రంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయి. వాటిని భారత్ అందిపుచ్చు కోవాలి. ఏఐలో స్టార్టప్‌లను ప్రోత్సహించాలి. ప్రతి ఆరు నెలలకోసారి హైదరాబాద్ వంటి ప్రదేశంలో ఏఐ సదస్సులు జరగాలని రేవంత్ అన్నారు. ప్రపంచంలోని టెక్నాలజీ దిగ్గజాలన్నీ ఈ సదస్సుకు వచ్చాయని, ఆలోచనలే మన జీవితాలను మార్చివేస్తాయని చెప్పారు. మనిషి అత్యున్నత ఆవిష్కరణ అయిన ఏఐ ఫలితాలు మన కోసం చూస్తున్నాయి. మనిషి కంటే ఏఐకి ఎక్కువ తెలివితేటలు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం యావత్ ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో భారత్ ముందంజలో నిలవాలంటే కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేక ఏఐ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఏఐ వినియోగం, నియంత్రణ, చట్టపరమైన మార్గదర్శకాలు, జాతీయ భద్రత వంటి అంశాలను సమగ్రంగా నిర్వహించేందుకు ప్రత్యేక వ్యవస్థ అవసరమని సీఎం స్పష్టం చేశారు. గత పారిశ్రామిక విప్లవాల సమయంలో జరిగిన అవకాశ నష్టాలను గుర్తు చేస్తూ, ఈసారి భారత్ అలాంటి తప్పిదం చేయకూడదని హెచ్చరించారు. సేవలు, సాఫ్ట్‌వేర్ రంగాల్లో విజయం సాధించిన భారత్, ప్రపంచ స్థాయి కోర్ టెక్నాలజీ ఉత్పత్తుల్లో కూడా

మిగతా 2వ పేజీలో..



## బెంగాల్ సర్ ప్రక్రియ ప్రహసనం

- పరస్పర విమర్శలు సాగడంపై దురదృష్టకరం
- వివాదాల పరిష్కారానికి జ్యుడిషియల్ అధికారుల నియామకం
- హైకోర్టుకు ఓటర్ల జాబితాల సవరణ పక్రియ పర్యవేక్షణ
- సుప్రీంకోర్టు ధర్మాసనం సంచలన నిర్ణయం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 20(అక్షరం న్యూస్) ఓటర్ రోల్ క్లీన్-అప్ డ్రైవ్ విషయంలో పశ్చిమబెంగాల్ ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ మధ్య పరసర్ప నిందారోణపలు చోటుచేసుకోవడం, ఎస్ఐఆర్ పక్రియపై సంక్లిష్ట పరిస్థితులు తలెత్తిన నేపథ్యంలో సుప్రీంకోర్టు శుక్రవారంనాడు సంచలన నిర్ణయం తీసుకుంది. ఓటర్ల జాబితాల సవరణపై దురదృష్టకరమైన విమర్శల ఆట కొనసాగుతోందని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఓటర్ల జాబితాల సవరణ పక్రియను పర్యవేక్షించేందుకు న్యాయాధికారులను నియమించాలని కోల్‌కతా హైకోర్టును ఆదేశించింది. ఎస్ఐఆర్‌లో అభ్యంతరాలు, వివాదాలను జ్యుడిషియల్ ఆఫీసర్లు పరిష్కరిస్తారని పేర్కొంది. రాజ్యాంగ బద్ధ వ్యవస్థలైన రాష్ట్రం,

మిగతా 2వ పేజీలో..



## ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌పై రకరకాల వ్యాఖ్యానాలు

కాంగ్రెస్‌లో భిన్నాభిప్రాయాలు..అభినందించిన శశిథరూర్

2వ పేజీలో..



## యాదాద్రిలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

మత్స్యావతార అలంకారంలో నారసింహుడు

యాదగిరిగుట్ట,ఫిబ్రవరి20 మహిమాన్విత యాదగిరి గుట్టపై పంచ నారసింహుడిగా కొలువైన దేవ దేవుడి మత్స్యావతార అలంకార వైభవం భక్త జనులను అలరించింది. స్వామి వారి ప్రధానాలయం లక్ష్మీనరసింహస్వామి వారి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడోరోజు శుక్రవారం నిత్యపూజ కైంకర్యాల అనంతరం మూలమంత్ర, మూర్తి మంత్ర హోమాలను వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామివారిని అభిషేకించి మత్స్యావతారుడిగా అలంకరించి ఆస్థానం చేశారు. నాలుగు వేదాలు, పురాణాలు, ఉపనిషత్తులు, దివ్యప్రబంధ ప్రాశుర పఠనాలను కనుల పండువగా

మిగతా 2వ పేజీలో..

## బ్రిటన్‌లో ఎప్‌స్టీన్ సెక్స్ రాకెట్‌పై తీవ్ర దుమారం

మాజీ యువరాజు ఆండ్రూ సమక్షంలోనే బాలికకు కరెంట్ షాక్

లండన్,ఫిబ్రవరి20 ఎప్‌స్టీన్ సెక్స్ రాకెట్ బ్రిటన్‌లో తీవ్ర దుమారం రేపుతోంది. ఈ వ్యవహారంలో ఆ దేశ రాజ కుటుంబానికి చెందిన మాజీ యువరాజు ఆండ్రూ మౌంట్‌బాటెన్- విండ్సర్‌ను పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఆయన గురించి మరిన్ని ఆరోపణలు బయటకు వచ్చాయి. బ్రిటన్ మీడియా కథనాల ప్రకారం.. ఆరు నుంచి ఎనిమిది సంవత్సరాల వయసున్న ఓ బాలికకు సెక్స్ రాకెట్ నేరస్థుడు ఎప్‌స్టీన్ ఎలక్ట్రిక్ షాక్ ఇచ్చి హింసించాడని, అప్పుడు ఆండ్రూ అక్కడే ఉన్నాడని ఆ కథనాలు పేర్కొన్నాయి. ఆ బాలికను టేబుల్‌పై బంధించి ఈ

మిగతా 2వ పేజీలో..

## కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డికి అస్వస్థత

హుటాహుటిన హైదరాబాద్ నిమ్స్‌కు తరలింపు



హైదరాబాద్,ఫిబ్రవరి20 కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి జీవన్ రెడ్డి అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, విరేచనాలతో బాధపడు తుండగా కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్‌కు తరలించారు. కాగా, జీవన్ రెడ్డి ఇటీవల కాలంగా కాంగ్రెస్ పార్టీలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ లో చేరిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్, జీవన్ రెడ్డి మధ్య వర్గపోరు కొనసాగుతోంది.ఒక దశలో పార్టీని కూడా వీడుతానని జీవన్ రెడ్డి అలకబూనడంతో అధిష్ఠానం బుజ్జగింపులతో వెనక్కి తగ్గారు. ఇటీవల నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల్లో సైతం తన వర్గం అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకున్నాడు. సీనియర్ అయిన తనను సరిగా గౌరవం ఇవ్వడం లేదని అసృంతృప్తికి లోనవుతున్నాడు. జీవన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

మిగతా 2వ పేజీలో..

## రేషన్ బియ్యం నాణ్యతలో రాజీ పడొద్దు

హైదరాబాద్,ఫిబ్రవరి 20 :పేద ప్రజలు కూడా సంపన్నులతో సమానంగా సన్నబియ్యంతో భోజనం చేయాలన్న మహత్తర సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం సరఫరా చేస్తున్నట్లు పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి మరియు ఎక్స్-ఆఫిషియో కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తెలిపారు. బియ్యం నాణ్యత విషయంలో ఏమాత్రం రాజీ పడకూడదని ఆయన అధికారులను కఠినంగా ఆదేశించారు.శుక్రవారం హైదరాబాద్‌లోని బాగ్ లింగంపల్లిలో ఉన్న సివిల్ సప్లైస్ గోదామును కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ~దాపు రెండు గంటలపాటు

మిగతా 2వ పేజీలో..

## ఆయిల్ పామ్ సాగుతో తెలంగాణ రైతాంగానికి మహర్దశ

- ఈ ఏడాది 1.25 లక్షల ఎకరాల్లో సాగుకు రూ.456 కోట్లు కేటాయింపు
- పామాయిల్ ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలి
- దేశవ్యాప్తంగా 70 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేయాలి
- కామారెడ్డి జిల్లాలో మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ లో మంత్రి తుమ్మల




కామారడ్డి,ఫిబ్రవరి 20 తెలంగాణ రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగుతో రైతాంగానికి మహర్దశ పట్టనుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం పాల్వంచమర్రి గ్రామంలో ఉద్యాన ,పట్టు

మిగతా 2వ పేజీలో..

## ఏలియన్స్ గుట్టు బయటపెడతాం

➢ మొదటి పేజి తరువాయి

తీసుకున్న ఈ సంచలన నిర్ణయంతో గ్రహాంతర వాసుల ఉనికిపై దశాబ్ద కాలంగా సాగుతున్న అమెరికన్ల ఉత్కంఠకు తెరపడనుంది. ప్రజల్లో ఈ రహస్యాల పట్ల ఉన్న ఆసక్తిని తీర్చాలని భావించే ఈ నిర్ణయం తీసుకున్నట్టు తన ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ పేర్కొన్నారు. యూఎస్ మాజీ ప్రెసిడెంట్ బరాక్ ఒబామా.. గ్రహాంతరవాసులు ఉన్నారని ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో వ్యాఖ్యానించడంతో ఈ వివాదం రాజుకుంది. దీనిపై ఒబామా నాడు మాట్లాడుతూ.. 'గ్రహాంతర వాసులు ఉన్నది నిజమే కావచ్చు. కానీ నేనెప్పుడూ వారిని చూడలేదు' అని అన్నారు. అమెరికాలోని ఏరియా 51లో వారిని దాచిపెట్టారనే ప్రచారంలో ఎలాంటి వాస్తవమూ లేదని ఆయన వ్యాఖ్యానించారు. తన పదవీ కాలంలో ఏలియన్స్ భూమిపై సంచరించినట్టు ఎలాంటి ఆధారాలూ లభించలేదని స్పష్టం చేశారు. అయితే.. ఈ సమాచారాన్ని ఒబామా బహిర్గతం చేయడాన్ని తప్పుబట్టారు ట్రంప్. క్లాసి÷డ్ సమాచారాన్ని బయటపెట్టి ఒబామా పెద్ద తప్పుచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైరల్ అయిన ఒబామా 'ఏరియా 51' వ్యాఖ్యలను ట్రంప్ ఉదహరిస్తూ.. 'ఏలియన్స్‌లో ఎవరున్నారో నిజంగా నాకు తెలియదు. కానీ ప్రభుత్వం వద్దనున్న సమాచారాన్ని మాత్రం బయటపెడతాను' అని ట్రంప్ పేర్కొన్నారు. అయితే.. గ్రహాంతర సాంకేతికతకు సంబంధించి తమ వద్ద ఎలాంటి ఆధారాలూ లభించలేదని 2024 మార్చిలో పెంటగాన్ ఓ నివేదికలో పేర్కొంది. రెండో ప్రపంచ యుద్ధం అనంతరం.. వాటికి సంబంధించిన సమాచారమేమీ లేదని.. ఆకాశంలో కనిపించిన వింత వస్తువులు సహజమైనవి కావచ్చని స్పష్టం చేసింది. కానీ దీనిపై ఇప్పుడు ట్రంప్ సెక్రటరీ ఆఫ్ వార్ సహా ఇతర ఏజెన్సీ సంస్థలను రంగంలోకి దింపి ఈ రహస్య పక్రియను ఛేదించేందుకు యత్నించడం చర్చనీయాంశమైంది. అయితే.. ఈ రహస్య పత్రాలను ప్రజల ముందుకు తీసుకువస్తారా లేదా అనే విషయమై ఎలాంటి స్పష్టతనివ్వలేదు ట్రంప్. ఈ్గ÷ళ్లైలో అత్యంత సంక్లిష్టమైన, ఆసక్తికరమైన, ముఖ్యమైన విషయాలకు సంబంధించిన సమాచారం ఏది ఉన్నా బహిర్గతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఏది ఏమైనా ట్రంప్ తాజా నిర్ణయంతో.. అంతరిక్షంలో ఉన్న ఇతర జీవుల ఉనికిపై అమెరికా ప్రభుత్వ అధికారిక వైఖరి ఏంటనే దానిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. దీంతో ఎన్నో ఖగోళ విషయాలు బయటకు వస్తాయని, చాలా మందికి అంతుచిక్కని ప్రశ్నలకు సమాధానం లభించనుందని శాస్త్రవేత్తల్లో ఆసక్తి నెలకొంది.

## యాదాద్రిలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

➢ మొదటి పేజి తరువాయి

చేపట్టారు.దుష్ట శిక్షణ..శిష్ట రక్షణ కోసం మహా విష్ణువు అవతార రూపాల్లో స్వామివారిని ఉత్సవాల్లో అలంకరించి సేవించడం ప్రత్యేకత అంటూ ప్రధానార్చకులు మత్స్యావతార విశిష్టతను వివరించారు. పట్టు వస్త్రాలు, బంగారు, వజ్రా భరణాలు, వివిధ రకాల పుష్పాలతో దివ్య మంగళకరంగా అలంకరించిన స్వామి వారిని కొలుస్తూ మంత్రోచ్ఛరణలు, మూలమంత్ర జప స్తోత్రాలు సాగుతుండగా గోవిందనామ స్మరణ మార్మోగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భవాని శంకర్, అనువంశిక ధర్మకర్త బీ. నరసింహ మూర్తి, డీఈవో భాస్కర్ శర్మ, ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచార్యులు, భట్టర్ సురేంద్రాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగుతో తెలంగాణ రైతాంగానికి మహర్దశ

పరిశ్రమ శాఖతో పాటు హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు సింగిరెడ్డి బలరాం ఆరున్నర ఎకరాల వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ పామ్ మొక్కలు నాటిన అనంతరం మంత్రి మాట్లాడుతూ, సంప్రదాయ పంటలతో నష్టాలు ఎదుర్కొంటున్న రైతులకు ఆయిల్ పామ్ సాగు దీర్ఘకాలిక లాభాలను అందిస్తుందని తెలిపారు. పామాయిల్ ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలంటే దేశవ్యాప్తంగా సుమారు 70 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేపట్టాల్సిన అవసరం ఉందని, ఈ పంట రైతుల కుటుంబాలను ఆర్థికంగా బలపరుస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 2.88 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు ఉన్నదని, ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు 32,923 మంది రైతులు 1,05,455 ఎకరాల్లో ఈ పంట సాగును చేపట్టారని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 1.25 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగును విస్తరించేందుకు రూ.456 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెండు ప్రాసెసింగ్ మిల్లులు పనిచేస్తుండగా, సిద్దిపేట జిల్లా నర్మేట్టలో నిర్మాణం పూర్తయిన ఫ్యాక్టరీ త్వరలో అందుబాటులోకి రానుందని మంత్రి చెప్పారు. ఆయిల్ పామ్ సాగులో అంతర పంటలను సాగు చేస్తూ రైతులు అధిక లాభాలు పొందే అవకాశం ఉందని తెలిపారు. ఈ పంట నాలుగు సంవత్సరాల్లో దిగుబడిని ఇవ్వడం ప్రారంభించి 30 నుంచి 40 సంవత్సరాల పాటు ఆదాయం అందిస్తుందని పేర్కొన్నారు. అంతేకాకుండా అంతరపంటల ద్వారా కూడా అధిక లాభాలను పొందే అవకాశాలు ఉన్నాయన్నారు. ఆయిల్ పామ్ సాగు చేపట్టాలనుకునే రైతులకు ఆయిల్ పామ్ మొక్కలు, ఎరువులు, డ్రిప్ సౌకర్యాలను ప్రభుత్వం రాయితీ మీద అందిస్తుందని, రైతుకు ఎకరాకు రూ.51,000 సబ్సిడీ రూపంలో అందచేయడం జరుగుతున్నదని, అందుబాటులో ఉన్న ఈ అవకాశాలను వినియోగించుకుని రైతులు పెద్దఎత్తున ఆయిల్ పామ్ సాగును చేపట్టాలని మంత్రి సూచించారు. కామారెడ్డి జిల్లాలో 20 వేల ఎకరాలకు పైగా ఆయిల్ పామ్ సాగును విస్తరించేందుకు రైతులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ పంట ద్వారా ఎకరానికి సంవత్సరానికి రూ.2 లక్షల వరకు ఆదాయం పొందే అవకాశముందని, మార్కెట్ సమస్యలు లేకుండా సాగు చేయగల పంట ఇదేనని పేర్కొన్నారు.తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సు వాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల మాదిరిగా కామారెడ్డి జిల్లా కూడా ఆయిల్ పామ్ సాగులో ముందంజలో నిలవా లని సూచించారు. హిందుస్థాన్ యూనిలీవర్ ప్రతినిధి వరుణ్ మెహత మాట్లాడు తూ కంపెనీ తరపున సాగు, మార్కెటింగ్‌కు పూర్తి సహకారం అందిస్తున్నామని తెలిపారు. డ్రిప్ సౌకర్యానికి అదనంగా కంపెనీ ద్వారా రూ.5,000 ప్రోత్సాహకంగా ఇస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానశాఖ డైరెక్టర్ యాస్మిన్ బాషా, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, అదనపు కలెక్టర్ మదన్ మోహన్, ఉద్యాన శాఖ అదనపు డైరెక్టర్ సరోజిని, జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, జిల్లా ఉద్యాన అధికారి జ్యోతి, మున్సిపల్ చైర్‌పర్సన్, సర్పంచ్ శేకర్ తదితరులు పాల్గొన్నారు. హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ ప్రతినిధులు యూజెన్, యోగేష్ మిశ్రా, విపుల్ పాటిల్, వరుణ్ మెహత, సుందర్ మహాజన్, రతీష్ మాత్యు, విజయ రంగస్వామి కూడా హాజరయ్యారు.

# ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌పై రకరకాల వ్యాఖ్యానాలు

### కాంగ్రెస్‌లో భిన్నాభిప్రాయాలు..అభినందించిన శశిథరూర్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి20 ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌పై రకరకాల వ్యాఖ్యానాలు వచ్చాయి. ప్రధానంగా కాంగ్రెస్‌లో దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ మరోసారి కేంద్ర ప్రభుత్వంపై ప్రశంసలు కురిపించారు. ఢిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ చాలా బాగా జరిగిందంటూ కొనియాడారు. పెద్ద కార్యక్రమాల్లో కొన్ని అవాంతరాలు జరుగుతుంటాయని.. అయినా కూడా కేంద్రం చాలా బాగా నిర్వహించిందని మెచ్చుకున్నారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ఏఐ సమ్మిట్‌ను విమర్శించారు. 'అస్తవ్యస్తమైన ప్రజా సంబంధాల ప్రదర్శన' అని అభివర్ణించారు. చైనా ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. అలాగే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే కూడా తీవ్రంగా తప్పుపట్టారు. ఫిబ్రవరి 17న జరిగిన శిఖరాగ్ర సమావేశాల ప్రారంభ రోజున పొడవైన క్యూలు, భారీ జనసమూహం, లాజిస్టికల్ సమస్యలు ఉన్నట్లు వార్తలు వచ్చాయి. భద్రతా సిబ్బంది నుంచి స్పష్టమైన సూచనలు లేకుండానే గేట్లు మూసేశారని సందర్శకులు తెలిపారు. పెద్ద ఎత్తున వార్తలు హల్‌చల్ చేశాయి. అలాగే గ్రేటర్ నోయిడాకు చెందిన గల్గోటియాస్ విశ్వవిద్యాలయం వివాదానికి దారితీసింది. 'ఓరియన్' అనే రోబోటిక్ కుక్కపై విమర్శలు రావడంతో ఆ విశ్వవిద్యాలయాన్ని ఎక్స్‌పో స్థలాన్ని ఖాళీ చేయమని కోరారు. ఇదిలా ఉంటే ఏఐ సమ్మిట్ నిర్వహణను రాహుల్ గాంధీ తప్పుపడితే.. శశిథరూర్ మాత్రం అభినందించారు. శిఖరాగ్ర సమావేశానికి వెళ్లే అవకాశం నాకు లభించకపోయినా శుక్రవారం నేను ఇక్కడ మాట్లాడుతున్నాను. నాకు అర్థమైనంత వరకు మొదటి రెండు రోజులు చాలా బాగా గడిచాయి. కొన్ని లోపాలు, కొన్ని సంస్థాగత విషయాలు ఉన్నాయి. ఇవి ఒక పెద్ద కార్యక్రమంలో జరుగుతాయని శశిథరూర్ తెలిపారు. ఇటీవలే శశిథరూర్‌తో కాంగ్రెస్ పెద్దలు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయా సమస్యలపై చర్చించారు. కేరళ ఎన్నికల వేళ ఇదో శుభపరిణామంగా భావించారు. మళ్లీ ఇంతలో ఏమైందో ఏమో తెలియదు గానీ.. మరోసారి కేంద్ర ప్రభుత్వాన్ని శశిథరూర్ ప్రశంసించారు.

## బ్రిటన్‌లో ఎప్‌స్టీన్ సెక్స్ రాకెట్‌పై తీవ్ర దుమారం

➢ మొదటి పేజి తరువాయి

అరాచకానికి పాల్పడ్డారని ఓ గుర్తుతెలియని వ్యక్తి సమాచారమిచ్చారు. ఈ ఆరోపణలు ఎఫ్‌బీఐ పత్రాల్లో ఉన్నాయి. ఈ ఘటన బ్రిటన్‌లోని ఫ్రాగ్మోర్ కాటేజ్‌లో జరిగిందని ఆ కథనాలు వెల్లడించాయి. అయితే ఆండ్రూ మాత్రం తనపై వచ్చిన ఈ ఆరోపణలను ఎప్పటికప్పుడు ఖండించారు. 1994 నుంచి 1996 మధ్యలో హ్యూమన్ ట్రాఫికింగ్, మైనర్ బాలికపై లైంగిక వేధింపుల ఆరోపణల గురించి అవగాహన ఉందని సర్రే పోలీసులు వెల్లడించారు. అయితే దానిపై తమకు ఎలాంటి ఫిర్యాదు రాలేదని చెప్పారు. తమ వద్ద ఉన్న సమాచారం ప్రకారం.. ఈ రెండు ఘటనలకు సంబంధం లేదని పేర్కొన్నారు. అయితే ప్రస్తుత ఆరోపణలకు సంబంధించి ఎవరివద్ద అయినా సమాచారం ఉంటే తమకు రిపోర్ట్ చేయాలని కోరారు. కాగా.. అమెరికాలో లైంగిక నేరాలకు పాల్పడిన జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో సంబంధాలు పెట్టుకోవడమే కాకుండా.. అధికార దుర్వినియోగానికి పాల్పడిన ఆరోపణలపై ఆండ్రూను గురువారం పోలీసులు అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. కొన్ని గంటలు విచారించిన అనంతరం ఆయన విడుదలయ్యారు. అయితే ప్రస్తుతానికి ఆయనపై ఎలాంటి అభియోగాలు మోపలేదు.

## సీఎం కప్ - 2025 సెకండ్ ఎడిషన్ ప్రారంభం

### గచ్చిబౌలి స్టేడియంలో ప్రారంభించిన మంత్రి శ్రీహరి

### క్రీడాకారులను ప్రోత్సహించే లక్ష్యంతో సాగుతున్నామని వెల్లడి

హైదరాబాద్,ఫిబ్రవరి 20 సీఎం కప్ - 2025 సెకండ్ ఎడిషన్ అట్టహాసంగా ప్రారంభంఅయ్యింది. మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఎండి సోనీ బాలాదేవి, క్రీడా శాఖ అధికారులు ప్రారంభ కార్యక్రమానికి హాజరయ్యారు. తెలంగాణలోని 33 జిల్లాల నుంచి వివిధ స్కూల్స్, కాలేజీల నుంచి వచ్చిన విద్యార్థుల మార్చ్ తో మంత్రి వాకిటి శ్రీహరి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా లేజర్ షో, శివమణి ప్రదర్శన ఆకట్టుకున్నాయి. సీఎం కప్ 2025 సెకండ్ ఎడిషన్ ను ప్రారంభిస్తున్నట్లు మంత్రి వాకిటి శ్రీహరి ప్రకటించారు. రాష్టాన్ని క్రీడల్లో అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చారన్నారు. ఆటల్లో క్రమశిక్షణ ఉంటేనే విజయం సాధ్యం అన్నారు. అంతర్జాతీయ పోటీల్లో క్రమశిక్షణ లేకపోవడం వల్లనే విజయాలు సాధించలేకపోతున్నాం అన్నారు. క్రీడల్లో స్వార్థం, నైపుణ్యం ఉంటేనే రాణిస్తాం. బాల్యంలో ఒక లక్ష్యం పెట్టుకుంటేనే మంచి భవిష్యత్ ఉంటుంది. ప్రతి క్రీడాకారుడు ఆటల మీద దృష్టి సారించాలి. ఆడాలనే కసి ఉంటేనే దేశం తరపున ఆడే అవకాశం వస్తుంది. ఆటలో లీనమై, అదే ప్రపంచం అనుకోని ముందుకు నడవండి అప్పుడే జీవితం బాగుటుంది. గత ప్రభుత్వాలు ఆటలను పట్టించుకోలేదు. తెలంగాణ అంతటా క్రీడా స్ఫూర్తి నింపాలని ఆలోచనతో సీఎం రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని వివరించారు. ఆటలను టైం పాస్ గా కాకుండా విజయం సాధించే దిశగా అడుగులు వేయండి.దేశం, రాష్ట్రం తరుపున ఆడాలనే స్ఫూర్తి ఉండాలని సూచించారు. ఇకపోతే సీఎం కప్ -2026 సెకండ్ ఎడిషన్ కార్యక్రమం సందర్భంగా నేషనల్ మాస్టర్స్ అ÷-లథెట్స్ అసోసియేషన్ కు సంబంధించిన వివిధ విభాగాల్లో అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్రస్థాయి మెడల్స్ సాధించిన అథ్లెట్స్ ను క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అభినందించారు. వివిధ అ÷-లథెట్స్ లో మెడల్స్ సాధించి భారత, తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన అథ్లెట్స్ ను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని మంత్రి వాకిటి శ్రీహరి పిలుపునిచ్చారు.

## సాంకేతిక విప్లవంలో ఇదో అంకం

➢ మొదటి పేజి తరువాయి

నాయకత్వం వహించాలని పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ పరిణామాలను నిశితంగా పర్యవేక్షించేందుకు కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతో జాతీయ ఏఐ వార్ రూమ్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. కేంద్రం అనుమతిస్తే హైదరాబాద్‌లో అలాంటి వార్ రూమ్ నిర్వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రపంచ స్థాయి పరిశోధనలకు ఊతమిచ్చే ఏఐ యూనివర్సిటీని దేశంలో స్థాపించాలని సూచించారు. ఏఐ విస్తరణ నేపథ్యంలో ఉపాధిపై ఉద్భవిస్తున్న ఆందోళనలను ప్రస్తావిస్తూ.. కొన్ని రంగాల్లో ఉద్యోగ నష్టాలు సంభవించవచ్చని పేర్కొన్నారు. అయితే సరైన రీస్కిల్లింగ్, అప్-స్కిల్లింగ్ చర్యల ద్వారా ఏఐ వల్ల సృష్టించబడే కొత్త అవకాశాలు మరింత విస్తృతంగా ఉంటాయని అభిప్రాయపడ్డారు. యువతను ఏఐ - ఆధారిత భవిష్యత్తుకు సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు.స్టార్టప్‌లకు మద్దతు కల్పించేందుకు జాతీయ ఏఐ నిధి ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. దేశవ్యాప్తంగా ఏఐ ఆవిష్కరణలకు కేంద్రంగా నిలిచే 'ఏఐ స్టార్టప్ విలేజ్'ను తెలంగాణలో ఏర్పాటు చేయడానికి రాష్ట్రం సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఏఐ రంగంలో విధానాలు, చట్టాలు, నైతిక ప్రమాణాలకు మార్గనిర్దేశర చేసే అత్యున్నత సంస్థగా ఇండియా ఏఐ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు.సామాజిక న్యాయం, పేదరిక నిర్మూలన, ప్రజా సేవల మెరుగుదల, జాతీయ భద్రతకు తోడ్పడేలా.. ఏఐ అభివృద్ధి ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. బాధ్యతాయుతమైన, సమ్మిళిత, భవిష్యత్ దృష్టితో కూడిన ఏఐ వ్యవస్థను నిర్మించేందుకు ప్రపంచ నిపుణులు, సంస్థలు కలిసి పనిచేయాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ మార్పు యుగంలో భారత్ నాయకత్వం వహించాల్సిన సమయం ఇదేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

## బెంగాల్ సర్ ప్రక్రియ ప్రహసనం

➢ మొదటి పేజి తరువాయి

ఎన్నికల కమిషన్ మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణల పర్వం నడుస్తోంది. దీంతో ఎస్‌ఐఆర్ పక్రియ అభ్యంతరాలు, వివాదాల మధ్య చిక్కుకుంది' అని సీజేఐ సూర్యకాంత్ పేర్కొన్నారు. ఎస్‌ఐఆర్ కోసం పనిచేస్తున్న జిల్లా జడ్జి హోదాలో ఉన్న మాజీ న్యాయాధికారులను కూడా ఈ పక్రియ కోసం నియమించాలని, అసాధారణ పరిస్థితుల కారణంగా అసాధారణ ఉత్తర్వులు జారీ చేయాల్సి వచ్చిందని ఈ సందర్భంగా సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. న్యాయాధికారుల నియామకం, బాధ్యతలకు సంబంధించి సమగ్ర ప్లాన్ కోసం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో శనివారంనాడు సమావేశం కావాలని ఎన్నికల కమిషనర్, చీఫ్ సెక్రటరీ, పోలీస్ చీఫ్, ఇతర ఉన్నతాధికారులను సుప్రీంకోర్టు ఆదేశించింది. జ్యుడిషియల్ ఆఫీసర్ల జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితిని సృష్టించడంపై సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు వేసింది. 'రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని ఆశించాం. అయితే కమ్యూనికేషన్ విషయంలో వ్యవహరించే తీరు ఇదేనా? ఫిబ్రవరి 9వ తేదీ ఆదేశాలకు ఫిబ్రవరి 17న స్పందించారు. 8,500 ఆఫీసర్లను పంపామంటారు. మేము మైక్రో అబ్జర్వర్లం కాదు. ఈ వ్యవహారం మాకు తీవ్ర అసంతృప్తిని కలిగిస్తోంది. రాష్ట్రాలు సహకరిస్తాయని మేము భావిస్తాం. మాకు ప్రైవేటు వివరణలు అవసరం లేదని సీజేఐ అన్నారు. ఎస్‌ఐఆర్‌పై జరుపుతున్న పోరాటాన్ని ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ఇటీవల ఢిల్లీకి తీసుకువెళ్లారు. ఎన్నికల కమిషన్ ఉన్నతాధికారులతో సమావేశానంతరం బహిరంగంగానే ఆమె హెచ్చరికలు చేశారు. ఎన్నికల కమిషన్ ముందు లక్షలాది మంది బాధితులను పెరేడ్ చేయిస్తామన్నారు. మమతా బెనర్జీ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ ఈసీ మండిపడింది. ఎన్నికల అధికారులు ఎంతో సంయమనంతో గౌరవంతో ఆమెతో మాట్లాడినట్టు తెలిపింది. అయితే బెంగాల్ ఓటర్ల జాబితా క్లీనప్ పేరుతో నిజమైన ఓటర్లను జాబితా నుంచి మినహాయించారని మమతా బెనర్జీ ఆరోపించారు. బీజేపీ పాలిత రాష్ట్రమైన అస్సాంలో ఎందుకు ఎస్‌ఐఆర్ పక్రియ నిర్వహించలేదని నిలదీశారు. ఎన్నికల సంఘం బీజేపీ ఏజెంట్‌గా వ్యవహరిస్తోందని తప్పుపట్టారు.

## రేషన్ బియ్యం నాణ్యతలో రాజీ పడొద్దు

➢ మొదటి పేజి తరువాయి

గోదాములో నిల్వ ఉన్న బియ్యం సంచులను యాదృచ్ఛికంగా తెరిపించి నాణ్యతను స్వయంగా పరిశీలించారు. బియ్యంలో నూకల శాతం, తేమ శాతం వంటి అంశాలపై అధికారులను ప్రశ్నించి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. గోదాముకు వచ్చిన బియ్యాన్ని స్వీకరించే దశలోనే క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిల్వలను తిరస్కరించాలని గోదాం ఇన్‌చార్జీలకు సూచించారు. ఈ విషయంలో ఏం మాత్రం రాచి పడిన కఠినంగా వ్యవహరిస్తానని హెచ్చరించారు. ప్రజలకు చేరే ప్రతి బియ్యం గింజ నాణ్యమైనదిగా ఉండేలా బాధ్యతగా వ్యవహరించాలన్నారు.సరఫరా వ్యవస్థలో పారదర్శకత కోసం స్టాక్ రిజిస్టర్లు, ఇన్‌వర్డ్?అవుట్‌వర్డ్ వివరాలు, రవాణా రికార్డులను కమిషనర్ పరిశీలించారు. రేషన్ షాపులకు బియ్యం సరఫరాలో ఎలాంటి ఆలస్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

÷రిళిదాములో పని చేస్తున్న హమాలీలతో మాట్లాడిన కమిషనర్ గారు వారి పనివాతావరణం, సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.'ప్రజల విశ్వాసమే మా బలం. ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలంటే నాణ్యతే ప్రమాణం కావాలి. రేషన్ బియ్యం విషయంలో చిన్న తప్పిదం కూడా సహించమని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ తనిఖీలో హైదరాబాద్ జిల్లా మేనేజర్ కె. సాయి అరుణ్, అదనపు జిల్లా మేనేజర్ దీప్తి, గోదాం ఇన్‌చార్జీలు గోపాలకృష్ణ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్‌లో తెలంగాణలో సర్ ప్రక్రియ

### జిల్లాల అధికారులకు ఎన్నికల అధికారి సూచనలు

హైదరాబాద్,ఫిబ్రవరి 20 ఏప్రిల్‌లో ప్రారంభం కానున్న ప్రత్యేక ఓటర్ల సమగ్ర సవరణ ఎస్‌ఐఆ÷-కు సంబంధించి సన్నాహకాలను వేగవంతం చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి శిక్షణ కార్యక్రమాలను ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని సీఈవో కార్యాలయం నుంచి మెదక్, మల్కాజిగిరి, సంగారెడ్డి, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల సహాయ ఎన్నికల నమోదు అధికారులకు ఆన్‌లైన్ శిక్షణ నిర్వహించారు.మొత్తం 195 మంది ఏఈఆర్‌ఓలు ఈ శిక్షణలో పాల్గొన్నారు. ఓటరు జాబితాల తయారీ, నవీకరణ, నిర్వహణ అంశాలపై విపులంగా అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాల్లో చేర్చడం, అనర్హుల పేర్లను తొలగించడం, వివరాల సవరణ వంటి అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు అందించారు.÷ూబోయే ఎస్‌ఐఆర్‌ను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సన్నాహకాలను సమయానికి పూర్తి చేయాలని సుదర్శన్ రెడ్డి అధికారులకు దిశానిర్దేశర చేశారు. ఓటరు జాబితాల స్వచ్ఛతను కాపాడటంలో ఏఈఆర్‌ఓల పాత్ర అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు. న్నికల పక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ఈ శిక్షణ కార్యక్రమాలు దోహదం చేస్తాయని అధికారులు తెలిపారు.

# సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు







**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 20 (అక్షరం న్యూస్)**

ఇల్లందు మండలం బోయి తండాలో శుక్రవారం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడినవి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ పాటిల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తండా వాసులు సంప్రదాయ పద్ధతిలో హారతి ఇచ్చి, సంప్రదాయ నృత్యాలతో ఆయనకు స్వాగతం పలికారు. కలెక్టర్ చేతుల మీదుగా భోగ్ కార్యక్రమం నిర్వహించబడగా, అనంతరం అన్నదానం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకుని సమాజం అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని సూచించారు. యువత చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. యువత భవిష్యత్తు అభివృద్ధి కోసం జిల్లా పరిపాలన వంతు సహకారం అందిస్తుందని పేర్కొన్నారు.

మారుమూల ప్రాంతమైన ఈ తండాలో విద్యావంతులు ఎదగడం ప్రశంసనీయమని, ఉన్నత విద్య సాధించిన వారిని చూసి ఇతరులు స్ఫూర్తి పొందాలని సూచించారు.

తమ తండాకు జిల్లా కలెక్టర్ పర్యటనపై తండా వాసులు సంతోషం వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో డా. బన్సీ, డా. సునీంద్ర, డా. రామ్ నివాస్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

**భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ బి. రాహుల్**



**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 20 (అక్షరం న్యూస్)**

బాలబాలికలు విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా చక్కని లక్ష్యాలను నిర్దేశించుకుని గమ్యాన్ని చేరుకునేందుకు ప్రయత్నించాలని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ బి. రాహుల్ సూచించారు. భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాలలో శుక్రవారం సాయంత్రం జరిగిన పాఠశాల వార్షికోత్సవ, 10వ బాలికల వీడ్కోలు వేడుకలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. 9, 10 వ తరగతుల నుంచే చక్కగా ఆలోచించాలని, క్రమశిక్షణగా మెలిగి ఉండాలని తెలిపారు. కెరీర్ తో పాటు, ఆరోగ్య పరిరక్షణపై కూడా జాగ్రత్త వహించాలని సూచించారు. చదువుతోపాటు వ్యాయామంపై కూడా దృష్టి సారించాలన్నారు. సమాజంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పుట్టి పెరిగిన సమాజానికి సేవ చేయాలన్నారు. పరిసరాల పరిశుభ్రతకు కూడా చర్యలు చేపట్టాలన్నారు. ఉన్నతరంగాల్లో స్థిరపడిన వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులను గౌరవించాలని, టీచర్ల సలహాలను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గురుకులాల రీజినల్ కోఆర్డినేటర్ బి.అరుణ కుమారి, భద్రాచలం తహశీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, భద్రాచలం గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, వార్డ్ మెంబర్ నిట్టా రాజు, గురుకులం పాఠశాల ప్రిన్సిపాల్ హేమావతి, గురుకులం కళాశాల ప్రిన్సిపాల్ ఏ.పద్మావతి, పాఠశాల టీచర్లు, పేరెంట్స్, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా క్షేత్రంలోనే పాలన.. కార్యకర్తలే మా బలం!

**మంత్రి పొంగులేటి ఆశయాలకు అనుగుణంగా ఏదులాపురం అభివృద్ధి**

**మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత కార్యాలయాన్ని ప్రారంభించిన తుంబూరు దయాకర్ రెడ్డి**

**అట్టహాసంగా ప్రారంభోత్సవం.. తరలివచ్చిన శ్రేణులు**





**ఖమ్మం, ఫిబ్రవరి 20 (అక్షరం న్యూస్)**

"అధికారం అంటే గద్దె మీద కూర్చోవడం కాదు.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం క్షేత్రస్థాయిలో శ్రమించడం" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు సాయి గణేష్ నగర్ (రోడ్డు నంబర్ 8) లో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. మంత్రి సంకల్పానికి తోడుగా ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మార్గదర్శకత్వంలో ఏదులాపురం మున్సిపాలిటీని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. "ఈ కార్యాలయం కేవలం నాలుగు గోడల మధ్య నడిచేది కాదు.. ఇది ప్రజల కష్టాలను పంచుకునే వేదిక కావాలి. చైర్‌పర్సన్ అనిత ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలి" అని ఆయన దిశానిర్దేశం చేశారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని, వారి సమస్యలను కూడా ఈ కార్యాలయం వేదికగా పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.

**అభివృద్ధిలో రాజీ పడం**

మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో గెలిపించిన ప్రజలకు, తనకు అండగా నిలిచిన మంత్రి పొంగులేటికి కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపాలిటీలో పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ, రోడ్లు, తాగునీటి సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వార్డు కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి చొరవ.. కిడ్నీ బాధితుడికి రూ. 9 లక్షల ఎల్ఓసి

**పొన్నెకల్ గ్రామ శాఖ నాయకుల విన్నపంపై స్పందించిన మంత్రి**

**తుంబూరు దయాకర్ రెడ్డి సమన్వయంతో త్వరితగతిన సాయం మంజూరు**

**ఖమ్మం, ఫిబ్రవరి 20 (అక్షరం న్యూస్)**

నియోజకవర్గ ప్రజల కష్టాలను తన కష్టంగా భావించే తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. అత్యవసర వైద్య చికిత్స కోసం ఎదురుచూస్తున్న ఒక నిరుపేదకు ప్రభుత్వ ఎల్వోసీ మంజూరు చేయించి కొండంత భరోసా ఇచ్చారు. వివరాల్లోకి వెళ్తే

ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ గ్రామానికి చెందిన కత్రం సిద్దు అనే వ్యక్తి రెండు కిడ్నీలు దెబ్బతిని తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స కోసం సుమారు రూ. 9 లక్షలు ఖర్చవుతుందని వైద్యులు చెప్పడంతో ఆ నిరుపేద కుటుంబం ఆవేదనలో మునిగిపోయింది. ఈ క్రమంలో పొన్నెకల్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు బాధితుడి పరిస్థితిని గమనించి అండగా నిలిచారు. పొంగులేటి దృష్టికి తీసుకెళ్లిన దయాకర్ రెడ్డి గ్రామ నాయకులు బాధితుడిని తీసుకుని ఖమ్మంలోని మంత్రి క్యాంప్ కార్యాలయ ఇన్-చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ని కలిశారు. దయాకర్ రెడ్డి బాధితుడి ఆరోగ్య పరిస్థితిని, ఆర్థిక ఇబ్బందులను వెంటనే మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి, ప్రభుత్వపరంగా ఎల్వోసీ మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు.

త్వరితగతిన 9 లక్షల ఎల్ఓసి మంజూరు

మంత్రి పొంగులేటి ప్రత్యేక చొరవతో, యుద్ధ ప్రాతిపదికన ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ. 9 లక్షల ఎల్వోసీ మంజూరైంది. కష్టకాలంలో ప్రభుత్వం నుంచి ఇంత పెద్ద మొత్తంలో సాయం అందేలా చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి బాధితుడు సిద్దు, అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ ప్రక్రియను పర్యవేక్షించిన తుంబూరు దయాకర్ రెడ్డికి, వెన్నంటి నిలిచిన పొన్నెకల్ గ్రామ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# పదోన్నతి ఉద్యోగులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**జవాబుదారీ తనంతో పనిచేస్తూ ప్రభుత్వ వ్యవస్థ పై నమ్మకం పెంచాలి**

**ఖమ్మం రెవెన్యూ శాఖలో పదోన్నతులు పొందిన 15 మందికి నియామక ప్రతాలను అందజేసిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, ఫిబ్రవరి 20 (అక్షరం న్యూస్)**

విధుల పట్ల నిబద్ధతతో ఉంటూ, ప్రభుత్వ వ్యవస్థ పై నమ్మకాన్ని పెంచుతూ కొత్తగా నియమితులైన ఉద్యోగులు జవాబుదారీ తనంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో ఖమ్మం రెవెన్యూ శాఖలో పదోన్నతులు పొందిన 15 మందికి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ నియమాక ప్రతాలను అందజేశారు. ముందుగా జిల్లా రెవెన్యూ శాఖలో విధులను నిర్వహిస్తున్న 15 మంది నాలుగో తరగతి, డ్రైవర్లు, రికార్డ్ అసిస్టెంట్ కేటగిరీ ఉద్యోగులకు జూనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతులు లభించిన సందర్భంగా తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ

కొత్త బాధ్యతలు స్వీకరిస్తున్న సిబ్బంది విషయ పరిజ్ఞానాన్ని, విధుల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని, డ్రాఫ్టింగ్, కంప్యూటర్ వినియోగంపై పట్టు సాధించాలని సూచించారు. నిరంతరం నేర్చుకునే తత్వాన్ని అలవరుచుకొని, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని, ప్రజలకు త్వరితగతిన, పారదర్శకమైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని, నిబద్ధతతో విధులు నిర్వహించి ప్రజా సేవలో ముందుండాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ ఉద్యోగ వ్యవస్థను బలోపేతం చేసేందుకు పోస్టింగ్ ఎక్కడ వచ్చిన మంచి పని చేస్తే గుర్తింపు వస్తుందని, ఉత్తమంగా పనిచేస్తున్న వారికి ప్రోత్సాహం ఉంటుందని అన్నారు. ఉత్తమ సేవలతో పనిచేసే శాఖకు, జిల్లాకు మంచి పేరు తేవాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలు చేసేందుకు బాధ్యతతో పనిచేయాలని, మీపై అధికారులతో కలిసి వృత్తి పట్ల, నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని, ఉత్తమ సేవలతో అందరి అభిమానం పొందుతూ మంచి పేరు తేచ్చుకోవాలని కలెక్టర్ తెలిపారు. ట్రెసా జిల్లా అధ్యక్షులు తుంబూరు సునీల్ రెడ్డి మాట్లాడుతూ, రెవెన్యూ ఉద్యోగుల సంక్షేమానికి జిల్లా యంత్రాంగం అందిస్తున్న సహకారం అభినందనీయమని అన్నారు.

కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు స్వయంగా అభినందించి, భవిష్యత్తుపై దిశానిర్దేశం చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. "కష్టానికి తగిన ప్రతిఫలం లభించినప్పుడు కలిగే ఆనందం వెలకట్టలేనిది" అన్నారు. ఒకేసారి 15 మందికి పదోన్నతులు లభించడంతో జిల్లా రెవెన్యూ శాఖలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ట్రెసా జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ డివిజన్ల ప్రతినిధులు, కలెక్టరేట్ యూనిట్ సభ్యులు మరియు పదోన్నతి పొందిన ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు



# అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలి

**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 20 (అక్షరం న్యూస్)**

ఇటీవల ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన ఫెడరేషన్ కప్ రెజ్లింగ్ పోటీలలో, ఢిల్లీలో జరిగిన కేలో ఇండియా ట్రైబల్ సెకండ్ ఫేస్ రెజ్లింగ్ పోటీలలో ఏ.వెంకటప్రసాద్ 97 కేజీల విభాగములో కె. నవీన్ 100 కేజీల విభాగం లో పాల్గొని అంతర్జాతీయ క్రీడాకారులతో పోటీపడి సత్తా చాటి బెస్ట్ ర్యాంకులో నిలిచి ఖేలో ఇండియా జాతీయ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికయ్యారు. జాతియ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కాశి హుస్సేన్ ఆధ్వర్యంలో ఐటీడీఏ పీఓ బి రాహుల్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు నాగాసీతారాములును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని అభినందించిన పిఓ రాహుల్, నాగా సీతారాములు మాట్లాడుతూ జాతీయస్థాయి పోటీలలో సైతం పతకాలు గెలుపొంది అంతర్జాతీయ పోటీలలో సైతం ప్రతిభ కనబరిచి జిల్లా ఖ్యాతిని చాటాలని యువతి యువకులు చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలని ప్రతిభవంతులైన క్రీడాకారులకు ప్రోత్సాహాన్ని అందిస్తామని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు, జిల్లా టైక్వాండో అసోసియేషన్ ప్రతినిధి ఇ.మొగిలి, సుదర్శన్ క్రీడాకారులు పాల్గొన్నారు.



# ఈనెల 25 నుంచి ఇంటర్మీడియట్ థియరీ వార్షిక పరీక్షలు.

**--జిల్లా వ్యాప్తంగా 66 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు-.**

**- పరీక్షలకు హాజరుకానున్న 35,188 మంది విద్యార్థులు.**

**ఖమ్మం, ఫిబ్రవరి 20 (అక్షరం న్యూస్):**

ఇంటర్మీడియట్ పరీక్షలు ఈ నెల 25 నుండి మార్చ్ 18వ తేదీ వరకు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు- డి ఐ ఈ ఓ తెలిపారు. శుక్రవారం చీఫ్ సూపెరిం-టె-ండెంట్స్, అడిషనల్ చీఫ్ సూపరిం-టె-ండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్ , కష్టోడియన్స్ కు ఐ డి ఓ సి లోని గ్రీవెన్స్ మీటింగ్ హాల్ నందు జరిగిన పరీక్షల నిర్వహణ సమావేశమునకు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి హాజరయ్యి ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీ గా నిర్వహించాలని అన్ని కేంద్రాలలో సిసి కెమెరాలు ఏర్పాటు- చేయాలనీ, బందోబస్త్ ద్వారానే ప్రశ్నా పత్రాలు రవాణా చేయాలనీ, విద్యార్థులకు సరైన సౌకర్యాలను కల్పించి ఎటు-వంటి ఇబ్బందులు లేకుండా చూడాలని దిశా నిర్దేశం చేసారు. ఈ పరీక్షలకు మొదటి సంవత్సరము 17,467, ద్వితీయ సంవత్సరము 17,721 మంది, మొత్తం 35,188 మంది విద్యార్థులు హాజరు అవుతున్నారని, 66 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు- చేసి పరీక్షా నిర్వహణకు అన్ని సౌకర్యాలు కల్పించినట్టు- డిఐఈఓ తెలియచేసారు. ఇంటర్మీడియట్ బోర్డు అబ్సర్వర్ సి హెచ్. హేమ చంద్ర మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలలో సెల్ ఫోన్స్ , ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించవద్దని, హాల్ టికెట్ లో ఎటు-వంటి తప్పులు ఉన్నా వెంటనే సంబంధిత డి ఐ ఈ ఓ ఆఫీస్ కు తెలియచేయాలని, విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా చర్యలు తీసుకోవాలని నిర్దేశించారు. ఈ సమావేశానికి హై పవర్ కమిటీ- సభ్యులు ఎం. సింహాచలం,




డెక్ సభ్యుల యెన్. విజయకుమారి, సయ్యద్ యూసఫ్ , వేమా ప్రవీణ్ కుమార్ తదితరులు హాజరైనారు.

# ప్రయత్నమే విజయానికి మార్గం






ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సీఎం కప్ - 2026 రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచి మంచి గుర్తింపు తీసుకురావాలన్నారు. క్రీడల ద్వారా క్రీడా స్ఫూర్తి పెంపొందుతుందని, గెలుపు మాత్రమే లక్ష్యం కాకుండా పాల్గొనడం కూడా ముఖ్యమని తెలిపారు. ఓటమికి భయపడకుండా నిరంతరం ప్రయత్నం చేయాలని అన్నారు.

యువత, విద్యార్థులు ఇతర అసామాజిక కార్యకలాపాలకు దూరంగా ఉండి క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని, అదేవిదంగా గ్రామీణ క్రీడలను బలోపేతం చేయడం, గ్రామీణ స్థాయిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఈ పోటీ-లు నిర్వహిస్తున్నట్లు- తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ క్రీడాలు ఉత్తమ చాంపియన్లను తయారు చేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. క్రీడా స్ఫూర్తితో పాల్గొని కష్టపడి ఉత్తమ ప్రతిభ కనబరచాలని పోలీస్ కమిషనర్ ఆకాంక్షించారు.

కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడా అధికారి సునీల్ కుమార్ రెడ్డి, ఆర్చరీ జిల్లా ప్రెసిడెంట్ సారంగపాణి, పోలీస్ సిబంధి,కార్యదర్శి పుట్టా శంకరయ్య, ఒలంపిక్ అసోసియేషన్ భాద్యులు క్రిష్టఫర్ బాబు, ఎడాక్టర్ వెంకటేశ్వర్లు,

అథ్లెటిక్స్ కోచ్ గౌస్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి రామారావు, ఆదర్శ్కుమార్, రంజాన్, సైదేశ్, ముజాహీద్, నవీద్ పాషా, డీఎస్ఏ కోచ్లు, డీఎస్ఏ సిబ్బంది, అన్ని జిల్లాల కోచ్ లు, మేనేజర్లు, ఆర్చరీ సెక్రటరీలు, ఇతర కోచ్లు, ఆర్చరీ కోచ్ నరేష్ పాల్గొనగా క్రీడాకారులకు మంచి వసతితో పాటు- భోజనాలు ఏర్పాటు- చేసామని డీవైఎస్ఓ సునీల్రెడ్డి తెలియచేసారు.

**- సీఎం కప్ పోటీల్లో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచాలి**

**- క్రీడల ద్వారా క్రీడా స్ఫూర్తి పెంపొందుతుంది**

**- గెలుపు మాత్రమే లక్ష్యం కాకుండా పాల్గొనడం ముఖ్యం**

**- ఓటమికి భయపడకుండా నిరంతరం ప్రయత్నం చేయాలి**

**- పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**ఖమ్మం, ఫిబ్రవరి 20 (అక్షరం న్యూస్):**

ప్రయత్నమే విజయానికి మార్గమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. తెలంగాణను క్రీడల హబ్గా మార్చే దిశగా ప్రభుత్వం తీసుకుంటు-న్న చర్యల్లో భాగంగా సీఎం కప్ - 2025-2026ను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియ ఆవరణలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఆర్చరీ క్రీడా పోటీ-లను పోలీస్ కమిషనర్ ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి వచ్చిన 230 మంది క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# రసవత్తరంగా కొనసాగిన రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీలు





- 33 జిల్లాల నుండి పాల్గొన్న క్రీడాకారులు
- ర్యాంకింగ్ టోర్నమెంట్లో క్వాలిఫై అయిన క్రీడాకారులు
- నేడు మూడు కేటగిరిలకు ఎంపికలు

**ఖమ్మం, ఫిబ్రవరి 20 (అక్షరం న్యూస్):**

ఖమ్మం జిల్లా, యువజన, స్పోర్ట్స్ ఆధ్వర్యంలో, జిల్లా ఆర్చరీ అసోసియేషన్ సారధ్యంలో సర్దార్ పటేల్ స్టేడియం, ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ కాలేజీ గ్రౌండ్లో 33 జిల్లాల నుండి బాలబాలికలు పాల్గొన్నారు. ప్రతి జిల్లా నుండి 6 బాలబాలికలు పాల్గొనడం జరిగింది. కోచ్, మేనేజర్లు 66 మంది రావడం జరిగింది. ఈ ఆర్చరీ పోటీ-లలో ఇంటర్నేషనల్ ఆటగాడు యన్.రవీందర్ రావడం జరిగింది.

డీవైఎస్ఓ తుంబూరు సునీల్రెడ్డి, ఖమ్మం జిల్లా ఆర్చరీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సారంగపాణి, శంకరయ్య, కోచ్- నగేష్, శివ,

సీఎం కప్ 2026 33 జిల్లాల నుండి ఒక జిల్లా నుండి ఆరుగురు పాల్గొనగా బాల బాలికలు ఆరుగురు పాల్గొనగా, క్రీడలలో పాల్గొనే క్రీడాకారులకు 14 టార్గెట్ బాక్సులు వేయడం జరిగింది. ఐదు మీటర్లకు రెండు టార్గెట్ బాక్సులు వేయడం జరిగింది ఇందులో మూడు రకాల ఈవెంట్స్ పెట్టడం జరిగింది. ఇండియన్ రౌండ్, రికర్వ్, కాంపౌండ్. ఈ మూడు ఈవెంట్లలో క్రీడాకారులు పాల్గొనడం జరిగింది.

ర్యాంకింగ్ టోర్నమెంట్ లో క్వాలిఫై అయిన క్రీడాకారులు,

1. ఇండియన్ రౌండ్లో బాలబాలికలు 16 మంది క్వాలిఫై అయ్యారు.
2. రికర్వ్ బాలబాలికలు 16 మంది క్వాలిఫై అయ్యారు.
3. కాంపౌండ్ లో బాలబాలికలు 16 మంది క్వాలిఫై అయ్యారు.

శనివారం ఈ మూడు కేటగిరిలకుఎంపికలు జరుగుతాయి.



## రేపు గురుకుల ప్రవేశ పరీక్ష.

**ఖమ్మం, ఫిబ్రవరి 20 (అక్షరం న్యూస్):**

2026-27 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ గురుకులాల్లో ఐదవ తరగతి , 6 నుండి 9వ తరగతి వరకు ఉన్న బ్యాక్లాగ్ సీట్ల భర్తీకి నిర్వహించే కామన్ ఎంట్రన్స్ -టె-స్ట్ ఈనెల 22న ఆదివారం జరగనున్నది. , భద్రాద్రి జోన్-4 , జోనల్ ఆఫీసర్ కే అలివేలు తెలియజేశారు. గురుకులాల్లో ప్రవేశాల కోసం జోన్ వ్యాప్తంగా 68 కేంద్రాలలో మొత్తం 25140 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరు కానున్నారు. పరీక్షకు అప్ల చేసిన అభ్యర్థులందరూ హాల్ టికెట్ ను వెంటనే డౌన్లోడ్ చేసుకుని అందులోని విషయాలను క్షుణ్ణంగా చదువుకోవాలని సూచించారు.

ఒక రోజు ముందుగా పరీక్ష సెంటర్ ను చూసుకోగలరు. ప్రవేశ పరీక్ష కు గంట ముందుగా అనగా ఉదయం 9. 30 ని. ల కు పరీక్ష సెంటర్ కు చేరుకోగలరు. ఉదయం 11.00 ల తర్వాత వచ్చిన వారిని పరీక్ష కు అనుమతించబడరు.

పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ప్రస్తుతం చదువుతున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులచే ఫోటో అ-టె-స్ట్ చేసిన హాల్ టికెట్, 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన బోనఫైడ్ సర్టిఫికెట్, బ్లూ , బ్లాక్ బాల్ పాయింట్ పెన్, వాటర్ బాటిల్ , ఎగ్జామ్ పాడ్ వెంట తీసుకురావాలని సూచించారు.

## సదరం క్యాంపును పరిశీలించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన



**కొత్తగూడెం, ఫిబ్రవరి 20 (అక్షరం న్యూస్):**

కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న దివ్యాంగుల వైకల్యం నిర్ధారణ సదరం క్యాంపును శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన పరిశీలించారు. ఈ సందర్భంగా క్యాంపులో నిర్వహిస్తున్న దివ్యాంగుల వైద్య పరీక్షలు, ఆన్లైన్ దరఖాస్తుల నమోదు విధానాన్ని ఆమె ప్రత్యక్షంగా పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన దివ్యాంగులు ఎదుర్కొంటు-న్న సమస్యలు, సేవల లభ్యత, వైకల్యం నిర్ధారణకు వినియోగిస్తున్న పరికరాల పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని, ప్రతి దివ్యాంగుడికి అవసరమైన గుర్తింపు, సర్టిఫికేషన్ అందేలా చర్యలు చేపడుతున్నట్లు- తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న యూనిక్ డిసెబిలిటీ- ఐడెంటిటీ- కార్డులు తెలంగాణ రాష్ట్రంతో పాటు- దేశవ్యాప్తంగా గుర్తింపు పొందుతాయని తెలిపారు . ఈ కార్డుల ద్వారా దివ్యాంగులు ఆరోగ్య, విద్య, ఉపాధి, రవాణా తదితర రంగాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను సులభంగా పొందగలరన్నారు.

ప్రతి దివ్యాంగుడు సమాజంలో సమాన హక్కులు, అవకాశాలు పొందేలా ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా యూడీఐడీ కార్డుల కోసం దరఖాస్తు చేసిన దివ్యాంగులకు ఆసుపత్రిలో వైకల్యం నిర్ధారణ కోసం సదరం స్లాట్ బుకింగ్ చేయాలని, ముందస్తుగా దరఖాస్తుదారులకు సమాచారం అందించి సమయానికి పరీక్షలు జరిగేలా చూడాలని సూచించారు. వైద్య పరీక్షల సమయంలో అవసరమైన వైద్య నిపుణులు, పరీక్షా పరికరాలు, సాంకేతిక సిబ్బంది పూర్తిస్థాయిలో అందుబాటు-లో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

సదరం క్యాంపు ప్రాంతంలో దివ్యాంగులు ఇబ్బంది పడకుండా రిసెప్షన్ సెంటర్, కుర్చీలు, నీడ, తాగునీరు, మరుగుదొడ్లు, ర్యాంపులు, వీల్చెయిర్లు వంటి ప్రాథమిక వసతులు కల్పించాలని సూచించారు. పరీక్షల అనంతరం ప్రతి దివ్యాంగుడి వైకల్యం శాతం, వ్యక్తిగత వివరాలు, వైద్య నిపుణుల సర్టిఫికేషన్ వివరాలను సమగ్రంగా యూడీఐడీ పోర్టల్లో నమోదు చేసి, ఎటు-వంటి లోపాలు లేకుండా డేటా ఎంట్రీ- పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో వైద్య నిపుణులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్పై అవగాహన సదస్సు




**కొత్తగూడెం, ఫిబ్రవరి 20 (అక్షరం న్యూస్):**

ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో కాన్ఫరెన్స్లో జనరల్ మేనేజర్ కార్యాలయ అధికారులు, ఉద్యోగులకు మెడికల్ అండ్ హెల్త్ విభాగం ఆధ్వర్యంలో క్యాన్సర్ పై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.

మెయిన్ హాస్పిటల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ డి. లలిత కుమారి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం లక్షలాది మంది క్యాన్సర్ బారిన పడుతున్నారన్నారు. ఊపిరితిత్తుల క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, నోటి క్యాన్సర్ వంటి అనేక రకాల క్యాన్సర్లు విస్తరిస్తున్నాయని చెప్పారు. జీవనశైలిలో మార్పులు, పొగాకు వినియోగం, మద్యపానం, అసమతుల్య ఆహారం, వ్యాయామం లోపం, కాలుష్యం వంటి కారణాలు క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతున్నాయని చెప్పారు. నివారణ, ముందస్తు నిర్ధారణ క్యాన్సర్ను ప్రారంభ దశలో గుర్తిస్తే చికిత్స విజయవంతమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. మహిళలు రొమ్ము , గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం అత్యంత అవసరమని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఓటు- జీఎం జీవీ కోటి రెడ్డి ,- ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, ఏజీఎం లు భీభాత్స, జీవి. మోహన్ రావు, రుద్రంపూర్ డిస్పెన్సరీ మెడికల్ సూపరింటెండెంట్ ఎం. పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## పీఎంకేవీవై 4.0కోర్సులలో ప్రవేశానికి నోటిఫికేషన్ జారీ

**కొత్తగూడెం, ఫిబ్రవరి 20 (అక్షరం న్యూస్):**

ప్రభుత్వ ఐటీఐలో పీఎంకేవీవై 4.0 షార్ట్ టర్మ్ కోర్సులలో ప్రవేశానికి కేంద్ర ప్రభుత్వ శిక్షణ శాఖ సంచాలకులు నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఐటీఐ ప్రిన్సిపాల్ జీ. రమేష్ తెలిపారు. ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజనలోని కోర్సులకు ఆసక్తి, అర్హత కలిగిన విద్యార్థులు ప్రభుత్వ ఐటీఐలో దరఖాస్తులు చేసుకోవచ్చున్నారు. పదో తరగతి, ఐటీఐ పూర్తి చేసిన, ఐటీఐ మధ్యలో ఆపేసిన, కళాశాల చదువు మధ్యలో నిలుపుదల చేసిన విద్యర్థులు అర్హులని పేర్కొన్నారు. ప్రభుత్వ ఐటీఐ కొత్తగూడెంలో సీఎన్సీ ఆపరేటర్, ఎలక్ట్రిక్ వెహికిల్ టెక్నిషియన్,త్రీ డీ ప్రింటర్, ఐటీఐ కృష్ణ సాగర్లో సీఎన్సీ ప్రోగ్రామర్, ఎలక్ట్రిక్ వెహికిల్ సర్వీసెస్ టెక్నిషియన్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ప్రభఉత్వ ఐటీఐ మణుగూరులో కూడా కోర్సులు ఉన్నట్లు చెప్పారు. ఇతర వివరాలకు ప్రభుత్వ ఐటీఐని సందర్శించాలన్నారు.

## జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని సందర్శించిన ఐటీడీఏ పీఓ రాహుల్

**కొత్తగూడెం, ఫిబ్రవరి 20 (అక్షరం న్యూస్):**

జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని భద్రాచలం ఐటీ-డీఏ ప్రాజెక్టు అధికారి బీ. రాహుల్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ పరిసరాలు, పుస్తకాలు, అందుబాటు-లో ఉన్న వనరులు, పని వేళలు, సిబ్బంది పనితీరును పూర్తిగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇంత మంచి గ్రంథాలయం మనకు అందుబాటు-లో ఉండటం అదృష్టకరమని, విద్యార్థుల భవిష్యత్తుకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కష్టపడి చదివే వారికి ఇది ఒక ఆదర్శ నిలయమని, ఇప్పటికే ఈ గ్రంథాలయం ద్వారా ప్రేరణ పొంది పలువురు ఉద్యోగాలు సాధించినట్లు- ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా తెలుస్తోందన్నారు. రాబోయే ఉద్యోగ నోటిఫికేషన్లను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులు కష్టపడి చదివి తమకంటూ ఒక ఉద్యోగాన్ని సంపాదించుకోవాలని సూచించారు. నిరుపేద కుటు-ంబాల నుంచి వచ్చిన విద్యార్థులకు ఈ గ్రంథాలయం మార్గదర్శకంగా నిలుస్తుందని తెలిపారు. నోటిఫికేషన్లు వచ్చిన వెంటనే తన వంతు బాధ్యతగా అవసరమైన పుస్తకాలను అందజేస్తానని, కోచింగ్ సెంటర్లో ఉచిత శిక్షణ ఏర్పాటు- చేస్తానని హామీ ఇచ్చారు. గ్రంథాలయ చైర్మన్ వీరబాబు, సిబ్బంది విద్యార్థులకు ప్రోత్సాహకరంగా అన్ని విధాలుగా తోడుగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, ఆఫీస్ ఇంచార్జ్ ఎం. నవీన్ కుమార్, గ్రంథ పాలకురాలు జీ. మణి మృదుల, మధు బాబు, పాఠకులు పోటీ- పరీక్షలకు సిద్ధపడుతున్న విద్యార్థులు పాల్గొన్నారు.



# తెలంగాణలో ఏఐ స్టార్టప్ విలేజ్

**హైదరాబాద్‌లో ఏఐ వార్ రూమ్ ఏర్పాటు చేసేందుకు సిద్ధం**

**భారత్.. ఏఐ పవర్ హౌస్‌గా మారాలి**

**కేంద్రంలో ఏఐకి మంత్రిత్వ శాఖ ఉండాలి**

**మానవ పరిణామ క్రమంలో ఏఐ..శక్తిమంతమైన మలుపు: సీఎం రేవంత్**

**ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌లో రేవంత్ ప్రసంగం**

**డిజిటల్ గవర్నెన్స్‌లో తెలంగాణ రోల్ మోడల్: మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20 : తెలంగాణలో ఏఐ స్టార్టప్ విలేజ్, హైదరాబాద్‌లో ఏఐ వార్‌రూమ్ ఏర్పాటు చేయడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కృత్రిమ మేధ (ఏఐ) రంగంలో భారత్ పవర్ హౌస్‌గా మారాలని ఆకాంక్షించారు. కేంద్రంలో ఏఐ కోసం ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని సూచించారు. ఏఐ వినియోగం, నియంత్రణ, చట్టపరమైన మార్గదర్శకాలు, జాతీయ భద్రత వంటి అంశాలను సమగ్రంగా నిర్వహించేందుకు ప్రత్యేక వ్యవస్థ అవసరమని తెలిపారు. శుక్రవారం న్యూఢిల్లీలోని భారత్ మండపంలో 'ఇండియా–ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026'లో సీఎం రేవంత్ కీలక ప్రసంగం చేశారు.

దేశ, విదేశాల నుంచి విచ్చేసిన విధానకర్తలు, సాంకేతిక నిపుణులు, పారిశ్రామిక దిగ్గజాలనుద్దేశించి ప్రసంగించారు. "మానవజాతి సాధించిన అత్యున్నత ఆవిష్కరణ కృత్రిమ మేధ (ఏఐ). గతంలో నిప్పును కనుగొన్నప్పుడు, చక్రాన్ని ఆవిష్కరించినప్పుడు, పారిశ్రామిక విప్లవం వచ్చినప్పుడు ప్రపంచం ఎలాంటి పెను మార్పులకు లోనైందో.. ఇప్పుడు ఏఐ వల్ల కూడా అలాంటి పరివర్తనాత్మక క్షణాలను మనం చూస్తున్నాం" అని అన్నారు. విద్యుత్, ఇంటర్నెట్ వంటి ఆవిష్కరణలు ప్రపంచాన్ని ఎలా మార్చేశాయో ఏఐ కూడా అలాంటి విప్లవాత్మక సాంకేతికతేనని పేర్కొన్నారు. ఇది కేవలం ఇంకొక టెక్నాలజీ మాత్రమే కాదని, మానవ పరిణామ క్రమంలో అత్యంత శక్తివంతమైన మలుపు అని తెలిపారు. మునుపటి యంత్రాల మాదిరిగా కాకుండా ఏఐ స్వయంగా నేర్చుకోగలదని, విశ్లేషించగలదని, నిర్ణయాలు తీసుకోగలదని చెప్పారు.

జమనిషి మేధస్సుకే సవాల్..

"గతంలోని ఆవిష్కరణలు మనిషి శారీరక శ్రమను తగ్గిస్తే, ఏఐ నేరుగా మనిషి మేధస్సుకే సవాల్ విసురుతోంది. స్వయం ప్రతిపత్తి, నిర్ణయాధికారం కలిగిన ఏఐ.. రోబోటిక్స్‌కు తోడైతే అద్భుతాలు సృష్టిస్తుంది" అని సీఎం రేవంత్ అన్నారు. ఏఐతో పోటీ పడటంలో ప్రపంచం ఇప్పటికే బిజీ అయిపోయిందని, కొన్ని దేశాలు, కంపెనీలు ముందంజలో ఉన్నాయని పేర్కొన్నారు. గత పారిశ్రామిక విప్లవాల సమయంలో జరిగిన అవకాశ నష్టాలను గుర్తు చేస్తూ... ఈసారి భారత్ అలాంటి తప్పిదం చేయకూడదని అన్నారు. ఐటీ సేవలు, సాఫ్ట్‌వేర్ రంగాల్లో విజయం సాధించిన భారత్, ప్రపంచ స్థాయి కోర్ టెక్నాలజీ ఉత్పత్తుల్లో కూడా నాయకత్వం వహించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ పరిణామాలను నిశితంగా పర్యవేక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం.. రాష్ట్రాల సమన్వయంతో జాతీయ ఏఐ వార్ రూమ్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. సెమీ కండక్టర్ చిప్ తయారీ, జీపీయూ సామర్థ్యాలు, డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ వినియోగం, ఏఐ ప్లాట్‌ఫాంలు, అప్లికేషన్లలో భారత్ స్పష్టమైన వ్యూహంతో ముందుకు సాగాలని సూచించారు. కేంద్రం అనుమతిస్తే హైదరాబాద్‌లో అలాంటి వార్ రూం నిర్వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని ప్రకటించారు.

ఏఐ యూనివర్సిటీని స్థాపించాలి..

ప్రపంచ స్థాయి పరిశోధనలకు ఊతమిచ్చే ఏఐ యూనివర్సిటీని భారత్‌లో స్థాపించాలని సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రానికి సూచించారు. ఏఐ విస్తరణ నేపథ్యంలో ఉపాధిపై నెలకొంటున్న ఆందోళనలను ప్రస్తావిస్తూ.. కొన్ని రంగాల్లో ఉద్యోగ నష్టాలు సంభవించే అవకాశం ఉందన్నారు. అయితే, సరైన రీ–స్కిల్లింగ్, అప్–స్కిల్లింగ్ చర్యల ద్వారా ఏఐతో సృష్టించే కొత్త అవకాశాలు మరింత విస్తృతంగా ఉంటాయని పేర్కొన్నారు. యువతను ఏఐ ఆధారిత భవిష్యత్తుకు సిద్ధం చేయాలన్నారు. స్టార్టప్‌లకు మద్దతు కల్పించేందుకు జాతీయ ఏఐ నిధి ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. దేశవ్యాప్తంగా ఏఐ ఆవిష్కరణలకు కేంద్రంగా నిలిచే 'ఏఐ స్టార్టప్ విలేజ్'ను తెలంగాణలో ఏర్పాటు చేయడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఏఐ రంగంలో విధానాలు, చట్టాలు, నైతిక ప్రమాణాలకు మార్గనిర్దేశం చేసే అత్యున్నత సంస్థగా ఇండియా ఏఐ కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రిని కోరారు. ఏఐ అభివృద్ధి సామాజిక న్యాయం, పేదరిక నిర్మూలన, ప్రజాసేవల మెరుగుదల, జాతీయ భద్రతకు తోడ్పడేలా ఉండాలన్నారు. బాధ్యతాయుతమైన, సమ్మిళిత, భవిష్యత్ దృష్టితో కూడిన ఏఐ వ్యవస్థను నిర్మించేందుకు ప్రపంచ నిపుణులు, సంస్థలు కలిసి పనిచేయాలన్నారు. ఈ మార్పు యుగంలో భారత్ నాయకత్వం వహించాల్సిన సమయం ఇదేనని స్పష్టం చేశారు. ఈ భారీ సదస్సును ఏర్పాటు చేసిన ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌కు రేవంత్ అభినందనలు తెలిపారు.

## గురుకులాలపై సర్కారు నజర్

**జిల్లాకు ఒక నోడల్ అధికారి నియామకం..**

**విద్యార్థుల భద్రత, సంక్షేమమే లక్ష్యం**




హైదరాబాద్, ఫిబ్రవరి 20 : రాష్ట్రంలో గురుకులాల రూపురేఖలు మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కేవలం విద్య మాత్రమే కాకుండా విద్యార్థుల జీవన ప్రమాణాలు, వసతులు, మానసిక, శారీరక ఆరోగ్యంపై క్షేత్రస్థాయి పర్యవేక్షణను పటిష్ఠం చేయాలని అధికారులకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలను జారీ చేసింది. అందులో భాగంగా ప్రతి జిల్లాలో నోడల్ అధికారుల నియామకం తప్పనిసరి చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. అధికారులు కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా, ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా 'ఆకస్మిక తనిఖీలు' నిర్వహించి గురుకులాల పనితీరును అంచనా వేయాల్సి ఉంటుంది. దీనివల్ల సిబ్బంది జవాబుదారీతనం పెరుగుతుందని సర్కారు భావిస్తోంది. ప్రతినెలా 5వ తేదిలోపు పురోగతి నివేదికలను ప్రభుత్వానికి అందజేయాలని తెలిపింది.

## పంచాయతీలకు మరో రూ.387.53 కోట్లు



**3 విడతల్లో రూ.1033కోట్లు విడుదల చేసిన కేంద్రం**

హైదరాబాద్, ఫిబ్రవరి 20 : రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం బకాయిల కింద కేంద్ర ఆర్థిక శాఖ రూ.387.53కోట్లు శుక్రవారం విడుదల చేసింది. పంచాయతీ ఎన్నికలు జరగకపోవడంతో ఆర్థిక సంఘం నిధులు పెండింగ్‌లో ఉండిపోయాయి. అయితే, రెండు నెలల కిందట ఎన్నికలు జరిగి, సర్పంచ్‌లు కొలువు దీరడంతో బకాయి నిధులను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. ఇందుకు స్పందించిన కేంద్ర ఆర్థిక మూడు విడతలుగా బకాయి నిధులను విడుదల చేస్తామని పేర్కొంది. ఈ మేరకు ఫిబ్రవరి 5న రూ.259.36కోట్లు, 12న రూ.387కోట్లు, 20వ తేదీ శుక్రవారం రూ.387.53 కోట్లు కలిపి మొత్తం రూ.1033.89కోట్లు ఇప్పటివరకు విడుదల చేసింది. మిగిలిన బకాయి రూ.2000కోట్లు మొత్తాన్ని విడతల వారీగా మార్చి 31నాటికి చెల్లించే అవకాశముందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ అధికారులు వెల్లడించారు. కాగా, ఇచ్చి మాట ప్రకారం కేంద్ర ఆర్థిక శాఖ నిధులు విడుదల చేయడం పట్ల రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి దనసరి అనసూయ(సీతక్క) హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు విడుదలైన నిధులను సమర్థవంతంగా వినియోగించాలని, ముఖ్యంగా పెండింగ్ బిల్లుల చెల్లింపులు వెంటనే పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.

## ఏప్రిల్‌లో ఎస్ఐఆర్ ప్రారంభం

**పారదర్శకంగా ఓటరు జాబితా సవరణ చేపడదాం: సీఈఓ సుదర్శన్‌రెడ్డి**

హైదరాబాద్, ఫిబ్రవరి 20

తెలంగాణలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ ఏప్రిల్‌లో ప్రారంభమవుతుందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియను ఎటువంటి లోపాలు తలెత్తకుండా.. అత్యంత పారదర్శకంగా చేపడదామని, ఎన్నికల విభాగాలు ప్రత్యేక దృష్టి నిలపాలని అధికారులను ఆదేశించారు. సీఈవో కార్యాలయం నుంచి శుక్రవారం మెదక్, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల సహాయ ఎన్నికల నమోదు అధికారులకు (ఏఈఆర్‌ఓలు) ఆన్‌లైన్ వేదికగా శిక్షణ నిర్వహించారు. ఇందులో ఓటరు జాబితాల తయారీ, నవీకరణ, నిర్వహణ అంశాలపై, అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాల్లో చేర్చడం, అనర్హుల పేర్లను తొలగించడం, వివరాల సవరణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటరు జాబితాల స్వచ్ఛతను కాపాడటంలో ఏఈఆర్‌ఓల పాత్ర కీలకమని, తెలంగాణలో చేపట్టనున్న ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఆయా విభాగాలు సన్నద్ధం కావాలని తెలిపారు. ఈ సవరణ ప్రక్రియలో అత్యాధునిక సాంకేతికత వినియోగించనున్నామని, ఇందులో భాగంగా వచ్చే ఫిర్యాదులు, అభ్యంతరాలను వేగవంతంగా పరిశీలించాలని చెప్పారు. ఓటరు జాబితాను సమగ్రంగా రూపొందించడంతోపాటు ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ఈ శిక్షణ కార్యక్రమాలు దోహదం చేస్తాయని తెలిపారు. రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన కార్యక్రమాలను వేగవంతం చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) ఆదేశించినట్లు సీఈఓ పేర్కొన్నారు.

# డిజిటల్ గవర్నెన్స్‌లోతెలంగాణ రోల్ మోడల్

**ఏఐ, క్వాంటం కంప్యూటింగ్‌తో విప్లవాత్మక మార్పులు**

**సామాన్యుడి చెంతకు అత్యాధునిక సాంకేతికత**

**ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026లో మంత్రి దుద్దిళ్ల**




న్యూఢిల్లీ/ హైదరాబాద్, ఫిబ్రవరి 20 : కొత్త పుంతలు తొక్కుతున్న డిజిటల్ గవర్నెన్స్‌లో దేశానికే తెలంగాణను రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతున్నట్లు ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. కృత్రిమ మేధ (ఏఐ), క్వాంటం కంప్యూటరింగ్‌తో విప్లవాత్మక మార్పులొస్తాయని, తద్వారా సామాన్యుడికి చెంతకు అత్యాధునిక సాంకేతికత చేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 'తెలంగాణ రైజింగ్ – 2047'లో టెక్నాలజీయే కీలకమని న్యూఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ – 2026'లో భాగంగా శుక్రవారం ప్రత్యేక చర్చా కార్యక్రమంలో ఆయన చెప్పారు. ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, బ్లాక్ చెయిన్ వంటి 'కటింగ్ ఎడ్జ్' సాంకేతికతలను సాఫ్ట్‌వేర్లుగా మాత్రమే కాక సామాన్యుడి జీవితాల్లో మార్పు తెచ్చే ' పరివర్తన సాధనాలు (ట్రాన్స్‌ఫార్మేషన్ టూల్స్)' గా మారుస్తున్నామన్నారు. 'సాంకేతిక ఫలాలు కేవలం ఒక వర్గానికి, ప్రాంతానికి పరిమితం కాకూడదు. అందుకే 'ఏజెంటిక్ ఏఐ' ద్వారా ప్రతి ఒక్కరికీ సేవలు అందేలా చూస్తున్నాం. ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, ఏఐ యూనివర్సిటీ, ఐకం (ఏఐకేఏఎం), భూ భారతి వంటి సంస్కరణలు డిజిటల్ రంగంలో తెలంగాణ బ్రాండ్‌ను విశ్వవ్యాప్తం చేస్తున్నాయి' అని మంత్రి దుద్దిళ్ల తెలిపారు. కేవలం ఐటీకే పరిమితం కాకుండా.. వ్యవసాయం, ఆరోగ్యం, క్లీన్ ఎనర్జీ, విపత్తు నిర్వహణ రంగాల్లోనూ ఏఐని విస్తృతంగా వినియోగిస్తున్నట్లు తెలిపారు.

పెట్టుబడులకు స్వర్గధామం..

ప్రతి పల్లెకు సాంకేతికతను చేర వేయడానికి 'టీ–ఫైబర్' ద్వారా బృహత్తర యజ్ఞం కొనసాగుతోందని మంత్రి దుద్దిళ్ల చెప్పారు. ప్రభుత్వ సేవలు అవినీతికి తావులేకుండా నేరుగా ప్రజలకు అందేలా టీ–ఫైబర్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. స్వీడన్ వాణిజ్య ప్రతినిధులతో జరిగిన భేటీలో ఆయన మాట్లాడుతూ.. నిరంతర విద్యుత్ సరఫరా, స్థిరమైన పారిశ్రామిక విధానాలతో తెలంగాణ పెట్టుబడులకు స్వర్గధామంగా మారిందని, నూతన ఆవిష్కరణలతో వచ్చే గ్లోబల్ టెక్ కంపెనీలకు ఎల్లప్పుడూ తెలంగాణ స్వాగతం పలుకుతుందని స్పష్టం చేశారు. ఏఐ వల్ల ఉద్యోగ విధుల్లో మార్పులు రావడం సహజమన్న దుద్దిళ్ల.. ఆ సవాళ్లను అవకాశాలుగా మార్చుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని సర్కారు ముందుచూపుతో అడుగులు వేస్తోందని తెలిపారు. తెలంగాణ అపారమైన ప్రతిభావంతులకు నిలయమని చెప్పారు. గత రెండేళ్లుగా 'స్కిల్లింగ్, రీ–స్కిల్లింగ్' లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామన్నారు. ఏఐ పరిశోధనలతో కొత్త ఉద్యోగాలు పుట్టుకొస్తాయని, యువత వాటిని అందుపుచ్చుకోవడానికి సిద్ధంగా ఉండాలని దుద్దిళ్ల పిలుపునిచ్చారు.

# అట్టహాసంగా సీఎం కప్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం







పల్లెల నుంచి ప్రపంచ స్థాయి విజేతల కోసం రాష్ట్ర క్రీడా ప్రాధికారిక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సీఎం కప్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు అట్టహాసంగా శుక్రవారం నారాయణ పెట జిల్లా మక్తల్ పట్టణంలో ప్రారంభమయ్యాయి. ఈ క్రీడా పోటీలను పశుసంవర్ధక, పాడి పరిశ్రమ, మత్స్య, క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ,జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ డాక్టర్ వినీత్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. నల్గొండ నిజామాబాద్ జిల్లాల ప్రారంభ మ్యాచ్ ను ప్రారంభించారు. కబడ్డీ కబడ్డీ అంటూ మంత్రి కూతకు దిగిన నల్గొండ జట్టు క్రీడాకారున్ని అవుట్ చేశారు. ఈ నెల 20 నుంచి నాలుగు రోజుల పాటు జరిగే ఈ పోటీలలో రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాల నుంచి మహిళా పురుష విభాగాలకు గాను 1200 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారు. నాలుగు రోజుల పాటు మక్తల్ మినీ స్టేడియంలో కొనసాగే ఈ పోటీలలో భాగంగా 60 మ్యాచ్ లను ఆడించనున్నారు. శనివారం నుంచి సోమవారం వరకు రోజూ ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు, మళ్ళీ సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఫ్లడ్ లైట్ల వెలుతురులో నిర్వహించనున్నారు. ప్రతీ రోజు ఉదయం సాయంత్రం ఈ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను తిలకించేందుకు జిల్లాలోని ఒక్కో పాఠశాల నుంచి విద్యార్థులను క్రీడా మైదానానికి తీసుకురావాలని విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మూడు రోజుల పాటు మక్తల్ మినీ స్టేడియంలో సీఎం కప్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు అట్టహాసంగా జరిగి మక్తల్ కు ఓ మకుటంగా నిలవనున్నాయి.

వచ్చాడయ్యో సామీ.. అంటూ..

మక్తల్ మినీ స్టేడియంలో శుక్రవారం సీఎం కప్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల ప్రారంభ కార్యక్రమంలో మక్తల్ పట్టణం మండలానికి చెందిన పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను ఎంతగానో అలరించాయి.ప్రధానంగా మక్తల్ కు చెందిన ఆద్య నృత్య కళా మండలి ఆధ్వర్యంలో చిన్నారులు నమో నమో నమో అంటూ చేసిన సంప్రదాయ నృత్యం ముచ్చట గొలిపింది. అలాగే మక్తల్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలకు చెందిన 18 మంది విద్యార్థినిలు శివుడి వేషధరణలో త్రిశూలాలు చేతబూనీ చేసిన ఓం నమః శివాయ అనే భక్తి గీత నృత్యం అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. వీరితో పాటు మక్తల్ పట్టణంలోని శ్రీ గీతం పాఠశాలకు చెందిన విద్యార్థినిలు దండాలయ్యా....!దండాలయ్యా....!!

మాతోనే నువు ఉండాలయ్యా..!! అనే సినీ గేయానికి మంత్రి వాకిటి శ్రీహరి చిత్రపటాన్ని చూస్తూ చేసిన నృత్యం, మక్తల్ నియోజకవర్గానికి మంత్రి వాకిటి శ్రీహరి ఇప్పటి వరకు తీసుకువచ్చిన అభివృద్ధి నిధుల వివరాలు తెలుపుతూ ప్రదర్శించిన నృత్యం కార్యక్రమానికే ప్రత్యేక శోభను చేకూర్చింది. ఇక కర్ని జడ్పీ పాఠశాల విద్యార్థుల కోయ నృత్యం, మక్తల్ జెడ్పీ బాలుర పాఠశాల విద్యార్థులు వచ్చాడయ్యో సామీ..

నింగి చుక్కలతో గొడుగెత్తింది భూమి అనే పాటకు చేసిన నృత్యం సైతం అందరిని ఆకట్టుకుంది.

# ఒక్క బూడిద గుమ్మడికాయ జీవితాన్నే మార్చేస్తుంది

ఊర్లల్లో ఎక్కడపడితే అక్కడ లభించే అద్భుతమైన ఔషధం బూడిద గుమ్మడికాయ.. అవును.. బూడిద గుమ్మడి కాయ. కేవలం ఇంటి ముందు దిష్టి తీయడానికి లేదా వంటల్లో మాత్రమే కాకుండా, జ్యూస్ రూపంలో తీసుకుంటే అపారమైన ఆరోగ్య ప్రయోజనాలను అందించే ఒక అద్భుతమైన ఔషధంగా పని



చేస్తుందని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. ఊర్లల్లో ఎక్కడపడితే అక్కడ లభించే అద్భుతమైన ఔషధం బూడిద గుమ్మడికాయ.. అవును.. బూడిద గుమ్మడికాయ. కేవలం ఇంటి ముందు దిష్టి తీయడానికి లేదా వంటల్లో మాత్రమే కాకుండా, జ్యూస్ రూపంలో తీసుకుంటే అపారమైన ఆరోగ్య ప్రయోజనాలను అందించే ఒక అద్భుతమైన ఔషధంగా పనిచేస్తుందని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. దీనిలో దాగి ఉన్న అనేక ఔషధ గుణాల గురించి చాలామందికి తెలియదు. సరైన పద్ధతిలో తయారు చేసి తీసుకుంటే, ఇది ఆరోగ్యాన్ని గణనీయంగా మెరుగుపరుస్తుంది. గుమ్మడికాయ విటమిన్, పీచు పదార్థం, యాంటీఆక్సిడెంట్లతో నిండిన అత్యంత పోషకమైన కూరగాయ.. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంతోపాటు.. మొత్తం ఆరోగ్యాన్ని కాపాడటంలో ప్రభావవంతంగా ఉంటుంది. అందుకే.. ప్రతి రోజూ ఉదయాన్నే బూడిద గుమ్మడికాయ జ్యూస్‌ను తాగడం మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

బూడిద గుమ్మడికాయ జ్యూస్ కోసం 2 కిలోల నుండి 4 కిలోల బరువు గల డియం సైజు కాయలను ఎంచుకోవడం మంచిది. బూడిద గుమ్మడి జ్యూస్ అనేక ఆరోగ్య సమస్యలకు నివారణగా పనిచేస్తుంది. బూడిద గుమ్మడి శరీరంలోని రోగనిరోధక శక్తిని గణనీయంగా పెంచుతుంది. కడుపునొప్పి, గ్యాస్ వంటి జీర్ణ సమస్యలను నివారిస్తుంది. ప్రేగులను శుభ్రపరిచి జీర్ణక్రియను క్రమబద్ధీకరిస్తుంది. గుండె ఆరోగ్యం: రక్త ప్రసరణను మెరుగుపరచి గుండె ఆరోగ్యానికి బలాన్ని చేకూరుస్తుంది. గుమ్మడి కాలేయం, కిడ్నీల పనితీరును మెరుగుపరుస్తుంది. బూడిద గుమ్మడి కాయ అధిక రక్తపోటును అదుపులో ఉంచుతుంది. రక్తంలోని చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. గుమ్మడిలో ఉండే విటమిన్-ఇ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.. కాల్షియం ఎముకలను దృఢంగా చేస్తుంది. బాడీని డిటాక్స్ చేయడంలో గుమ్మడికాయ ప్రభావవంతంగా ఉంటుంది. శరీరంలోని వ్యర్థ పదార్థాలను తొలగించడానికి అద్భుతంగా పనిచేస్తుంది. బూడిద గుమ్మడికాయలో 96% నీరు, అధిక పీచుపదార్థం, తక్కువ కార్బోహైడ్రేట్లు ఉంటాయి. క్యాలరీలు చాలా తక్కువ కాబట్టి బరువు తగ్గాలనుకునే వారికి ఇది అత్యంత ప్రయోజనకరం. ఒక గ్లాసు జ్యూస్ తాగడం వల్ల ఎక్కువసేపు కడుపు నిండినట్లు అనిపించి, చిరుతిండ్ల వైపు మనసు మళ్లదు. అతిగా తినడాన్ని నిరోధిస్తుంది. బూడిద గుమ్మడికాయ యాంటీ-క్యాన్సర్‌గా కూడా పనిచేస్తుందని పేర్కొంటున్నారు. యాసిడిటీని నియంత్రించి, శరీరాన్ని చల్లబరుస్తుంది. ఆందోళన చెందేవారు తరచూ ఈ జ్యూస్ తాగితే మంచి ఫలితం ఉంటుంది. పిల్లలలో జ్ఞాపకశక్తిని, రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది. జ్యూస్ తయారీ విధానం: బూడిద గుమ్మడికాయను జ్యూస్ చేసేటప్పుడు తొక్క, గుజ్జు, గింజలను తీయకూడదు. ఎందుకంటే వీటిలో కూడా ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. కాయను శుభ్రం చేసి, ముక్కలుగా కట్ చేసుకోవాలి. జూసర్ ఉంటే, కట్ చేసిన ముక్కలను నేరుగా జూసర్‌లో వేసి జ్యూస్ చేసుకోవచ్చు. వడకట్టాల్సిన అవసరం ఉండదు. మిక్సీలో చేసేట్లయితే, ముక్కలను వీలైనంత చిన్నవిగా కట్ చేసి, కొద్దిగా నీరు కలిపి మెత్తని పేస్ట్‌లా చేసుకోవాలి. ఆ తర్వాత ఈ పేస్ట్‌ను వడకట్టుకుని జ్యూస్ తీసుకోవాలి. పరగడుపున తాగడం ఉత్తమం. జ్యూస్ తాగిన తర్వాత ఒక గంట వరకు ఏ తినకూడదు, తాగకూడదు. అప్పుడే పోషకాలన్నీ శరీరానికి అందుతాయి. వయస్సుతో సంబంధం లేకుండా పిల్లల నుండి పెద్దల వరకు అందరూ ఈ జ్యూస్ తాగవచ్చు. మొదట తక్కువ మోతాదుతో అలవాటు చేసుకోవడం మంచిది.

# చక్కని ఆరోగ్యం

## వాపుల్ని తగ్గించే చామంతి తేనీరు!

చామంతి పూలను తల్లో పెట్టుకోవడం, అలంకరణకు ఉపయోగించడం, పూజకు వాడటం వంటివన్నీ తెలుసు... కానీ, దీంతో టీని కూడా తయారుచేసుకోవచ్చని తెలుసా? లేదంటే తాగి చూడండి. ఎన్నెన్ని ప్రయోజనాలున్నాయో మీకే అర్థమవుతుంది. చామంతుల్లో ఎన్నో రకాలున్నాయి. కానీ, క్రిసాంతిమమ్ మోరిఫోలియం, సి.ఇండికమ్... పువ్వుల నుంచి తయారైన, కెఫీన్ లేని కషాయమే ఇది. ఈ పూలను ప్రత్యేక పద్ధతుల్లో డ్రై చేసి అమ్ముతారు. తూర్పు ఆసియాలోని పలు దేశాల్లో ఇది చాలా పాపులర్. సాధారణంగా దీన్ని వేడి తగ్గించడానికీ, రోగ నిరోధకతను పెంచడానికీ వాడతారు. ఓ గ్లాసు బాగా మరిగిన నీళ్లల్లో



నాలుగైదు పువ్వులను వేసి 3-4 నిమిషాలు ఉంచితే సరి. కాస్త ముడి చక్కెర లేదా తేనె కలుపుకొని తాగితే చాలు. విటమిన్ ఎ, సి, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలన్నీ లభిస్తాయి. ఇందులో అధికంగా ఉండే ఫ్లేవనాయిడ్లు... ఆక్సిడేటివ్ స్ట్రెస్, వాపుల్ని తగ్గిస్తాయి. అంతేకాదు, ఈ టీ చర్మాన్ని తాజాగా ఉంచుతుంది. జుట్టునీ నిగనిగలాడేలా చేయగలదట. అయితే, గర్భిణులు, పాలిచ్చే తల్లులు వైద్యుల సలహా లేనిదే తీసుకోకూడదనే విషయం మరిచిపోవద్దు.

## భోజనం తర్వాత హోటళ్లలో సోంపు ఎందుకు ఇస్తారు?

జీర్ణక్రియను మెరుగుపరచడం నుంచి రక్త ప్రసరణ, కంటి ఆరోగ్యం వరకు సోంపు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. అందుకు ప్రతి ఇంటి వంట గదిలో ఇది తప్పక ఉంటుంది. అలాగే హోటళ్లలో భోజనం తర్వాత ప్లేట్‌లో సోంపు, చక్కెర వడ్డిస్తారు. ఇది కేవలం ఆతిథ్య మర్యాద మాత్రమే కాదు.. భోజనం తర్వాత సోంపు తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు లెక్కకు మించి ఉన్నాయి. జీర్ణక్రియను మెరుగుపరచడం నుంచి రక్త ప్రసరణ, కంటి ఆరోగ్యం వరకు సోంపు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. అందుకు ప్రతి ఇంటి వంట గదిలో ఇది తప్పక ఉంటుంది. అలాగే హోటళ్లలో భోజనం తర్వాత ప్లేట్‌లో సోంపు, చక్కెర వడ్డిస్తారు. ఇది కేవలం ఆతిథ్య మర్యాద మాత్రమే కాదు, దీని వెనుక గొప్ప ఆరోగ్య శాస్త్రం ఉంది. చాలా మంది దీనిని కేవలం నోరు శుభ్రం చేసుకునేందుకు ఉపయోగపడే పదార్థంగా భావిస్తారు. కానీ సోంపు ఔషధ గుణాల నిధి. సోంపులో ఉండే సహజ నూనెలు కడుపులో జీర్ణ రసాల స్రావాన్ని పెంచడంలో సహాయపడతాయి. ఇది ఆహారాన్ని త్వరగా జీర్ణం చేయడానికి సహాయపడుతుంది.



రు అజీర్ణం, గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలతో ఇబ్బంది పడుతుంటే భోజనం తర్వాత కొంచెం సోంపు తినడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. అలాగే భోజనం తిన్న తర్వాత నోటిలో బ్యాక్టీరియా పేరుకుపోతుంది. దీనివల్ల దుర్వాసన వస్తుంది. మెంతులలోని యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఈ క్రిములను చంపుతాయి. ఇది శ్వాసను తాజాగా ఉంచడంలో కూడా సహాయపడుతుంది. నేటి వేగవంతమైన జీవితంలో అసిడిటీ సమస్య సర్వసాధారణంగా మారింది. శరీరంలో పిత్తాన్ని తగ్గించడానికి సోంపు సహాయపడుతుంది. తరచుగా గుండెల్లో మంటతో బాధపడేవారికి, సోంపు తినడం సహజమైన, ప్రభావవంతమైన నివారణ అని నిపుణులు సూచిస్తున్నారు. సోంపులో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. దీనిలోని విటమిన్ ఎ కంటి దృష్టిని మెరుగుపరచడానికి సహజ పోషకంగా పరిగణించబడుతుంది. సోంపు శరీరం నుంచి విషపూరిత అంశాలను తొలగించడం ద్వారా రక్తాన్ని శుద్ధి చేయడానికి కూడా పనిచేస్తుంది. ఇది చర్మానికి సహజమైన మెరుపును ఇస్తుంది. సోంపు రుచికి మాత్రమే కాదు, ఆరోగ్యానికి కూడా మంచిది. అందుకే భోజనం తర్వాత రోజువారీ అలవాట్లలో సోంపు చేర్చుకోవడం వల్ల సత్ఫలితాలను పొందవచ్చు.

రంజాన్ మాసంలో ఆచరించే కఠిన ఉపవాస దీక్షకు అత్యంత ప్రాధాన్యం ఉంది. రోజూ ఈ దీక్ష విరమించేటప్పుడు తీసుకునే ఆహార పదార్థాల్లో 'ఖర్జూరాలు' తప్పకుండా ఉంటాయి. శరీరానికి తక్షణ శక్తినిచ్చే ఈ పండు ఆరోగ్యపరంగానూ

## పోషకాల ఖర్జూరాలు.. అందుకే ఎంతో మేలు!



ఎంతో మేలు చేస్తుందంటున్నారు నిపుణులు. పొటాషియం ఎక్కువగా లభించే ఖర్జూరాలు తినడం వల్ల గుండె కొట్టుకునే రేటు, రక్తపోటు అదుపులో ఉంటాయట. అలాగే గుండె సంబంధిత సమస్యలు దరిచేరకుండా జాగ్రత్తపడచ్చని చెబుతున్నారు నిపుణులు. ఖర్జూరం పండ్లలో శరీరానికి కావాల్సిన ఖనిజాలు, విటమిన్లు, ఇతర పోషకాలు అధికంగా ఉంటాయట. ఇవి సంపూర్ణ ఆరోగ్యానికి చాలా అవసరం. ఖర్జూరాల్లో కొలెస్ట్రాల్ తక్కువగా.. ఫైబర్ ఎక్కువగా ఉంటాయి. కాబట్టి ఇవి తింటే ఎక్కువసేపు కడుపు నిండుగా ఉన్న భావన కలిగి.. బరువు అదుపులో ఉంచుకోవచ్చు. క్యాల్షియం, మెగ్నీషియం, కాపర్.. వంటి ఖనిజాలు ఈ పండులో అధికంగా లభిస్తాయి. క్యాల్షియం ఎముకలను, దంతాలను దృఢంగా ఉంచడానికి.. కాపర్ ఎర్రరక్తకణాల ఉత్పత్తికి.. మెగ్నీషియం ఎముకల ఆరోగ్యానికి ఉపయోగపడతాయి. ఖర్జూ రాలు కేవలం బరువు తగ్గడానికి మాత్రమే కాదు.. బాగా సన్న గా ఉండి బరువు పెరగాలనుకునే వారికీ మంచి ఫలితాన్నిస్తాయంటున్నారు నిపుణులు. ఖర్జూరం పండు శరీరానికి తక్షణ శక్తినిస్తుంది. అందుకే రంజాన్ ఉపవాస దీక్షల సమయంలో ఈ పండుని ఆహారంగా తీసుకుంటారు. మలబద్దకంతో బాధపడేవారు కొన్ని ఖర్జూరాల్ని రాత్రంతా నీటిలో నానబెట్టి ఉదయాన్నే పరగడుపున వాటిని తిని, ఆ నీరు తాగితే మంచి ఫలితం ఉంటుందట. ఖర్జూరంలో ఉండే వివిధ పోషకాలు శరీరంలోని జీవక్రియలను వేగవంతం చేయడంలో సహకరిస్తాయి. ఖర్జూరాల్లో ఉండే విటమిన్ 'బి6' వల్ల మెదడు చురుగ్గా పనిచేస్తుందట.

## ప్రసవానంతరం బరువు తగ్గేలా..

పిల్లలు పుట్టాక బరువు పెరుగుతారు చాలామంది. దాన్ని తేలిగ్గా తీసుకోకుండా... అదుపులో ఉంచుకోవాలి. ఇందు కోసం జీవనశైలిలో కొన్ని మార్పులు చేసుకోవాలి. ప్రసవానంతరం మహిళలు ఎదుర్కొనే మొదటి సమస్య నిద్రలేమి. దీనివల్లా బరువు పెరుగుతారు. ఈ సమయంలో పిల్లల వేళలకు తగ్గట్టే మీరూ నిద్రపోగలిగితే సమస్యను అధిగమించొచ్చు. రాత్రే పడుకోవాలని పెట్టుకుంటే మీపై ఒత్తిడి, అలసట పెరిగిపోతాయి. ఇది మరిన్ని చిక్కులకు దారితీస్తుంది. ఇప్పటివరకూ మందులు, విటమిన్లు... అంటూ పోషకాలన్నీ తీసుకుంటారు. ప్రసవమవ్వగానే ఒక్కసారిగా అవన్నీ మానేస్తారు. ఆ పని చేయకండి. దీంతో ఆకలి పెరిగి మితిమీరి తినే ప్రమాదం ఉంది. వైద్యుల సలహాతో కనీసం ఆరేడు నెలలు డైట్ ప్లాన్ చేసుకోండి. పిండిపదార్థాలు ఎక్కువగా ఉండే తెల్ల అన్నం, బ్రెడ్, బేకరీ పదార్థాలకు దూరంగా ఉండాలి. బదులుగా సంక్లిష్ట పిండిపదార్థాలు అందించే బ్రౌన్‌రైస్, ఇతర పోషకాల కోసం పప్పుధాన్యాలూ, పండ్లూ, ఆకుకూరలూ, కూరగాయలూ ఎక్కువగా తీసుకోవాలి. పాలఉత్పత్తి కోసం ఎక్కువ కెలొరీలు తీసుకోవడం తప్పనిసరే కానీ.. అయితే అవి శరీరానికి మేలు చేసే పదార్థాల నుంచి అందేలా చూసుకోవాలి. చక్కెర ఉన్న పదార్థాల విని యోగం మానేయాలి. లేదంటే బరువు ఇంకా పెరగ డం, శరీరంలో శక్తి తగ్గడం, హార్మోన్ల అసమతూకం లాంటి సమస్యలు మొదలవుతాయి. సిజేరియన్ వల్ల బరువులెత్తే వ్యాయామాలు చేయలేకున్నా... వాకింగ్, యోగా, ధ్యానం వంటివాటిని కొనసాగించండి. ఇవన్నీ మిమ్మల్ని నాజూగ్గా మార్చడమే కాదు... నిరాశ, కుంగుబాటులనూ దూరం చేస్తాయి.




## తేనెతో అందంగా..!



తేనె ఆరోగ్యానికే కాదు.. సౌందర్య పరిరక్షణకూ ఎంతగానో ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇందుకు దీనిలో ఉన్న యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలే కారణమంటున్నారు. తేనె పూయడం వల్ల పెదాలు పొడిబారకుండా ఉంటాయి. ఇది చర్మకాంతిని పెంచడమే కాకుండా చర్మంలో తేమ నిలిచి ఉండేలా చేసి చర్మాన్ని మృదువుగా మారుస్తుంది. చక్కటి మాయిశ్చరైజర్‌గానూ ఉపయోగపడుతుంది. తేనె జుట్టుకు సహజ కండిషనర్‌గా పని చేస్తుంది. తేనె, ఆలివ్ ఆయిల్ కలిపి జుట్టుకు పట్టించి అరగంట తర్వాత తలస్నానం చేయడం వల్ల జుట్టు మెరిసే అవకాశం ఉంటుందంటున్నారు నిపుణులు.

# అన్నం లేదా చపాతీ.. రాత్రి ఏం తింటే మంచిది..

రాత్రి భోజనంలో అన్నం లేదా రోటీలలో ఏది మంచిదనేది అందరిలోనూ ఉన్న ప్రశ్న. నిపుణుల అభిప్రాయం ప్రకారం, రు తినే ఆహారం, పీచుపదార్థం, శారీరక శ్రమ, జీవనశైలి, ఆరోగ్య పరిస్థితులు, ప్రాంతీయ అలవాట్లపై ఇది ఆధారపడి ఉంటుంది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. రాత్రి భోజనంలో అన్నం లేదా రోటీలలో ఏది తినాలనేది ప్రజలలో తరచుగా చర్చకు దారితీసే విషయం. కొన్ని ప్రాంతాల్లో రాత్రి అన్నం తింటే, మరికొన్ని చోట్ల రోటీని ఇష్టపడతారు. అయితే, డిన్నర్



ప్లేట్‌లో ఏది ఉండాలి అనేది అనేక విషయాలపై ఆధారపడి ఉంటుందని, ముఖ్యంగా రు తినే బియ్యం లేదా రోటీ రకాన్ని బట్టి మారుతుందని నిపుణులు చెబుతున్నారు. అన్నం, రోటీ రెండింటిలోనూ కార్బోహైడ్రేట్లు ఉంటాయి. కొంతమంది రోటీలో తక్కువ కార్బోహైడ్రేట్లు ఉంటాయని భావిస్తారు, కాబట్టి ఆరోగ్యకరమైన ఎంపికగా చూస్తారు. ముంబైకి చెందిన డైటీషియన్ నజ్నీన్ హుస్సేన్ ఈ అంశంపై స్పందిస్తూ, ఫైబర్

అధికంగా ఉన్న రోటీని తింటే మంచిదని, కానీ పూర్తిగా శుద్ధి చేసిన పిండితో చేసిన రోటీ రక్తంలో చక్కెర స్థాయిని అన్నం వలెనే వేగంగా పెంచుతుందని వివరించారు. ఎక్కువగా పాలిష్ చేసిన బియ్యం కంటే పాలిష్ చేయని సన్న బియ్యం ఆరోగ్యానికి మంచిదని ఆమె పేర్కొన్నారు. ఫైబర్ ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని, బ్రౌన్ రైస్ లేదా పాలిష్ చేయని బియ్యం తినమని వైద్యులు, డైటీషియన్లు తరచుగా సిఫార్సు చేస్తారు. అన్నంతో పాటు పప్పు, పెరుగు లేదా కూరగాయలను తినాలని కూడా సూచిస్తారు. బియ్యం గంజి లేదా పులావ్ కూడా ఆరోగ్యకరమైనవిగా పరిగణిస్తారు. మన ఆహార అలవాట్లలో చేసే పొరపాటు ఏమిటంటే, ఎక్కువగా రోటీలు తిని, తక్కువ కూరగాయలు తీసుకోవడం. అన్నంతో పాటు కాయగూరలు ఎక్కువగా తింటే, దాని గ్లైసెమిక్ ఇండెక్స్ మెరుగుపడుతుంది. అంటే దాని నుంచి ఉత్పత్తి అయ్యే చక్కెర శరీరంలో నెమ్మదిగా కరిగిపోతుంది. ఈ విధంగా, ఇది రోటీ కంటే మెరుగ్గా మారుతుందని ఢిల్లీలోని గంగారామ్ హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ ఎం. వలీ చెప్పారు. పిండితో మాత్రమే రోటీని చేస్తుంటే, దానికి ఆకుకూరలు లేదా కూరగాయలను కలపడం ద్వారా దాని పోషక విలువలను మెరుగుపరచవచ్చని ఆయన వివరించారు. ఎక్కువ శారీరక శ్రమ చేసేవారికి అన్నం మంచిది. అయితే, అతిగా తినడం మానుకోవాలనుకుంటే లేదా తరచుగా తినకూడదనుకుంటే, ఎక్కువ ఫైబర్ ఉండే రోటీ మంచి ఎంపిక. ఇది ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతిని ఇస్తుంది. ప్రొటీన్ అధికంగా ఉండే రోటీ తీసుకోవడం ప్రయోజనకరమని ఎయిమ్స్ ఢిల్లీకి చెందిన డైటీషియన్ మాలా మన్‌రాల్ పేర్కొన్నారు. మాంసాహారులకు రోటీతో అనేక ఎంపికలు ఉన్నప్పటికీ, శాకాహారులకు కూరగాయలు లేదా పప్పుతో రోటీని తీసుకోవచ్చు. మనం ఏం తినాలనేది చేసే పని, జీవనశైలిపై ఆధారపడి ఉంటుందని మన్‌రాల్ వివరించారు. కూర్చొని ఉద్యోగం చేసేవారికి తక్కువ కేలరీలు అవసరం, కాబట్టి వారికి రోటీని సలహా ఇస్తున్నారు. ఎందుకంటే వారు ఎక్కువ అన్నం తింటే ఊబకాయం వచ్చే ప్రమాదం ఉంది. ఒక వ్యక్తి అన్నం తినాలా లేదా రోటీ తినాలా అనేది చాలావరకు వారి ఆరోగ్యంపై ఆధారపడి ఉంటుంది. డయాబెటిస్ రోగులకు సాధారణంగా అన్నం తినకుండా పీచుపదార్థం అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలని సూచిస్తారు. రిఫ్రిజిరేటర్‌లో ఉంచిన అన్నం ఫైబర్ పరంగా మంచిదని పరిగణిస్తారు. అన్నం ఫ్రిజ్‌లో ఉంచినప్పుడు అందులోని పిండి పదార్థం ఫైబర్‌గా మారి, రక్తంలో చక్కెర స్థాయి అమాంతంగా పెరగకుండా సహాయపడుతుంది అని డైటీషియన్ తెలిపారు. మన ప్రాంతీయ ఆహార అలవాట్లు కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. చిన్నప్పటి నుండి మనం తిన్నదే తేలికగా జీర్ణమవుతుందని, హాయిగా ఉంటుందని నమ్ముతారు. ఒక నిర్దిష్ట ప్రాంతంలో ఉత్పత్తి అయ్యేదే ఆ ప్రాంత ప్రజల ప్రధాన ఆహారంగా మారుతుంది.

## డయాబెటిక్ రోగులకు సూపర్‌ఫుడ్

బరువు తగ్గాలనుకునేవారికి, డయాబెటిక్ రోగులకు, ఇతర హార్మోనల్ సమస్యలు ఉన్నవారికి జొన్న జావా ఒక అద్భుతమైన ఎంపిక.. ఎన్నో పోషకాలున్న ఈ సులభమైన వంటకం కేవలం 10-15 నిమిషాల్లో సిద్ధమవుతుంది. జొన్న పిండితో తయారుచేసే ఈ జావా, పెరుగుతో కలిపి తీసుకోవడం ద్వారా పోషక విలువలతో పాటు రుచిని కూడా అందిస్తుంది. ఆరోగ్యకరమైన జీవనశైలిని కోరుకునేవారికి, ముఖ్యంగా బరువు తగ్గాలనుకునేవారికి, డయాబెటిక్ ఉన్నవారికి.. జొన్న జావ ఒక అద్భుతమైన పౌష్టిక ఆహారం అని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. ఇది అనేక ఆరోగ్య సమస్యలకు పరిష్కారంగా నిలుస్తుందని ప్రతిఒక్కరూ దీనిని సులభంగా తీసుకోవచ్చని పేర్కొంటున్నారు ఆరోగ్య నిపుణులు.. జొన్నలు (*సీతీఇష్టబీవి) గ్లూటెన్ రహిత, పోషకాలతో కూడిన అద్భుతమైన చిరుధాన్యం.. వీటిలో ఫైబర్, ప్రోటీన్, ఐరన్, మెగ్నీషియం, బి-విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడం, రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడం, గుండె ఆరోగ్యాన్ని పెంపొందించడం, బరువు తగ్గడం, బలమైన ఎముకలకు సహాయపడుతుందని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. ఈ జొన్న జావా రెసిపీని ఎవరైనా, ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నా చేసుకోని తాగవచ్చు. డయాబెటిస్, ప్రీ-డయాబెటిస్, అధిక బరువు, థైరాయిడ్, పీసీఓడీ, పీసీఓఎస్ వంటి హార్మోనల్ అసమతుల్యతలు ఉన్నవారు కూడా దీనిని నిస్సందేహంగా తీసుకోవచ్చు. రాగులు విషయంలో మాత్రం థైరాయిడ్ సమస్య ఉన్నవారు వారానికి ఒకసారి మాత్రమే తీసుకోవాలి.. కానీ.. మిగిలిన మిల్లెట్స్‌ను హాయిగా వినియోగించుకోవచ్చు. రొట్టెలు చేయడానికి సమయం లేనివారికి ఇది చాలా మంచి ఎంపిక.. ఎందుకంటే ఇది జొన్నలు తిన్నంత ప్రయోజనాన్ని అందిస్తుంది. జొన్న తయారీ విధానం. జొన్న జావా తయారీ చాలా సులువు. మొదట, రెండు చెంచాల జొన్నపిండిని ఉండలు కట్టకుండా నీటితో కలపాలి. ఒక గిన్నెలో తగినంత నీటిని తీసుకుని మరిగించాలి. నీరు మరిగేటప్పుడు, రుచికి సరిపడా ఉప్పు వేసి, ముందుగా కలిపి పెట్టుకున్న జొన్నపిండి మిశ్రమాన్ని నెమ్మదిగా పోస్తూ, ఉండలు కట్టకుండా కలియబెట్టాలి. దీనిని బాగా ఉడికించి, మనకు కావలసిన చిక్కదనం వచ్చేవరకు చూసుకోవాలి. కొంతమంది పలుచగా, మరికొందరు చిక్కగా ఇష్టపడతారు. ఉడికిన తర్వాత, దీనిని ఒక బౌల్‌లోకి తీసుకుని, పల్చటి మజ్జిగ లేదా పెరుగుతో కలుపుకోవచ్చు. రుచి కోసం బెల్లం వేసుకోవచ్చు. వీలైతే తాలింపు కూడా వేసుకోవచ్చు.. తాలింపు కోసం, తక్కువ నూనెలో ఆవాలు, జీలకర్ర, కరివేపాకు వేసి వేయించి, దానిని జావలో కలుపుకోవాలి. మట్టి కుండలో తయారు చేస్తే మరింత రుచిగా ఉంటుంది.. బరువు తగ్గే ప్రయాణంలో వ్యాయామం, నడక లేదా యోగా సాధనతో పాటు సమతుల్య ఆహారం తీసుకోవడం తప్పనిసరి. ఆహారంలో వైవిధ్యాన్ని పాటించడం ద్వారా అన్ని పోషకాలను పొందవచ్చు. ఒకరోజు జొన్నలతో, మరో రోజు సజ్జలతో, ఇంకో రోజు రాగులతో లేదా ఇతర మిల్లెట్స్‌తో జావా చేసుకోని తాగవచ్చు.



## జామకాయను ఉప్పుతో కలిపి తినొచ్చా?

జామకాయను ఉప్పుతో కలిపి తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని వైద్య నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా నల్ల ఉప్పు లేదా రాతి ఉప్పుతో తీసుకుంటే జీర్ణక్రియ మెరుగుపడుతుంది. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. రక్తంలో చక్కెర నియంత్రణకు తోడ్పడుతుంది. గుండె ఆరోగ్యానికి మంచిదని చెబుతున్నారు. జామకాయను ఉప్పుతో కలిపి తినడం ఆరోగ్యానికి మంచిదా కాదా అనే సందేహం చాలామందికి ఉంటుంది. ఈ ప్రశ్నకు వైద్యులు సమాధానం ఇచ్చారు. సరైన పద్ధతిలో తీసుకుంటే జామకాయను ఉప్పుతో తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. జామకాయ కేవలం రుచిని మాత్రమే కాదు.. అపారమైన పోషక ప్రయోజనాలను కలిగి ఉంటుంది. విటమిన్ సి, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉండే ఈ పండు అనేక విధాలుగా మన శరీరానికి మేలు చేస్తుంది. జామ రోగనిరోధక శక్తిని పెంచడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో, చర్మాన్ని మెరిసేలా చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఆపిల్ కంటే పది రెట్లు ఎక్కువ ప్రొటీన్, మూడు నారింజల కంటే ఎక్కువ విటమిన్ సి జామకాయలో లభిస్తుంది. ముఖ్యంగా జామకాయను నల్ల ఉప్పు లేదా రాతి ఉప్పుతో కలిపి తినడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని వైద్యులు అంటున్నారు.



జీర్ణక్రియ మెరుగుదల: జామకాయలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. నల్ల ఉప్పుతో కలిపి తింటే ఇది మలబద్ధకం, ఆమ్లత్వం, ఉబ్బరం వంటి కడుపు సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తుంది. రోగనిరోధక శక్తి పెరుగుదల: జామపండ్లలో నారింజ కంటే ఎక్కువ విటమిన్ సి ఉంటుంది. ఇది శరీర రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. ఉప్పు ద్రవ సమతుల్యతకు సహాయపడటంతో, ఇది రోగనిరోధక వ్యవస్థకు ఒక గొప్ప కలయికగా మారుతుంది. రక్తంలో చక్కెర నియంత్రణ: జామకాయ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది మధుమేహగ్రస్తులకు లేదా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించాలనుకునే వారికి ప్రయోజనకరంగా ఉంటుంది. గుండె ఆరోగ్యం: జామపండ్లలోని యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ చెడు కొలెస్ట్రాల్‌ను, రక్తపోటును తగ్గించడంలో తోడ్పడుతుంది. ఉప్పు ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కంట్రోల్‌గా ఉంచుతుంది. తద్వారా గుండె ఆరోగ్యం మన చేతుల్లోనే. ఊబకాయం: జామకాయలో అధిక ఫైబర్, తక్కువ కేలరీలు ఉండటం వల్ల బరువు నియంత్రణకు కూడా సహాయపడుతుంది. ఉప్పుతో కలిపి తీసుకుంటే పోషకాల శోషణ మెరుగుపడుతుంది. అయితే, కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. కు అధిక రక్తపోటు ఉన్నట్లయితే, ఉప్పు వినియోగాన్ని తగ్గించుకోవాలి లేదా వైద్యుని సలహా తీసుకోవాలి.

# ఆస్థి కోసం సహోదరుని పై హత్య ప్రయత్నం చేసిన అన్న...

- తెల్లవారుజామున కత్తితో దాడి ...ముగ్గురికి తీవ్ర గాయాలు
- నిందితున్ని అరెస్ట్ చేసిన గోదావరిఖని వన్ టౌన్ పోలీసులు



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 20 జిల్లా అక్షరం న్యూస్

గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి మార్కండేయ కాలనీలో రెండు కుటుంబాల మధ్య ఆస్థి, ఇతర వివాదాల కారణంతో కత్తి తో దాడి చేసి హత్యాయత్నం కి పాల్పడిన నిందితుని అరెస్ట్ వివరాలు ఏసీపీకార్యాలయం లో గోదావరిఖని ఏసిపి ఎం రమేష్,గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి కలిసి అరెస్ట్ వివరాలు వెల్లడించారు.

నిందితుని వివరాలు: గాడిచెర్ల రామ్ దూత్, తండ్రి సారయ్య, 28ఎతీం, నివాసం ఎ.చీ.శీ.21-2-85, మార్కండేయ కాలనీ, గోదావరిఖని.స్వాధీనం చేసుకొన్నా వాటి వివరాలు

1). నిందితుడు దాడికి ఉపయోగించిన కత్తి
2). 01 మొబైల్ ఫోన్

రక్తపు మరకలు ఉన్న బట్టలు

వివరాల్లోకి వెళితే...

నిందితుడు గాడిచెర్ల రామ్ దూత్, 27 ఎతీం, బిటెక్ చదివి ప్రస్తుతం సోరియాసిస్ చర్మ వ్యాధితో ఇంట్లోనే ఉంటున్నాడు. నిందితుని తాత రాయమల్లు కట్టించిన ఇంటిలో పెద్ద కుమారుడు సారయ్య కుటుంబం ఒక భాగంలో ఉండగా, చిన్న కుమారుడు శ్రీనివాస్ కుటుంబం మరో భాగంలో ఇద్దరు కుమారుల పక్కపక్కనే చెరో భాగంలో నివసిస్తున్నారు. శ్రీనివాస్ పదకొండు నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన భార్య సుమిత్రి, కుమారుడు ప్రణయ్ (22), కుమార్తె సువర్చలా, సుమిత్రి తల్లి కొమురమ్మ అక్కడే ఉంటున్నారు.నిందితుడు రామ్ దూత్ తండ్రికి ఫిట్స్, బీపీ సమస్యలు ఉండగా, తల్లికి గుండె సమస్యలు ఉన్నాయి. పిన్ని సుమిత్ర కిరాణా దుకాణంలో సిగరెట్లు, గుట్కా, పాన్ మసాలా అమ్ముతుండగా, వాటి వాసన మరియు సిగరేటు అక్కడే త్రాగడం వల్ల వచ్చే పొగ కారణంగా తమ ఆరోగ్యం దెబ్బతింటోందని రామ్ దూత్ కుటుంబం పలుమార్లు అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ విషయంపై తరచూ గొడవలు జరిగాయి.అదేవిదంగా నిందితుని రామ్ దూత్ తండ్రి, చిన్న నాన్న (బాబాయ్ ) కుటుంబ ఆస్తి తనకే వస్తుందని భావించి బాబాయ్ కుటుంబ సభ్యులను చంపాలని రామ్ దూత్ నిర్ణయించుకొని, గత సంవత్సరం అక్టోబర్ 5న అమెజాన్ ద్వారా కొబ్బరి కత్తి కొనుగోలు చేసి ఇంట్లో దాచుకున్నాడు. హత్యకు గల కారణాలను ఒక నోటు బుక్కులో కూడా రాసుకున్నాడు. నిందితుని పథకం లో భాగంగా ఈరోజు తేది 20-02-2026 తెల్లవారుజామున సుమారు ఉదయం 5 గంటల సమయంలో, పిన్ని సుమిత్ర నిద్ర లేచి , తలుపులు తీసి , బాత్రూం కు వెళ్లగా రామ్ దూత్ కత్తితో పక్కింట్లోని బాబాయ్ ఇంటికి వెళ్లి పడుకుని ఉన్న ప్రణయ్పై ఛాతీ, భుజాలు, మెడపై దాడి చేశాడు. అరుపులు విని అడ్డుకున్న కొమురమ్మకు ముఖం, చెవి, చేతిపై గాయాలు అయ్యాయి. తరువాత సుమిత్రిపై కూడా ముఖం, చేతులపై కత్తితో దాడి చేసి తీవ్ర గాయాలు చేశాడు .అరుపులు విని అక్కడికి వచ్చిన చుట్టూ ప్రక్కన వ్యక్తులు నిందితుడిని అడ్డుకుని కత్తి లాక్కొన్నారు. దాడి సమయంలో బట్టలపై రక్తం పడటంతో బట్టలు మార్చుకుని రామ్ దూత్ ఇంటి నుండి పారిపోయాడు. వారిని మొదటగా గోదావరిఖని గవర్నమెంట్ హాస్పిటల్ కు తర్వాత కరీంనగర్ ూఅవ హాస్పిటల్ కు తీసుకుపోయి అడ్మిట్ చేశారు .నిందితుడు ప్రభుత్వ జూనియర్ కాలేజీ గ్రౌండ్ వద్ద దాక్కొని బస్ స్టాండుక్కు వెళ్తున్నాడు అనే నమ్మదగిన సమాచారం మేరకు ఇన్స్పెక్టర్ ఇంద్రాసేనా రెడ్డి, అక్కడకి వెళ్లి నిందితుడిని పట్టుకొని అదుపులోకి తీసుకోని పోలీస్ స్టేషన్ తరలించి అరెస్ట్ చేసి గౌరవ కోర్ట్ లో హాజరు పరిచి రిమాండ్ కి తరలించడం జరిగింది అని ఏసీపీ తెలిపారు.

# ఎన్టిపిసి సెంట్రల్ ఎన్బిసి మెంబర్ బాబర్ సలీం పాషా 73వ జన్మదిన వేడుకలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎన్టిపిసి సెంట్రల్ ఎన్బీసీ మెంబర్ ఐఎన్టీయూసీ జాతీయ ఉపాధ్యక్షులు బాబర్ సలీం పాషా జన్మదిన వేడుకలు శుక్రవారం ఎన్టిపిసి టౌన్షిప్ లోని మజ్దూర్ యూనియన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సువర్తన రావు అధ్యక్షత వహించగా 24 డివిజన్ కార్పొరేటర్ కొలను కవిత వెంకట్ రెడ్డి యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంధినేని గోపాలరావు ఆరేల్లి సత్యనారాయణ గౌడ్ మాజీ కార్యదర్శి ఆరేపల్లి రాజేశ్వర్ ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షులు మహేందర్ జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు భూమలచందర్, సింహాద్రి యూనియన్ ప్రతినిధి ఏ గంగాధర్ ఎన్ టి పి సి హెచ్ ఆర్ అధికారులు వెంకటేశ్వర్లు ఎన్ టి పి సి మాజీ ఉద్యోగుల సంఘం కార్యదర్శి శ్రీపతిరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాబర్ సలీం పాషా మాట్లాడుతూ 43 సంవత్సరాలుగా రామగుండం ఎన్టిపిసి ప్రాంతంలో ఒక రక్షణ కవచంలా నిలిచారని అన్నారు. ఈ ప్రాంతం ఒకప్పుడు చెట్లు తుప్పలు కాలులతో నిండి ఉండేదని, ఎన్టిపిసి యాజమాన్యాన్ని ఒప్పించి అనేక కార్యక్రమాల ద్వారా అభివృద్ధి చేపట్టానని అన్నారు. గోదావరిఖని ఎఫ్ సీ ఐ రామగుండం గుండాల నుంచి ఈ ప్రాంత వ్యాపారాలను కాపాడుకున్నానని అన్నారు. రామగుండం ఎన్టిపిసి లో ఏన్నడు ఐఎన్టీయూసీ ఓడిపోలేదని, సొంత కార్యకర్తలు నాయకులు ఓడిస్తేనే ఓడిపోయామని అన్నారు. ప్రస్తుత బిఎంఎస్ కు ఇక్కడ ఎలాంటి బలం లేదని అన్నారు. ఐ ఎన్ టి యు సి ప్రతినిధిగా పవర్ గ్రిడ్ ఇతర సంస్థల్లో ముఖ్య భూమిక ఐ ఎన్ టి యు సి పోషిస్తున్నదని అన్నారు. బాబర్ సలీం పాషా జన్మదిన వేడుకల సందర్భంగా పలువురు గజమాలలతో సత్కరించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలను కవిత రెడ్డి మాట్లాడుతూ ఐఎన్టీయూసి బలం వల్లనే తాను కార్పొరేటర్ గా విజయం సాధించాన ని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మిక సంఘాల నాయకులు మహిళ నాయకురాళ్లు హెచ్ఆర్ అధికారులు పాల్గొన్నారు.










## కాలువలో తుంగ, నాచును తొలగించే పనులు ప్రారంభం



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )ఫిబ్రవరి 20:

బొమ్మకూరు రిజర్వాయర్ నుండి మెయిన్ కెనాల్ ద్వారా మండలంలోని పలు గ్రామాలకు సాగు నీరు అందించే కాలువలో పేరుకపోయిన తుంగ, నాచును హిటాచీ ఎక్స్కవేటర్ తో తొలగించే పనులను జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబుతో పాటు కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి. గాదె మహేందర్ రెడ్డి, నామాల బుచ్చయ్య, ఎంబితండ సర్పంచ్ గుగులోతు రామ్ చందర్, కె.బాల్రెడ్డి, ప్రకాష్ రెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## 'రైతు రిజిస్ట్రీ' తప్పనిసరిగా చేసుకోవాలి

- కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )ఫిబ్రవరి 20:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ పథకాలు ప్రతి రైతుకు అందాలంటే 'రైతు రిజిస్ట్రీ' తప్పనిసరి అని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పేర్కొన్నారు. మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో కొనసాగ తున్న 'రైతు రిజిస్ట్రీ' ప్రక్రియను ఆయన శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో కలెక్టర్ స్వయంగారైతు రిజిస్ట్రీ ప్రక్రియను పరిశీలించి, ఒక రైతుకు సంబంధించిన వివరాలను స్వయంగా నమోదు చేసి చూశారు.నమోదు ప్రక్రియలో వ్యవసాయ శాఖ సిబ్బంది ఎదుర్కొంటున్న సాంకేతిక అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ రైతులనుద్దేశించి మాట్లాడుతూ రైతు రిజిస్ట్రీతో రైతులకు బహుళ ప్రయోజనాలు చేకురుతాయని, ప్రతి రైతు తప్ప నిసరిగా తమ వివరాలను సక్రమంగా నమోదు చేయించుకోవాలని సూచించారు. రైతు రిజిస్ట్రీతో రైతులకు సంబంధించిన పూర్తి సమాచారం డిజిటలైజ్ అవుతుందని, దీనివల్ల భవిష్యత్తులో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే వివిధ వ్యవసాయరంగపథకాలకు రైతులు అర్హత సాధిస్తారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అంబికా సోని, మండల వ్యవసాయాధికారి కరుణాకర్, ఎఈవోలు కీర్తి, స్నేహతో పాటు రైతులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాబర్ సలీం పాషా జన్మదినోత్సవం సందర్భంగా సాయి సేవా సమితిలో అన్నదానం



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఐఎన్టీయూసీ జాతీయ నాయకులు బాబర్ సలీం పాషా జన్మదినోత్సవ సందర్భంగా శుక్రవారం ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లోని సాయి సేవ సమితి పేద పిల్లల పాఠశాలలో ఐఎన్టీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంధినేని గోపాలరావు అన్నదానం నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులతో పాటు లయన్ రమణా రావు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ నిమ్మ నాయక్



ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 20(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని లంబడి తండా గ్రామంలో శుక్రవారం ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ నిమ్మా నాయక్ ఈ పశు వైద్య శిబిరాన్ని పశు గణాభివృద్ధి సంస్థ మరియు పశువర్ధక శాఖ సంయుక్తంగా పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగులో నిమ్మా నాయక్ ఉపసర్పంచ్ లింగేశ్ నాయక్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సూపర్వైజర్ రాఘవులు వార్డు సభ్యులు బి రమేష్ ఓజమ్మ చెవి శంకరమ్మ డోరాజిన్ బస్సు వైద్య శాఖ సిబ్బంది మునిందర్ వీఎల్ఓ ఆగ్నేష్ జేఈవో నాగరాజు ఎస్ ఓ గోపాలమిత్ర శ్రీనివాస్ శ్రీపతి మహేష్ పూజలు తోపాటు రైతులు పాల్గొన్నారు

# కడియం శ్రీహరి వెన్నుపోటుకు మారుపేరు

- ఊసరవెల్లి రంగులు మార్చినట్లుగా పార్టీలు మారుస్తారు
- తెలంగాణ ప్రజలే కేసీఆర్‌కు జాతిపిత గౌరవం ఇచ్చారు
- బిఆర్ఎస్ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 20 అక్షరం న్యూస్

మాజీ సీఎం తెలంగాణ జాతిపిత కెసిఆర్ పై ఎమ్మెల్యే కడియం శ్రీహరి చేసిన తీవ్ర విమర్శలకు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఘాటుగా స్పందించారు ఈ సందర్భంగా ఆయన ఒక ప్రెస్ నోట్ విడుదల చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో పదవులు అనుభవించి, తర్వాత పార్టీలు మారుతూ ఇప్పుడు కేసీఆర్ తెలంగాణకు ఎలా జాతిపిత అయ్యారని ప్రశ్నించడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిందెవరు అని ఎవరినైనా అడిగితే కేసీఆర్ పేరే చెబుతారని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చింది నువ్వే కాదా అని కడియం శ్రీహరిని ప్రశ్నించారు. ఉద్యమంతో ప్రత్యక్ష సంబంధం లేకపోయినా కేసీఆర్ పిలిచి ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చారని, రాజ్యసభ సీటు కూడా ఇచ్చారని గుర్తు చేశారు. కడియం శ్రీహరి వెన్నుపోటుకు మారుపేరని విమర్శించారు. గతంలో ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచి చంద్రబాబు నాయుడు వైపు చేరి పదేళ్లు మంత్రి పదవులు అనుభవించారని, అనంతరం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరి ఎంపీ, ఎమ్మెల్సీ, డిప్యూటీ సీఎం పదవులు పొందారని, చివరకు మళ్లీ కేసీఆర్‌కు వెన్నుపోటు పొడిచి రేవంత్ రెడ్డి పక్కన చేరి తన కూతురును ఎంపీగా చేశారని ఆరోపించారు. రాజకీయ అధికారం కోసం ఎన్ని పార్టీలైనా మారుతారని ఎద్దేవా చేశారు. వెన్నుపోటు పొడవడం, పార్టీలు మారడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్యలా మారిందని విమర్శించారు. ఊసరవెల్లి రంగులు మార్చినట్లుగా పార్టీలు మారుస్తారని, ఇతన్ని చూసి ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతుందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కడియం శ్రీహరికి సిగ్గు ఉంటే బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ ఇచ్చిన బీ-ఫామ్‌పై గెలిచిన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ అభివృద్ధిలో కేసీఆర్ పాత్రను ఎట్టి పరిస్థితుల్లోనూ విస్మరించరాదని అన్నారు. తెలంగాణ ప్రజలే కేసీఆర్‌కు జాతిపిత గౌరవం ఇచ్చారని పేర్కొన్నారు. మాది సామంతుల జాతి కాదని, స్వతంత్రుల జాతి, గిరి గీసి కొట్లాడే కెసిఆర్ జాతి అని, ప్రస్తుతం తెలంగాణలో రెండు జాతులు ఉన్నాయని, ఒకటి తెలంగాణ వాదుల జాతీ, రెండవది తెలంగాణ ద్రోహుల పార్టీ అని అన్నారు కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కడియం శ్రీహరి బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు

## లక్ష్మీపురం కమ్యూనిటీ హాల్లో ఎన్టిపిసి ఉచిత వైద్య శిబిరం



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 21 వ డివిజన్ లక్ష్మీపురం,ఎలకలపల్లి గేట్ లో ఎన్టీ? టి పి సి ఎస్ ఆర్ సి డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించ్చరు. ఈ కార్యక్రమానికి డివిజన్ కార్పొరేటర్ కందుల సతీష్ స్వరూప ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లక్ష్మీపురం కమ్యూనిటీ హాల్ అప్పర్ ప్రైమరీ స్కూల్. ప్రాంతంలో జనరల్ వ్యాధులపై బిపి షుగర్ వివిధ రకాల వ్యాధులపై మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది వారికి అవసరమైన మందులు గర్భిణీ స్త్రీలకి నెలసరిపడు పోషక విలువ గల మెడిసిన్ కూడా ఇవ్వడంతో పాటు సంబంధించిన మాబ్స్ డాక్టర్స్ విజయ్ మరియు శృతి, ల్యాబ్ టెక్నీషియన్ మహమ్మద్ అన్వర్ వారి సిబ్బంది ఎం శారద స్టాప్ నర్స్ బి సింధు ఫార్మా ఫెర్మసిస్ట్ తో వచ్చిన ప్రజలను పరీక్షించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో డివిజన్ ప్రజలు మరియు మహిళలు వృద్ధులు పాల్గొన్నారు

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కుటుంబ సభ్యులు



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గారు శుక్రవారం కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజల శ్రేయస్సు, శాంతి, సౌభాగ్యాల కోసం ప్రార్థనలు చేశారు.దర్శనం అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గారికి వేదాశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలు అందజేశారు.

## కలెక్టర్ కోయ శ్రీహర్ష కలిసిన పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య



పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 20 అక్షరం న్యూస్

పట్టణ అభివృద్ధికి సహకరించి మెరుగైన సదుపాయాలు కల్పించాలని పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య అన్నారు పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన నూగిళ్ల మల్లయ్య మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మరియు అదనపు కలెక్టర్ అరుణ శ్రీ , డి.వేణు, మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి శాలువాతో సత్కరించారు. జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష నూతనంగా ఎన్నికైన చైర్మన్ నూగిళ్ల మల్లయ్య కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ నూగిళ్ల మల్లయ్య కలెక్టర్ ని పెద్దపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష పెద్దపల్లి మున్సిపాలిటీని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ సతీష్, టి పి ఎస్ వినయ్, అకౌంటెంట్ నాగవేణి తదితరులు పాల్గొన్నారు.

## తీవ్రమైన కడుపు నొప్పితో ఆసుపత్రికి వచ్చిన మహిళకు విజయవంతమైన లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్స

- వైద్య బృందాన్ని అభినందించిన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్



పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 20 అక్షరం న్యూస్;

డిసిహెచ్ఎస్ కార్యాలయం, పెద్దపల్లి పట్టణానికి చెందిన 33 సంవత్సరాల మహిళ తీవ్రమైన కడుపు నొప్పితో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి ఇటీవల చేరారు. ఆమెను గైనకాలజిస్ట్ డాక్టర్ రవళిక పరీక్షించగా, ఎడమ వైపు అండాశయంలో డెర్మాయిడ్ సిస్టు (ణవతీఎశీఱఎ జవర్) ఉన్నట్లు నిర్ధారణ అయింది.ఈ నేపథ్యంలో వెంటనే లాప్రోస్కోప్ సర్జన్ డాక్టర్ అమర సింహా రెడ్డి ఆధ్వర్యంలో అధునాతన లాప్రోస్కోపిక్ పద్ధతిలో అత్యవసర శస్త్ర చికిత్స నిర్వహించి, సిస్టును విజయవంతంగా తొలగించారు. ఈ శస్త్ర చికిత్సలో డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ రవళిక, డాక్టర్ స్వాతి సభ్యులుగా ఉన్న వైద్య బృందం పాల్గొంది.ఈ విజయవంతమైన శస్త్ర చికిత్సను నిర్వహించిన వైద్య బృందాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు.అదేవిధంగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు అందుబాటులో ఉన్న నవజాత శిశు కేంద్రం సేవలు, 2డీ ఎకో సేవలు, ఆధునిక లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలు, యూరాలజీ సేవలు, రూట్ కెనాల్ చికిత్సలు, కంటి శస్త్ర చికిత్సలు, ఫిజియోథెరపీ, ప్రసూతి సేవలు, హిస్టరెక్టమీ, ఆర్థోపెడిక్ సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ సేవలకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనప్పటికీ నేరుగా సూపరింటెండెంట్‌ను సంప్రదించవచ్చని డాక్టర్ కె. శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## శ్రీకాళహస్తిని దర్శించుకున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కుటుంబ సభ్యుల దర్శనం



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఫిబ్రవరి 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

: ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన శ్రీకాళహస్తిలోని శ్రీకాళహస్తీశ్వర స్వామివారిని శుక్రవారం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు.అనంతరం ఆలయ అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనాలు చేశారు. కుటుంబ సభ్యులు రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.

## దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలి

- పెద్దపల్లి ఎంఈవో సురేందర్‌కుమార్



పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 20 అక్షరం న్యూస్

దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని పెద్దపల్లి ఎంఈవో సురేందర్‌కుమార్ సూచించారు. రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొని ప్రతిభ చాటిన దివ్యాంగ విద్యార్థులను ఆయన మండల కేంద్రంలోని మండల విద్యావనరుల కేంద్రంలో సంబంధిత దివ్యాంగులైన క్రీడాకారులను శుక్రవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 17న హైదరాబాద్ లో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి దివ్యాంగుల క్రీడల పోటీలు జరిగాయని, క్రీడల్లో పెద్దపల్లి మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన దివ్యాంగ విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభను కనబరచి బహుమతులు, ప్రశాంసా పత్రాలు అందుకున్నారని అన్నారు. పెద్దపల్లి మండల ప్రతిష్టను పెంచినందుకు విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు, దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దబొంకూరు హైస్కూల్ హెచ్ఎం రామగిరి సుదర్శన్, పెద్దపల్లి క్లస్టర్ సీఆర్‌పీ బాలసాని వెంకటేశం గౌడ్, ఐఈఆర్‌పీలు డీ సంధ్యారాణి, ఎన్.రజిని తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## 24న జాబ్ మేళా నిర్వహణ

- ...జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్




పెద్దపల్లి ప్రతినిధి , ఫిబ్రవరి -20 అక్షరం న్యూస్;

జిల్లాలోని నిరుద్యోగ యువతీ ,యువకులకు సాక్సెస్ ప్రాజెక్టు ఎల్.ఎల్.పి కంపెనీలో ఉద్యోగాలు కల్పించుటకు ఫిబ్రవరి 24 మంగళవారం రోజున జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.సాక్సెస్ ప్రాజెక్టు ఎల్.ఎల్.పి కంపెనీలో మొత్తం 51 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ 50, మార్కెటింగ్ మేనేజర్ 1 పోస్ట్ లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలకు 10వ తరగతి ఇంటర్మీడియట్, డిగ్రీ ,ఎంబిఏ, మార్కెటింగ్ మేనేజర్ ఉద్యోగాలకు ఇంటర్ డిగ్రీ విద్య అర్హతలు కలిగిన వారు అర్హులని, వయస్సు 18 నుంచి 36 మధ్యలో ఉండాలని అన్నారు.ఆసక్తి ఉన్నవారు ఫిబ్రవరి 24న ఉదయం 11 గంటల కు సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో రూమ్ నెంబర్ 233 నూతన కలెక్టర్ భవన సముదాయంలో, పెద్దకాల్వల పెద్దపల్లి మొదటి అంతస్థులో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 8985336947, 8121262441 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సిపిఐలో చేరిన నారాయణరావుపేట ఎస్సీ కాలనీ సర్పంచ్ సరస్వతి

- కండువా కప్పి ఆహ్వానించిన కూనంనేని.



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఫిబ్రవరి 20 / అక్షరం న్యూస్ – : పాల్వంచ మండల పరిధిలోని నారాయణరావుపేట ఎస్సీ కాలనీ నర్పంచ్ బండా సరస్వతి సిపిఐ పార్టీలో చేరారు. ఆమెకు ఎంఎల్ కూనంనేని సాంబశివరావు శుక్రవారం ఎర్రకండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఇండిపెంటెంట్ అభ్యర్ధిగా మొన్నటి గ్రామపంచాయితీ ఎన్నికల్లో 178 ఓట్ల మెజార్టీతో నర్పంచ్గా గెలిచిన సరస్వతి ఎంఎల్ కూనంనేని సాంబశివరావు సారధ్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితురాలై సిపిఐ చేరినట్లు తెలిపారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న గ్రామ పంచాయితీ సమగ్రాభివృద్ధి సాధించాలంటే అది సిపిఐతోనే సాధ్యమని ఆమె అన్నారు. అనంతరం ఎంఎల్ఎ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీలో చేరిన సర్పంచ్ సరస్వతి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటు పడాలని, పంచాయితీలో ఉన్న ప్రతీ సమస్యను గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేయాలని, ప్రజలతో మమేకమై ముందుకు సాగాలని సూచించారు. పాల్వంచ మండల సిపిఐ అనుబంధ రైతు సంఘం అధ్యక్షులు కొంగర అప్పారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరికలో సిపిఐ నాయకులు వాసిరెడ్డి మురళీ, చలిగంటి శ్రీనివాస్, బొర్రా కేశవులు, రాంబాబు తదితరులున్నారు.ల

# వైకుంఠధామ రతాన్ని గ్రామానికి ఇచ్చిన లక్ష్మి



ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 20(అక్షరం న్యూస్ )

ఓదెల మండలంలోని గుంపుల గ్రామానికి చెందిన సోత్కూరి. చిన్న ఓదెలు సంవత్సరం క్రితం మృతి చెందగా మృతుడు ఓదెల జ్ఞాపకార్థం మృతుడి కుటుంబ సభ్యులు మరియు భార్య లక్ష్మి కుమారుడు భాస్కర్ శ్యామల వైకుంఠం రతాన్ని దాదాపు 6 లక్షల వ్యయంతో తన సొంత ఖర్చుతో తయారు చేయించి శుక్రవారం గ్రామ సర్పంచ్ ఉరగొండ సమ్మక్క వినయ్ చేతుల మీదుగా గ్రామపంచాయతీకి అందించారు ఈ సందర్భంగా సర్పంచ్ సమ్మక్క వినయ్ మాట్లాడుతూ గ్రామంలో అంత్యక్రియలు చేయడానికి చాలా దూరం వెళ్ళవలసి రావడంతో చాలామంది ఇబ్బంది పడుతున్న సందర్భాన్ని చూసి ఆ కుటుంబం గ్రామానికి వైకుంఠ రథాన్ని అందించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు అన్నారు వైకుంఠ రథం దాత కుటుంబం పేరు స్థిరస్థాయిగా ఉంటుందని ఇలాంటి మంచి ఆలోచన అర్చనందుకు మృతుడి భార్య కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు అనంతరం భార్య లక్ష్మి కి శాలువాతో సన్మానం చేసి అభినందించారు ఈ వైకుంఠ వ్రతం ఖర్చు దాదాపు 6, లక్షలు ఉంటుందని అది తన సొంత ఖర్చుతో గ్రామానికి అందించినందుకు సంతోషమని ఆనందం వ్యక్తం చేశారు

# విద్యార్థి పుట్టినరోజు సందర్భంగా పరీక్ష ప్యాడ్లు వితరణ




ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 20(అక్షరం న్యూస్)

ఓదెల మండలం లోని పోత్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు అదే పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి అయిన సిరిశెట్టి శ్రీ చరణ్ పుట్టినరోజు సందర్భంగా పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు దాదాపు 41 మందికి ప్యాడ్లు పెన్సిల్లు అందించి ఆదర్శంగా నిలిచారు ఇలాంటి చక్కటి ఆలోచన వచ్చి విద్యార్థులకు ఇలాంటి నిర్వహించినందుకు ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భద్రయ్య రామకృష్ణ శ్రీనివాస్ అమృత కిషోర్ రవీందర్ రఘుపతి రవి హరికృష్ణ సంజీవ్ పాల్గొన్నారు

# ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు

- ... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి-20 అక్షరం న్యూస్;

విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.విద్యాశాఖ ఆధ్వర్యంలో సి.డబ్ల్యూ.ఎస్.ఎన్ విద్యార్థుల కోసం నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లా విద్యార్థులను శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి మాట్లాడుతూ, ఫిబ్రవరి 17న హైదరాబాద్ లోని దోమలగూడ లో ప్రభుత్వ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో సి.డబ్ల్యూ.ఎస్.ఎన్ (జబోాచీ) విద్యార్థుల కోసం నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో పెద్దపెల్లి జిల్లాకు చెందిన 20 మంది సి.డబ్ల్యూ.ఎస్.ఎన్ విద్యార్థులు వివిధ క్రీడా విభాగాల్లో పాల్గొని ప్రతిభ కనబరిచారని అన్నారు.జూలపల్లి మండలానికి చెందిన బడుగు సందీప్ జిగ్ జాగ్ వాకింగ్ లో 1వ బహుమతి , కమాన్ పూర్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందినఎడునూరి పౌర్ణమి చెస్ పోటీలో 1వ బహుమతి, రొంపికుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కటకం శ్రీరామ్ చరణ్ పరుగుపందెంలో 1వ బహుమతి, మ్యూజికల్ చైర్ లో 2వ బహుమతి, జిగ్‌జాగ్ వాకింగ్ లో 2వ బహుమతి సాధించారు.విజేతలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష , జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి శారద ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి జి.శారద, ఐఈ కోఆర్డినేటర్ జి. కవిత సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆసక్తి గల యువతకు అగ్ని వీర్

# పరీక్షల కోసం 90 రోజులో ఉచిత శిక్షణ

- ..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ఫిబ్రవరి 23 లోపు ఆసక్తి గల యువత దరఖాస్తు చేసుకోవాలి



పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 20 అక్షరం న్యూస్;

జిల్లాలో ఆసక్తి గల యువతకు అగ్ని యూపిహెచ్ఎస్ పరీక్షల సన్నద్ధం అయ్యేందుకు వీలుగా 90 రోజుల పాటు శారీరక ,లిఖిత పరీక్షల కోసం ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని యువతకు సైన్యంలో చేరే అర్హత సాధించేందుకు "అగ్నివీర్ యూపీహెచ్ఎస్ శిక్షణ పథకం -- 2026" కార్యక్రమ ద్వారా అగ్నివీర్ అభ్యర్థులకు పూర్తి స్థాయి శారీరక లిఖిత పరీక్షల శిక్షణ అందిస్తున్నామని, ఈ శిక్షణలో ఫిజికల్ ట్రైనింగ్, మెడికల్ పరీక్షల అవగాహన, రాత పరీక్ష కోచింగ్, గ్రౌండ్ ప్రాక్టీస్, యూనిఫామ్, స్టడీ మెటీరియల్ వంటి సౌకర్యాలు కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు.ఆసక్తిగల యువత ఫిబ్రవరి 23 లోపు తమ పేర్లు ఉచిత శిక్షణ కోసం రిజిస్టర్ చేసుకోవాలని, ఫిబ్రవరి 25న దరఖాస్తు చేసుకున్న వారికి మెడికల్ పరీక్షల నిర్వహించి శిక్షణ కొరకు అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని ఒకటి నుంచి మే 31 వరకు శిక్షణ నిర్వహిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా పురుష అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని దరఖాస్తు చేసుకునే వారు తప్పనిసరిగా 10వ తరగతి ఉత్తీర్ణత సాధించాలని వీరి వయస్సు 17.5 నుండి 22 మధ్యలో ఉండాలని అన్నారు.శిక్షణ సమయంలో అభ్యర్థులకు భోజనం, శిక్షణ తరగతులు, గ్రౌండ్ ప్రాక్టీస్, స్టడీ మెటీరియల్ అందించబడుతుంది. ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత తేదీలలో రుద్రమదేవి స్టేడియం, సెంటెనరీ కాలనీ, రామగిరి నందు ఉదయం 6:00 గంటల నుండి 8:00 గంటల వరకు హాజరై రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు తమ వెంట ఆధార్ కార్డు, పదవ తరగతి మెమో, రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు తీసుకొని రావాలని మరిన్ని వివరాలకు 9573688952, 9949725997, 8106807784 నెంబర్లను సంప్రదించగలరని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## భర్త వేధింపులు భరించలేక గృహిణీ

# పురుగుల మందు తాగి ఆత్మహత్య



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), ఫిబ్రవరి 20:

భర్త వేధింపులు భరించలేక గృహిణీ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం కుర్చపల్లి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. చిక్కుడు లత(35) వ్యవసాయ బావి వద్ద ఉదయం పొగాకు చేనుకు కొట్టడానికి తెచ్చిన మోనోక్రోటోపస్ పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో పడి ఉండగా, జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. స్టేషన్ఘన్పూర్ మండలం ఇప్పగూడెం గ్రామానికి చెందిన నీరటి వెంకటయ్య కూతురు లతకు మండలంలోని కుర్చపల్లి గ్రామానికి చెందిన చిక్కుడు వెంకటయ్య-ఎల్లమ్మ దంపతుల కుమారుడు చిక్కుడు యాదగితో 14 పంవత్సరాల క్రితం 25 ఏ ప్రిల్ 2012లో వివాహం జరిగింది. వివాహ సమయంలో యాదగిరి తల్లిదండ్రులు రూ.5 లక్షల నగదుతో పాటు పది తులాల బరిగారం ఇవ్వాలని డిమాండ్ చేయగా, పెల్లి సమయంలో రూ.3 లక్షల నగదు, నాలుగు తులాల బంగారం ముట్టజెప్పారు. పెల్లి సమయంలో ఒప్పుకున్న మిగతా డబ్బులతో పాటు బంగారంను పుట్టింటి నుండి తీసుకరావాలని భర్త. అత్త, మామలు తరచూ లతను వేదించే వాం. బంగారం లేకుంటే ఇప్పగూడెంలో ఉన్న వ్యవసాయ భూమిని తనకు రాసివ్వాలని యాదగిరి భార్య లతతో పాటు అత్త, మామలను వేధించే వాడు. వేధింపులకు గురి చేస్తున్న విషయంను పెద్ద మనుష్యుల దృష్టికి తీస కెల్లి పంచాయతీ చేసి పలు మార్లు యాదగిరి, అతని తల్లిదండ్రులకు సర్ది చెప్పినప్పటికీ వారు తమ పద్ధతిని మార్చుకోకుండ వరకట్న వేధింపులకు గురిచేస్తునే ఉండేవారు. వరకట్నంతో పాటు బంగారం తీసుకరావాలని లతను తరచు శారీరకంగా, మానసికంగా చిత్ర హింసలకు గురి చేసేవారు. దీంతో అటు తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేసి కట్నం డబ్బులు తీస కరాలేక, ఇటు భర్తతో పాటు అత్తమామల వేధింపులు, చిత్రహింసలు భరించలేక లత వ్యవసాయ బావి వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలికి 12 సంవత్సరాల కుమారుడు వర్షిత్. 10 సంవత్సరాల కూతురు హాసిని ఉన్నారు. తన కూతురు లతను శారీరకంగా, మానసికంగా చిత్రహింసలకు గురిచేసిన ఆమె భర్త చిక్కుడు యాదగిరి, అత మామలు చిక్కుడు వెంకటయ్య, ఎల్లమ్మ, మరిది చిక్కుడు అశోక్పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ మృతురాలి తండ్రినీరటి వెంకటయ్య పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి.నరేష్ తెలిపారు.

## మద్యం మత్తులో బాత్రూంకు వెళ్లి కాలు జారిపడి వ్యక్తి మృతి



ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 20(అక్షరం న్యూస్)

పో త్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోగల కొలనూరు గ్రామానికి చెందిన గొర్రె అనిల్ మద్యం మత్తులో అర్ధరాత్రి బాత్ రూమ్ కని పెల్లి కాలుజారి కిందపడి మృతి చెందినట్లు ఎస్సై దికొండ రమేష్ తెలిపారు

ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం

కొలనూరు గ్రామానికి చెందిన యాదవ కులానికి చెందిన గొర్రె అనిల్ వయసు 30 సంవత్సరాలు ఇతనికి పెళ్లి జరగడం లేదని మద్యానికి అలవాటు పడి విపరీతంగా మద్యం చేయిస్తూ రావడంతో 19 .02.. 2026 రోజున తన తండ్రి మందలించడంతో రాత్రి సమయంలో ఎలాంటి భోజనం చేయకుండా పడుకొని దాదాపు 11:30 సమయంలో బాత్రూం కని వెళ్లి పాలు జారీ కింద పడిపోవడం గమనించిన కుటుంబ సభ్యులు అతన్ని పరిశీలించగా అప్పటికే మృతి చెంది ఉన్నాడని తెలపడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దికొండ రమేష్ తెలిపారు

# యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

కరీంనగర్/ చిగురుమామిడి ఫిబ్రవరి 20(అక్షరం న్యూస్) చిగురు మామిడి మండలంలోని రామంచ మోయ తుమ్మెద వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా సాగుతోంది. సంబంధిత ప్రభుత్వ విభాగాలు నిఘా పెట్టకపోవడంతోనే కొందరు ఇసుక వ్యాపారులు,ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా ఇసుక దందాను కొనసాగిస్తున్నారు.గత రెండు రోజులుగా రామంచ మోయ తుమ్మెద వాగు నుండి ఇందుర్తి మీదుగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలానికి , మరియు ఇతర ప్రాంతాలకు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారు. కొంతమంది ఇసుక





ఇష్టారాజ్యంగా ఇసుక తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అక్రమ ఇసుక రవాణా పై అధికారులు పట్టించుకోక పోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.మండల తహసిల్దార్ రమేష్ ను చరవాణి ద్వారా వివరణ కోరగా చిగురుమామిడి మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్లకు గాను, మరియు ఇతర వాటి కొరకై ఇసుకకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని వారు తెలిపారు.

# “పేద విద్యార్థులు చదువుకునే కళాశాలలో మెరుగైన విద్యా బోధన చేయాలి

- **ఎమ్మెల్యే కూనంనేని.**

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఫిబ్రవరి 20 / అక్షరం న్యూస్ - :

పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ కళాశాలల్లో మెరుగైన విద్యాబోధన కొనసాగించాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు.కొత్తగూడెంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేసిన సరస్వతి మాత విగ్రహాన్ని శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చదువుకునే పేద విద్యార్థులకు వారికి అర్థమయ్యే పద్ధతిలో లెక్చరర్లు ముందుగానే సిద్ధమై బోధించాలన్నారు. మంచి చదువు ఉంటేనే సమాజంలో గౌరవం, గుర్తింపుతో పాటు విదేశాల్లో చదువుకునే అవకాశం ఉంటుందన్నారు. అందుకే ప్రతి విద్యార్థి కష్టపడి





చదువుకోవాలని ఎమ్మెల్యే కూనంనేని పిలుపునిచ్చారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కత్తి రమేష్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా అధికారి హెచ్.వెంకటేశ్వరరావు, సరస్వతి విగ్రహ దాత సరంజన్ కుమార్ అగ్రవాల్, బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.సీతారాం, కళాశాలలోని అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను, పూర్వ విద్యార్థులను, విగ్రహ ఏర్పాటుకు సహకరించి, ఆర్థిక సాయం అందించిన వారిని ఘనంగా సన్మానించారు.



కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జూనియర్ కాలేజీ అభివృద్ధి కోసం ప్రభుత్వంతో మాట్లాడి రూ.3.86 కోట్లు మంజూరు చేయించడం జరిగిందన్నారు. గతంలో కూడా కళాశాల నూతన భవన సముదాయం కోసం రూ.కోటి రూపాయలు, బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ విభాగం నుంచి రూ.58 లక్షలు మంజూరు చేయించానన్నారు.ఇక్కడ కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, విద్యానగర్ పంచాయతీ సర్పంచ్ శాంతి ప్రియ, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు సంఘం వెంకట పుల్లయ్య, ఇంటర్మీడియట్ జిల్లా నోడల్

## గ్రామీణ స్థాయి నుంచే అంతర్జాతీయ

# ఛాంపియన్‌లుగా తయారు చేయడమే ప్రభుత్వం లక్ష్యం






- **వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య**

జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఫిబ్రవరి 20:

హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో 2వ ఎడిషన్ చీఫ్ మినిస్టర్ కప్--రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలను స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచే క్రీడా ప్రతిభను వెలికితీసి, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించే విధంగా క్రీడాకారులను తయారు చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. 2036 ఒలింపిక్స్‌లో భారత్‌కు పతకాలు సాధించే దిశగా ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేసినట్లు తెలిపారు. అథ్లెటిక్స్ విభాగాన్ని హనుమకొండకు కేటాయించినందుకు ముఖ్యమంత్రికి ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు. క్రీడలకు ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యం ఇస్తోందని, విద్యతోపాటు క్రీడలు కూడా అవసరమన్నారు. ఆటల్లో గెలుపు--ఓటములు సహజమని, ఆటల్లో పాల్గొనడమే ఒక విజయం అనే భావనతో ముందుకు సాగాలని సూచించారు. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం పెరుగుతుందని, మెంటల్ ఫిట్నెస్, ఫిజికల్ ఫిట్నెస్ రెండూ అత్యంత ముఖ్యమని చెప్పారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి క్రీడలు కీలకమని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను యువత సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎమ్మెల్యే కృషితో సింథటిక్ ట్రాక్, బాక్సింగ్ స్టేడియం వంటి సదుపాయాలు పూర్తయ్యాయని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని క్రీడా మౌలిక వసతులు కల్పించేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా అధికారి అశోక్, జనరల్ సెక్రటరీ సారంగపాణి, వైస్ ప్రెసిడెంట్ రమేష్ రెడ్డి, సెక్రెటరీ ప్రతాప్, పిఈటి అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, ఏసీపీ నరసింహారావు, ఇతర క్రీడా అధికారులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాదుల ప్రాజెక్ట్‌ను పట్టించుకోరా?.. కనీసం రూ.2 వేల కోట్లు ఖర్చుపెట్టలేరా..?



బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు అన్నివిధాలా అండగా నిలిస్తే కాంగ్రెస్ సర్కార్ మాత్రం ఏమీ పట్టనట్టుగా ఉంటోందని ఎమ్మెల్యే హరీశ్ రావు (ఖుతీఅంప్ర ఞుశీ) అన్నారు. తమ హయాంలో దేవాదుల ప్రాజెక్టు మీద రూ.7,300 కోట్లు ఖర్చు పెట్టి 80 శాతం పనులు పూర్తి చేశామని పేర్కొన్న ఆయన రేవంత్ ప్రభుత్వం కనీసం రూ.2 వేల కోట్లు కూడా ఖర్చు చేసేందుకు సిద్ధంగా లేదని మండిపడ్డారు.‘కేసీఆర్ పాలనలో మేము దేవాదుల ప్రాజెక్టుకు ప్రాధాన్యమిచ్చాం. రూ.7.300 కోట్ల ఖర్చుతో 47 వేలు ఉన్న ఆయకట్టును, 3 లక్షల 17 వేల ఎకరాలకు పెంచాం. మరో 33 వేల ఎకరాలు ఈ ప్రాజెక్టుకు అవసరమవ్వగా.. 30 వేల ఎకరాలు భూసేకరణ కూడా పూర్తి చేశాం. ఇంకొక 3వేల ఎకరాలు భూసేకరణ చేయాల్సి ఉంది. దాదాపు రూ.1,000 నుండి రూ.2,000 కోట్లు ఖర్చు పెడితే ఇంకో 2,40,000 ఎకరాల ఆయకట్టు సృష్టించవచ్చు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండున్నర ఏండ్లలో కనీసం రూ.100 కోట్లు కూడా ఖర్చు చేయలేదు’ అని కాంగ్రెస్‌పై హరీష్ రావు విరుచుకుపడ్డారు.

## రైతుబంధు నాట్లు వేసేటప్పుడు ఇస్తారా?.. కోతలు జరిగేటప్పుడు ఇస్తారా?




రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్రంగా విమర్శించారు. నాట్ల సమయంలో ఇవ్వాల్సిన ‘రైతు బంధు’ నిధులను ఇంకా విడుదల చేయకపోవడంపై ఆయన మండిపడ్డారు. శుక్రవారం ఆయన రైతు బంధు ఎప్పుడిస్తారు? అని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు.‘మున్సిపల్ ఎన్నికల కోడ్ అయిపోగానే 17వ తేదీన రైతుబంధు ఇస్తా అన్నాడు, 20వ తేదీ వచ్చింది. అయినా ఇంకా రైతుబంధు రాలేదు. రైతుబంధు నాట్లు వేసేటప్పుడు ఇస్తారా?.. కోతలు జరిగేటప్పుడు ఇస్తారా?’ అని రేవంత్‌ను హరీశ్ సూటిగా ప్రశ్నించారు. ‘ఇప్పటికే రెండు పంటలకు రైతు బంధు వేయలేదు, ఈ సారి అయినా వేస్తారా లేదా? బడా కాంట్రాక్టర్ల దగ్గర కమిషన్ల కోసం రూ.20వేల కోట్ల బకాయిలు చెల్లించావు కానీ రైతులకు రైతుబంధు వేయడానికి డబ్బులు లేవా?’ అని కాంగ్రెస్ సర్కార్ దాటవేత ధోరణిపై హరీష్ రావు ధ్వజమెత్తారు.

## కనుల పండువగా వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణోత్సవం



నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం, గ్రామ పంచాయతీ సర్పంచ్ శేషరాజు సంధ్య శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ విశ్వనాధుల రాణి రమేశ్ ప్రత్యేక పూజల్లో పాల్గొని మొక్కుబడులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నందికొండ రామేశ్వరి మట్టారెడ్డి, ఏజీపీ ఉన్నం చిన్నవీరయ్య, తుమ్మడం గ్రామ పంచాయతీ సర్పంచ్ బుర్రి వెంకన్న, తుడుమిళ్ల రాములు, విశ్వనాధుల బ్రహ్మాచారి, బొల్లం బాలయ్య, మెరుగు మధు, మంగినపల్లి వెంకటయ్య, అనుముల నరసింహా చారి, జ్ఞానేశ్వరాచారి పాల్గొన్నారు.



# అసలు జుట్టు ఎందుకు రాలుతుంది ఏయే ఆహారాలను తీసుకోవాలి



జుట్టు ఎక్కువగా ప్రోటీన్ తో తయారవుతుంది. జుట్టు పెరుగుదల చక్కగా ఉండాలన్నా, జుట్టు బలంగా, ఆరోగ్యంగా ఉండాలన్నా పోషకాహారాన్ని తీసుకోవడం చాలా అవసరం. శరీరంలో అవసరమైన పోషకాల స్థాయిలు తగ్గినప్పుడు శరీరం ఇతర ముఖ్యమైన అవయవాలకు పోషకాలను అందిస్తుంది. ఫలితంగా జుట్టు పెరుగుదల మందగిస్తుంది. జుట్టు రాలడం ఎక్కువవుతుంది. జుట్టు కుదళ్లు బలహీనంగా తయారవుతాయి. జుట్టు పొడిబారడంతో పాటు పెలుసుగా తయారవుతుంది. కనుక జుట్టు సమస్యలతో బాధపడే వారు ముందుగా వారి ఆహారపు అలవాట్లను చూసుకోవడం చాలా ముఖ్యం.

### చక్కెర, రీఫైన్డ్ పిండి

చక్కెర కలిగిన ఆహారాలను, శుద్ధి చేసిన పిండితో తయారు చేసిన ఆహారాలను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. ఇన్సులిన్ నిరోధకత పెరుగుతుంది. హార్మోన్ల అసమతుల్యతకు దారి తీస్తుంది. కాలక్రమేణా ఇది శరీరంలో వాపును పెంచుతుంది. దీంతో జుట్టు కుదుళ్లు బలహీనంగా తయారవుతాయి. కనుక వీటికి బదులుగా ఓట్స్, బ్రౌన్ రైస్, తృణ ధాన్యాలు వంటి వాటిని తీసుకోవాలి. ఫైబర్ కలిగిన ఆహారాలను తీసుకోవడం వల్ల జుట్టు ఆరోగ్యం మెరుగుపడుతుంది. బర్గర్లు, ఫ్రైస్, ప్యాక్ చేసిన ఆహారాలను తీసుకోవడం వల్ల జుట్టు ఆరోగ్యం దెబ్బతింటుంది. వీటిలో ఉప్పు, ప్రిజర్వేటివ్స్, అనారోగ్య కొవ్వులు ఉంటాయి. వీటిలో జుట్టు పెరుగుదలకు అవసరమయ్యే ఎటువంటి పోషకాలు ఉండవు. ప్రాసెస్ చేసిన ఆహారాలను తీసుకోవడం వల్ల పోషకాల లోపం తలెత్తుతుంది. దీంతో జుట్టుకు రక్తప్రసరణ సరిగ్గా జరగక జుట్టు వేగంగా రాలిపోతుంది.

### పాదరసం ఉండే చేపలు

అలాగే అధిక పాదరసం కలిగిన స్వోర్డ్ ఫిష్, కింగ్ మాకేరెల్ వంటి చేపలల్లో పాదరసం ఎక్కువగా ఉంటుంది. వీటిని తీసుకోవడం వల్ల జుట్టు పలుచగా మారుతుంది. కనుక తక్కువ పాదరసం కలిగిన సాల్మన్, సార్డిన్స్ వంటి చేపలను తీసుకోవడం మంచిది. విటమిన్ ఎ సప్లిమెంట్స్ ను ఎక్కువగా తీసుకోవడం వల్ల కూడా జుట్టు ఎక్కువగా రాలిపోతుంది. శరీరంలో విటమిన్ ఎ స్థాయిలను పరీక్షించుకోకుండానే చాలా మంది సప్లిమెంట్స్ ను తీసుకుంటున్నారు. దీంతో జుట్టు కుదుళ్లు విశ్రాంతి దశలోకి వెళ్లి జుట్టు పెరుగుదల తగ్గిపోతుంది. ఆల్కాహాల్ శరీరంపై అన్ని విధాలుగా ప్రభావాన్ని చూపుతుంది. దీని వల్ల జుట్టు ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. ఆల్కహాల్ శరీరం డీహైడ్రెటెడ్ గా మారేలా చేస్తుంది. జింక్ స్థాయిలను తగ్గిస్తుంది. జింక్ స్థాయిలు తగ్గడం వల్ల జుట్టు కణజాల పెరుగుదల, మరమ్మత్తు కూడా తగ్గుతుంది. దీని వల్ల జుట్టు రాలడం ఎక్కువవుతుంది. కనుక జుట్టు రాలే సమస్యతో బాధపడే వారు ఆల్కహాల్ కు దూరంగా ఉండడం మంచిది.


### తీపి పదార్థాలు

కృత్రిమ తీపి పదార్థాలు కొన్ని సార్లు జుట్టు పలచబడడానికి కారణమవుతాయి. కనుక జుట్టు ఎక్కువగా రాలే సమస్యతో బాధపడే వారు కొంతకాలం స్వీటెనర్లను తీసుకోవడం తగ్గించాలి. ఇక ప్రోటీన్ తీసుకోకపోవడం వల్ల కూడా జుట్టు ఎక్కువగా రాలుతుంది. జుట్టు కెరాటిన్ అనే ప్రోటీన్ తో తయారవుతుంది. ఆహారంలో ప్రోటీన్ లేకపోవడం వల్ల జుట్టు పెరుగుదల నెమ్మదిస్తుంది. జుట్టు బలహీనంగా మారడం, పలుచబడడం జరుగుతాయి. అధిక క్రాష్ డైట్స్ చేయడం ద్వారా క్యాలరీలను తీసుకోవడం పూర్తిగా తగ్గిస్తారు. దీంతో జుట్టు పెరుగుదల మందగిస్తుంది. జుట్టు రాలడం ఎక్కువవుతుంది. కనుక సమతుల్య ఆహారాన్ని తీసుకుంటూనే బరువును అదుపులో ఉంచుకునే ప్రయత్నం చేయాలి. అధికంగా ఉప్పు తీసుకోవడం వల్ల రక్తప్రసరణ సరిగ్గా ఉండదు. దీంతో జుట్టు కుదుళ్లు బలహీనపడతాయి. కనుక ఉప్పు ఎక్కువగా ఉండే ఆహారాలతో పాటు ఉప్పును తీసుకోవడం కూడా తగ్గించాలి.

### వీటిని తీసుకోవాలి

ఈ విధంగా ప్రతి ఒక్కరూ తీసుకునే ఆహారం కూడా మన జుట్టు పెరుగుదలపై ఎక్కువ ప్రభావాన్ని చూపిస్తుందని నిపుణులు చెబుతున్నారు. జుట్టు సమస్యలతో బాధపడే వారు, జుట్టు పెరుగుదల వేగంగా ఉండే వారు సరైన ఆహారాన్ని తీసుకోవాలి. ఆహారంలో ప్రోటీన్, ఐరన్, జింక్, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, విటమిన్ సి ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. అలాగే నీటిని ఎక్కువగా తాగాలి. రోజూ 7 గంటల పాటు నిద్రించాలి. ఒత్తిడిని అదుపులో ఉంచుకోవాలి. రసాయనాలు కలిగిన జుట్టు ఉత్పత్తులను వాడకూడదు. ఇలా జుట్టు పెరుగుదలకు కావల్సిన ఆహారాన్ని తీసుకుంటూ, చక్కని జీవనశైలిని పాటించడం వల్ల చక్కని ఆరోగ్యవంతమైన, బలమైన జుట్టును సొంతం చేసుకోవచ్చని వైద్యులు తెలియజేస్తున్నారు.

# చియా విత్తనాలను తింటున్నారా అయితే ఈ విషయాలను తెలుసుకోవాల్సిందే



ప్రస్తుత కాలంలో అపారమైన ప్రజాదారణ పొందిన గింజల్లో చియా విత్తనాలు ఒకటి. వీటి వాడకం ప్రస్తుత కాలంలో ఎక్కువైందని చెప్పవచ్చు. చియా గింజలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిలో ఫైబర్, ప్రోటీన్, విటమిన్లు, ఖనిజాలు, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు వంటి ఎన్నో పోషకాలు ఉన్నాయి. వీటిని తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు అదుపులో ఉంటాయి. గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. వీటిలో అధికంగా ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. వీటిని తీసుకోవడం వల్ల శక్తి స్థాయిలు రోజంతా సమతుల్యంగా నిర్వహించబడతాయి. చియా గింజలను తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. అయితే ఇవి అందరికీ ప్రయోజనకరంగా ఉన్నప్పటికీ బీపీ తక్కువ ఉన్నవారు వీటిని తీసుకునే విషయంలో జాగ్రత్తగా ఉండాలని వైద్యులు చెబుతున్నారు.

### బీపీ తక్కువగా ఉంటే

దాదాపుగా చియా విత్తనాలు అందరికీ సురక్షితం అయినప్పటికీ తక్కువ బీపీ ( హైపోటెన్షన్) ఉన్న వారు ఈ విత్తనాలను తీసుకునే విషయంలో జాగ్రత్తగా ఉండాలి. వీటిలో ఫైబర్, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి బీపీని స్వల్పంగా తగ్గిస్తాయి. తక్కువ బీపీ ఉన్నవారు వీటిని తీసుకోవడం వల్ల బీపీ మరింత తగ్గే అవకాశం ఉంటుంది. తల తిరగడం, స్పృహ కోల్పోవడం, బలహీనంగా అనిపించడం వంటి లక్షణాలను అనుభవించే వారు చియా విత్తనాలను ఎక్కువగా తీసుకోవడం వల్ల ఈ లక్షణాలు మరింత ఎక్కువయ్యే అవకాశం ఉంటుంది. కనుక చియా విత్తనాలను తగిన మోతాదులో మితంగా తీసుకోవడం చాలా ముఖ్యమని వైద్యులు చెబుతున్నారు. అలాగే వీటిని తీసుకున్న తరువాత శరీరంలో కనిపించే లక్షణాలను గమనిస్తూ ఉండాలని కూడా వారు సూచిస్తున్నారు.


### బీపీపై ప్రభావం చూపే అవకాశం

ఇక యాంటీ హైపర్‌టెన్సివ్ మందులను వినియోగించే వారు చియా విత్తనాలను తీసుకునే ముందు వైద్యులను సంప్రదించడం చాలా అవసరమని కూడా వారు తెలియజేస్తున్నారు. బీపీ సంఖ్యలపై చియా విత్తనాలు ప్రభావం చూపిస్తాయని కనుక వీటిని తీసుకునే విషయంలో జాగ్రత్తగా ఉండాలని వారు చెబుతున్నారు. వీటిలో ఉండే ఫైబర్ రక్తనాళాల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అలాగే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు వాపును తగ్గించడంలో, రక్తనాళాల వశ్యతను మెరుగుపరచడంలో, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. వీటిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి రక్తపోటును తగ్గిస్తాయి. వీటిని క్రమం తప్పకుండా ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల సిస్టోలిక్ బీపీ తగ్గుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ విధంగా చియా విత్తనాలు బీపీపై ప్రభావాన్ని చూపిస్తాయని వైద్యులు చెబుతున్నారు.

### కొన్ని సూచనలు అవసరం

ఇక వీటిని తీసుకునే విషయంలో కొన్ని సూచనలను పాటించడం మంచిదని కూడా వారు చెబుతున్నారు. చియా విత్తనాలను ఎల్లప్పుడూ నానబెట్టి నీటితో కలిపి తీసుకోవాలి. ఇలా తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థలో అసౌకర్యం తగ్గుతుంది. అలాగే వీటిని మొదటగా చిన్న మొత్తంలో తీసుకోవాలి. ముందుగా ఒక టీ స్పూన్ మోతాదులో ప్రారంభించాలి. అలాగే వీటిని తీసుకున్న తరువాత శరీరంలో కనిపించే లక్షణాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలి. శరీర ఆరోగ్య విషయంలో చిన్న మార్పులను గమనించిన వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. చియా గింజలు ఆరోగ్యానికి మంచివే అయినప్పటికీ లో–బీపీతో బాధపడే వారు వీటిని తీసుకునే విషయంలో జాగ్రత్తలు వహించడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.

## పాటలు వింటూ పరుగు



ఆరోగ్యం కోసం నిత్యం వాకింగ్, జాగింగ్ చేస్తుంటారు. వారిలో కొందరు పాటలు వింటూ.. వ్యాయామంలో మునిగిపోతుంటారు. ఇలా ఎక్సర్‌సైజ్ చేసేటప్పుడు సంగీతం వినడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. మానసిక ఒత్తిడిని తగ్గించడంలో వ్యాయామంతోపాటు సంగీతం కూడా కీలక పాత్ర పోషిస్తుంది. ఇవి రెండూ కలిస్తే.. ఫలితాలు మరింత మెరుగ్గా ఉంటాయి. కార్టిసాల్ స్థాయిలు తగ్గి, మనసును ప్రశాంతంగా ఉంచుతాయి. పాటలు వినడం వల్ల.. శారీరక అలసట నుంచి మెదడు దృష్టి మళ్లుతుంది. దీనివల్ల కండరాల నొప్పి తక్కువగా అనిపిస్తుంది. ఫలితంగా, మరింత ఎక్కువ సమయం, ఎక్కువ శ్రమతో కూడిన వ్యాయామాలు చేసే అవకాశం ఉంటుంది. హెడ్‌ఫోన్స్ పెట్టుకొని పాటలు వినడం వల్ల.. బయటి శబ్దాలు మీ దృష్టికి రాకుండా ఉంటాయి.దాంతో, మీ ఫోకస్ అంతా వ్యాయామంపైనే కేంద్రీకృతం అవుతుంది. పాటల్లోని బీట్స్ కూడా మీ కదలికలను నియంత్రిస్తుంటాయి. ఫాస్ట్‌బీట్ పాటలు వింటుంటే.. మీకు తెలియకుండానే మీ అడుగుల వేగం పెరుగుతుంది. ఉత్తేజపరిచే పాటలు వింటున్నప్పుడు శరీరంలో సహజంగానే డోపమైన్, సెరోటోనిన్ వంటి ఫీల్ గుడ్ హార్మోన్లు విడుదలవుతాయి. ఇవి బద్ధకాన్ని వదిలిస్తాయి. వ్యాయామంపై ఆసక్తిని పెంచుతాయి. ఒంటరిగా, రాత్రి వేళల్లో వాకింగ్ చేసేటప్పుడు సంగీతం వినడం వల్ల.. భద్రతా భావం కలుగుతుంది.

## ఈ నారోగ్య సమస్యలు ఉన్నవారు దానిమ్మ పండ్లను అసలు తినకూడదు



మనిషి ఆరోగ్యానికి మేలు చేసే వివిధ రకాల పండ్లల్లో దానిమ్మ పండ్లు కూడా ఒకటి. దానిమ్మ పండు చాలా రుచిగా ఉంటుంది. దీనిలో ఆరోగ్యానికి మేలు చేసే ఎన్నో పోషకాలు ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. దానిమ్మ పండును తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందన్న సంగతి అందరికీ తెలిసిందే. అయితే దానిమ్మ అందరికీ ఒకేవిధమైన ప్రయోజనాలను అందించదని వైద్యులు చెబుతున్నారు. కొందరికి దీనిని తీసుకోవడం ద్వారా జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అలాగే కొందరు ఇతర అనారోగ్య సమస్యలకు మందులు వాడుతూ ఉంటారు. దానిమ్మ గింజలు ఈ మందులతో కలిసి శరీరానికి ఎక్కువ హానిని కలిగించే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. దానిమ్మ పండ్లు ఆరోగ్యానికి మంచివే అయినప్పటికీ ఇవి అందరికీ సరిపడవని వైద్యులు చెబుతున్నారు. దానిమ్మపండ్లకు ఎవరెవరు దూరంగా ఉండాలో ఇప్పుడు తెలుసుకుందాం.

### హైపోటెన్షన్ ఉంటే


దానిమ్మ పండ్లల్లో పొటాషియం, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రక్తపోటును తగ్గించడంలో ప్రభావవంతంగా పని చేస్తాయి. రోజుకు 300 ఎమ్ఎల్ దానిమ్మరసాన్ని తీసుకోవడం వల్ల రెండు నెలల్లో దాదాపు 5 ఎఎంస్త్ర వరకు సిస్టాలిక్ రక్తపోటు, దాదాపు 3 ఎఎంస్త్ర డయాస్టాలిక్ రక్తపోటు తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు. అయితే ఇప్పటికే హైపోటెన్షన్ తో బాధపడే వారు వీటిని తీసుకోవడం వల్ల రక్తపోటు మరింత తగ్గే అవకాశం ఉంది. కొన్నిసార్లు దృష్టి లోపం, మూర్ఛ, తీవ్రమైన సందర్భాల్లో షాక్ వచ్చే అవకాశం కూడా ఉందని వైద్యులు చెబుతున్నారు. దానిమ్మ ఏసీఈ ఇన్హిబిటర్లు, స్టాటిన్స్, బీటా బ్లాకర్స్, యాంటీకోగ్యులెంట్స్ వంటి మందులతో సంకర్షణ చెందుతుంది. దానిమ్మ పండులో ఉండే సమ్మేళనాలు ఈ మందులను కాలేయం ప్రాసెస్ చేసే విధానాన్ని నెమ్మదిస్తాయి. దీంతో మందులు శరీరంలో ఎక్కువ సమయం ఉండడం వల్ల శరీరంలో ఔషధ స్థాయిలు పెరుగుతాయి. వీటి వల్ల కలిగే దుష్ప్రభావాలు ఎక్కువవుతాయి. గుండె సమస్యలతో బాధపడే వారికి, దీర్ఘకాలిక మందులు తీసుకునే వారికి ఇది ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది.

### రక్తం గడ్డ కట్టే విధానంపై

దానిమ్మపండ్లు రక్తం గడ్డకట్టే విధానాన్ని ప్రభావితం చేస్తాయి. కనుక శస్త్రచికిత్స జరగడానికి ముందు కనీసం రెండు వారాల పాటు దానిమ్మ పండ్లను తీసుకోకూడదని వైద్యులు చెబుతూ ఉంటారు. అంతేకాకుండా అనస్థీషియా మందులతో కూడా ఇవి సంకర్షణ చెందుతాయి. దీంతో శస్త్ర చికిత్స సమయంలో రక్తస్రావం ఎక్కువగా అయ్యే అవకాశం ఉంది. అలాగే దానిమ్మ పండ్లల్లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణక్రియుకు ఎంతో మేలు చేస్తుంది. కానీ సున్నితమైన జీర్ణ వ్యవస్థ ఉన్న వారిపై ఇది ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తుంది. ఈ పండ్లలో టానిన్లు ఉంటాయి. ఇవి పేగు పొరలకు చికాకును కలిగిస్తాయి. ఉబ్బరం, విరేచనాలు వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అలాగే ఇవి గట్టిగా ఉంటాయి. త్వరగా జీర్ణం కావు. కనుక వీటిని ఎక్కువ మొత్తంలో తీసుకోవడం వల్ల జీర్ణక్రియపై ఒత్తిడి పడే అవకాశం ఉంది. అంతేకాకుండా దానిమ్మ పండ్లు కొందరిలో అలర్జీని కలిగించే అవకాశం ఉంది. దురద, ముఖం వాపు రావడం, దద్దుర్లు, తీవ్రమైన సందర్భాల్లో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలగడం, అనాఫిలాక్సిన్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఆహార అలర్జీ ఉన్న వారిలో దానిమ్మతో క్రాస్ రియాక్షన్ లు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. దానిమ్మ పండ్లు ఆరోగ్యానికి మేలు చేసేవే అయినప్పటికీ అందరికి ఇవి అనుకూలంగా ఉండవని వైద్యులు చెబుతున్నారు. అలర్జీ ఉన్న వారు, శస్త్రచికిత్స షెడ్యూల్ చేయబడిన వారు, సున్నితమైన జీర్ణవ్యవస్థ ఉన్న వారు, ఇతర అనారోగ్య సమస్యలకు మందులు వాడే వారు వీటిని తీసుకునే విషయంలో జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.

# సూపర్ 8 కోసం టీం ఇండియాభారీ మార్పులు!

టీ' 20 ప్రపంచ కప్ 2026లో సూపర్ 8 దశ పోటీ ఫిబ్రవరి 21న ప్రారంభమవుతుంది. తదుపరి దశకు చేరుకునే ఎనిమిది జట్లను నాలుగు జట్లు చొప్పున రెండు గ్రూపులుగా విభజించారు. టీం ఇండియా తన నాలుగు మ్యాచ్‌ల్లోనూ గెలిచి గ్రూప్ దశలో అగ్రస్థానంలో నిలిచింది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో, టీం ఇండియా స్పష్టంగా బాగా రాణిస్తోంది, కానీ ఖూూ, నెదర్లాండ్స్ వంటి జట్లు భారత బౌలింగ్ లోపాలను బహిర్గతం చేశాయి. ఇది కాస్త ఆందోళన కలిగిస్తోంది. గ్రూప్ దశలో, ఇషాన్ కిషన్ నుంచి వరుణ్ చక్రవర్తి, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ వరకు అందరూ బాగా రాణించారు. అయితే, కొంతమంది ఆటగాళ్ళు అంచనాలను అందుకోలేకపోయారు. వారి ప్రదర్శన ఆధారంగా సూపర్ 8 నుంచి ఎలిమినేట్ అయ్యే అవకాశం ఉంది. వారిలో ముగ్గురు ఆటగాళ్ల పేర్లు ఎక్కువగా వినిపిస్తోంది. 2025లో అభిషేక్ శర్మ 859 పరుగులు చేశాడు. అదే బ్యాట్స్‌మన్ 2026 ౨20 ప్రపంచ కప్‌లో మొదటి మూడు ఇన్నింగ్స్‌లలో తన ఖాతా తెరవడంలో విఫలమయ్యాడు. దీంతో ఏం జరుగుతోందనే అనుమానం చాలా మందిలో కనిపిస్తోంది. ప్రపంచ కప్‌లో అభిషేక్ శర్మ ఇప్పటికే 0 పరుగులకే హ్యాట్రిక్ అవుట్‌లను సాధించాడు. గ్రూప్ దశ కంటే సూపర్ 8 దశ చాలా కఠినంగా ఉంటుంది. జట్టుకు గట్టి సవాల్‌గా మారనుంది. అభిషేక్ పేలవమైన ఫామ్ టీమ్ ఇండియా ప్రపంచ కప్ గెలవాలనే ఆశలకు ఆటంకం కలిగించక ముందే అతన్ని ప్లేయింగ్ 11 నుంచి తొలగించే అవకాశం ఉంది.గ్రూప్ దశలో రింకు సింగ్ నాలుగు మ్యాచ్‌లు కూడా ఆడాడు. ఖూూతో జరిగిన మ్యాచ్‌లో, అతను 14 బంతుల్లో కేవలం 6 పరుగులు మాత్రమే



చేయగలిగాడు. అప్పటి నుంచి అతను మూడు ఇన్నింగ్స్‌లలో 6, 4, 4 బంతులను ఎదుర్కొన్నాడు. అతనికి ఎక్కువగా 7 స్థానంలో బ్యాటింగ్‌కు వస్తున్నాడు. కానీ వాషింగ్టన్ సుందర్ రాకతో, రింకును ప్లేయింగ్ ఎలెవన్ నుంచి తొలగించవచ్చు. రింకు ఎక్కువ బంతులు ఆడలేదు, కాబట్టి అతను పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. అయితే, వాషింగ్టన్ సుందర్ బ్యాటింగ్‌లో కూడా ఇలాంటి పాత్ర పోషించగలడు, అతని రాక బౌలింగ్ విభాగాన్ని పటిష్టం అవుతుంది. అర్ష్‌దీప్ సింగ్ ఆడతాడా లేదా కొత్త ఆటగాడు ఆడతాడా అనేది పిచ్ పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. శ్రీలంకలో పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో, టీమ్ ఇండియా అర్ష్‌దీప్‌ను పక్కనపెట్టి, అదనపు స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను జట్టులోకి తీసుకుంది. ఇప్పటివరకు జరిగిన మ్యాచ్‌లు జస్ప్రీత్ బుమ్రా, హార్దిక్ పాండ్యా ఇద్దరు ప్రధాన పేసర్ల పాత్ర పోషిస్తున్నారని స్పష్టంగా చూపించాయి. భారత్ మొదటి సూపర్ 8 మ్యాచ్ నరేంద్ర మోడీ స్టేడియంలో జరుగుతుంది, కానీ రెండో మ్యాచ్ చెన్నైలో జరుగుతుంది. ఇక్కడ స్పిన్నర్లకు అనుకూలంగా ఉంటుంది. భారత జట్టులోకి అర్ష్‌దీప్‌ను డ్రాప్ చేసి అదనపు స్పిన్నర్‌ను జట్టులోకి తీసుకుంటే ఆశ్చర్యం లేదు.

## సికిందర్ రజా అరుదైన ఘనత!



క్రికెట్‌లో వయసు అనేది కేవలం ఒక నెంబరే అని మరోసారి నిరూపించాడు జింబాబ్వే కెప్టెన్ సికందర్ రజా. ఈ టీ20 వరల్డ్‌కప్‌లో ఆడుతున్న రజా జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాడు. గురువారం శ్రీలంకతో మ్యాచ్‌లోనూ రజా అత్యుత్తమ ఇన్నింగ్స్‌లో చెలరేగిపోయాడు. తుఫాన్ ఇన్నింగ్స్‌తో తమ జట్టుకు విజయం అందించాడు. ఈ క్రమంలో టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ రికార్డును రజా బ్రేక్ చేశాడు.కాగా, ఈ మ్యాచ్‌లో రజా 26 బంతుల్లోనే 45 పరుగులు బాదాడు. 4 సిక్సర్లు, 2 ఫోర్లు ఉన్నాయి. కీలకమైన దశలో బ్రియాన్ బెన్నెట్‌తో కలిసి 65 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. దీంతో అతడికి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. అయితే ఈ అవార్డును అందుకోవడం ద్వారా సికందర్ రజా కొత్త రికార్డును సృష్టించాడు. నిన్నటికి సికిందర్ రజా వయసు 39 సంవత్సరాల 301 రోజులు. దీంతో ఓకెప్టెన్?గా ×జజ టోర్నమెంట్‌లో 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును గెలుచుకున్న అతి పెద్ద వయస్కుడిగా రజా రికార్డు కొట్టాడు. ఇదివరకు ఈ రికార్డ్ భారత్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ పేరిట ఉండేది. అతడు 2025 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్?లో న్యూజిలాండ్?పై విన్నింగ్ ఇన్నింగ్స్? ఆడి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కించుకున్నాడు. అప్పటికి హిట్?మ్యాన్ వయసు 37 సంవత్సరాల 331 రోజులు. తాజాగా రజా ఈ రికార్డ్?ను బ్రేక్ చేశాడు. రోహిత్‌ను మాత్రమే కాకుండా సికందర్ పాకిస్థాన్ మాజీ క్రికెటర్ షోయబ్ మాలిక్‌ను కూడా అధిగమించాడు. టీ 20 ప్రపంచ కప్ చరిత్రలో 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు గెలుచుకున్న రెండో పెద్ద వయస్కుడిగా నిలిచాడు. ఈ జాబితాలో రజా కంటే శ్రీలంక మాజీ స్టార్ క్రికెటర్ సనత్ జయసూర్య (39 సంవత్సరాల 345 రోజులు) మాత్రమే ముందున్నాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే, శ్రీలంకతో జరిగిన ఈ మ్యాచ్?లో జింబాబ్వే 6 వికెట్ల తేడాతో నెగ్గింది. 179 పరుగుల లక్ష్యాన్ని 19.3 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి ఛేదించింది. బ్రియాన్ బెన్నెట్ (59 పరుగులులి), సికిందర్ రజా (45 పరుగులు) అద్భుతంగా ఆడారు. శ్రీలంక బౌలర్లలో డాసన్ హేమంత 2, డాసన్ షనక, దునిత్ వెల్లలాగే చెరో 1 వికెట్ దక్కించుకున్నారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 178 పరుగులు చేసింది. ఓపెనర్ పాథుమ్ నిస్సంక (62 పరుగులు) హాఫ్ సెంచరీతో అలరించగా, పవన్ రత్నాయకే (44 పరుగులు) రాణించాడు.


# పెద్ద జట్లకు జింబాబ్వే వార్నింగ్ బెల్స్!

క్రికెట్?లో ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవరూ ఊహించలేరు. ఒకప్పుడు పసికూనగా భావించిన జట్టు ఏకంగా ప్రపంచ విజేతలకే చుక్కలు చూపిస్తుంటే ఆ కిక్కే వేరుగా ఉంటుంది. ప్రస్తుత టీ20 వరల్డ్ కప్‌లో సరిగ్గా ఇదే సీన్ రిపీట్ అవుతోంది. గ్రూప్ స్టేజ్ మ్యాచులు మొదలైనప్పుడు జింబాబ్వే జట్టు సూపర్ 8కి వెళ్తుందని ఎవరు కూడా అంచనా వేసి ఉండరు. కానీ ఎవరి అంచనాలకు అందకుండా ఆ జట్టు అత్యుత్తమ క్రికెట్ ఆడుతూ సూపర్ 8కు దూసుకెళ్లింది. ఈ టోర్నీలో జింబాబ్వే జట్టు చూపించిన కసి, పోరాట పటిమ చూస్తుంటే ఇప్పుడు పెద్ద జట్లకు కూడా వణుకు మొదలైంది. అంతా అయిపోయింది! అనుకున్న కథను మళ్లీ మొదటి నుంచి రాస్తూ, సరికొత్త రికార్డులతో దూసుకుపోతున్న ఆ జట్టు ప్రస్థానం ఇప్పుడు క్రీడా ప్రపంచంలో హాట్ టాపిక్‌గా మారింది. జింబాబ్వే క్రికెట్ చరిత్రలో గత కొన్ని ఏళ్లు చాలా ఇబ్బందికరంగా సాగాయి. ముఖ్యంగా 2024 టీ20 వరల్డ్ కప్?కు కనీసం అర్హత కూడా సాధించలేకపోవడం ఆ జట్టు అభిమానులను తీవ్రంగా కలిచివేసింది. టీమ్ మేనేజ్?మెంట్?లో సరైన ప్రణాళికలు లేకపోవడం, జింబాబ్వే క్రికెట్ బోర్డులో చోటు చేసుకున్న కొన్ని ఆర్థిక పరమైన ఆరోపణలు జట్టు పర్ఫార్మెన్స్?పై భారీ ప్రభావాన్ని చూపాయి. సరైన వనరులు లేక, ఆటగాళ్ల మధ్య సమన్వయం కుదరక ఆ జట్టు ఒక దశలో పతనానికి చేరువైంది. కానీ ఆ ఒడుదొడుకుల నుంచి గుణపాఠం నేర్చుకున్న బోర్డు, తన వ్యూహాలను పూర్తిగా మార్చేసింది. పక్కా ప్రణాళికలతో ఆటగాళ్లలో ఆత్మవిశ్వాసాన్ని నింపి, ఈసారి వరల్డ్ కప్?కు అర్హత సాధించింది. అంతేకాకుండా ఈసారి టోర్నీ?లో ఎలాగైనా తమ సత్తా చాటాలని పట్టుదలతో బరిలోకి దిగింది.ఈసారి గ్రూప్ స్టేజ్?లో జింబాబ్వే ఆట తీరు చూస్తుంటే ప్రతి మూమెంట్?లోనూ గెలుపు కోసమే ఆడుతున్నట్లు అనిపించింది. గ్రూప్ దీలో



బలమైన ప్రత్యర్థిగా ఉన్న ఆస్ట్రేలియా జట్టుకే దిమ్మతిరిగే స్ట్రోక్ ఇచ్చింది. ఆసీస్ లాంటి దిగ్గజ జట్టును ఓడించి టోర్నీ నుంచి ఇంటికి పంపడంలో జింబాబ్వే కీలక పాత్ర పోషించింది. అదేదో గాలివాటానికి వచ్చిన విజయం అనుకునేలోపే శ్రీలంకను చిత్తు చేసి మరో సంచలనం సృష్టించింది.శ్రీలంక జట్టు మంచి ఫామ్?లో ఉండటమే కాకుండా తమ సొంత గడ్డపై ఆడుతున్నా, జింబాబ్వే ఏ మాత్రం వెనక్కి తగ్గలేదు. ఇటీవల చివరి గ్రూప్ స్టేజ్ మ్యాచ్?లో లంక నిర్దేశించిన 179 పరుగుల భారీ లక్ష్యాన్ని 19.3 ఓవర్లలోనే ఛేదించి 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ వరుస విజయాలతో గ్రూప్? బీ లో ఒక్క ఓటమి కూడా లేకుండా టేబుల్ టాపర్?గా నిలిచి సూపర్ 8 దశకు సగర్వంగా దూసుకెళ్లింది. ఈ విజయాల్లో జింబాబ్వే కీలక ఆటగాళ్ల పాత్ర ఎంతో ఉంది. బ్యాటింగ్?లో బ్రయాన్ బెన్నెట్ నిలకడగా రానిస్తూ జట్టుకు వెన్నెముకలా నిలుస్తున్నాడు. శ్రీలంకతో జరిగిన మ్యాచులో 63 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడి జట్టును గెలిపించాడు. ఇక కెప్టెన్ సికందర్ రజా తన అనుభవంతో బ్యాటింగ్, బౌలింగ్?లో రాణిస్తూ లంకపై 45 పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచాడు. బౌలింగ్ విభాగంలో బ్లెస్సింగ్ ముజర్బాని నిప్పులు చెరిగే బంతులతో ప్రత్యర్థులను వణికిస్తున్నాడు. శ్రీలంకపై కూడా ముజర్బాని 2 వికెట్లు తీసి తన సత్తా చాటారు. బ్రాడ్ ఎవాన్స్, రిచర్డ్ నగరావ వంటి బౌలర్లు కూడా పరిస్థితిని బట్టి వికెట్లు తీస్తూ ప్రత్యర్థి టీమ్స్ ని కట్టడి చేస్తున్నారు. ఇప్పుడు టాప్ జట్లతో సూపర్ - 8 లో జింబాబ్వేకు అసలైన పరీక్ష ఎదురుకాబోతోంది. అయితే ఆ జట్టును ఇప్పుడు ఏ టీమ్ కూడా తక్కువ అంచనా వేసే పరిస్థితి లేదు. గ్రూప్ స్టేజ్?లో ప్రదర్శించిన పోరాట పటిమతో జింబాబ్వే ఇప్పుడు ఇతర జట్లకు వార్నింగ్ బెల్స్ మోగించింది. సూపర్ 8లో జింబాబ్వేతో తలపడనున్న టీమ్‌ఇండియా, సౌతాఫ్రికా, వెస్టిండీస్ వంటి జట్లు చాలా సీరియస్ గా ప్లాన్ చేసుకుంటున్నాయి. ఏ మాత్రం లైట్ తీసుకున్నా జింబాబ్వే మరోసారి షాక్ ఇచ్చే అవకాశం ఉంది. పరిస్థితిని బట్టి తమ ఆటను మార్చుకుంటూ, తడబడకుండా ఆడుతున్న జింబాబ్వే ఇప్పుడు టోర్నీలో మోస్ట్ డేంజరస్ టీమ్?గా మారిపోయింది. సెమీస్ బెర్త్ కోసం జరిగే పోరులో జింబాబ్వే ఏ పెద్ద జట్టును ఇంటికి పంపిస్తుందో అని అందరూ ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ఈ మూడు మ్యాచుల్లో జింబాబ్వే గనుక తమ ఫామ్?ను కొనసాగిస్తే సెమీ ఫైనల్స్?కు చేరి కొత్త రికార్డు సృష్టించడం ఖాయం. ఏదేమైనా జింబాబ్వే ప్రయాణం ఈ వరల్డ్ కప్?కే హైలైట్?గా నిలిచింది. మరి సూపర్ 8 లో ఈ పసికూన ఇంకెన్ని సంచలనాలు సృష్టిస్తుందో వేచి చూడాలి.


## మా జట్టుకు ఓ విరాట్ కోహ్లీ కావాలి..



2026 టీ20 ప్రపంచకప్ గ్రూప్ దశ నుంచే హాట్ ఫేవరెట్ ఆస్ట్రేలియా జట్టు అనూహ్యంగా నిష్క్రమించింది. ఈ ఓటమి అనంతరం ఆస్ట్రేలియా స్టార్ బౌలర్ పాట్ కమ్మిన్స్ భారత రన్ మెషిన్ విరాట్ కోహ్లీపై చేసిన వ్యాఖ్యలు క్రికెట్ ప్రపంచంలో చర్చనీయాంశంగా మారాయి. వరల్డ్ కప్‌లో జింబాబ్వేతో జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఓటమిని విశ్లేషిస్తూ, ఒక దశలో 18 బంతుల్లో 48 పరుగులు కావాల్సిన పరిస్థితిని కమ్మిన్స్ గుర్తుచేశారు. ఆ సమయంలో విరాట్ కోహ్లీ తప్ప మరే బ్యాటర్ కూడా ఆ లక్ష్యాన్ని ఛేదించలేడని ఆయన అభిప్రాయపడ్డారు. "మా జట్టులో ప్రతిభావంతులైన ఆటగాళ్లు ఉన్నారు, కానీ మాకొక విరాట్ కోహ్లీ లేదు. మ్యాచ్ ఓడిపోయే స్థితిలో ఉన్నప్పుడు ఒత్తిడిని చిత్తు చేస్తూ జట్టును ఒంటి చేత్తో గెలిపించే సత్తా ఒక్క కోహ్లీకే ఉంది," అని కమ్మిన్స్ తెలిపారు. జింబాబ్వేతో ఆడిన మ్యాచ్‌లో ఆఖరి ఓవర్లలో అలాంటి ఇన్నింగ్స్ ఆడగలిగే బ్యాటర్ లేకపోవడం వల్లే ఓడిపోయామని ఆయన వెల్లడించారు. కోహ్లీ క్రీజులో ఉంటే ప్రత్యర్థి జట్టులో భయం ఉంటుందని, 37 ఏళ్ల వయసులో కూడా అతడి ఫిట్నెస్, ఆట పట్ల అంకితభావం అద్భుతమని కమ్మిన్స్ కొనియాడారు. విరాట్ కోహ్లీ కేవలం తన బ్యాటింగ్ సామర్థ్యంతోనే కాకుండా, తన ఫిట్నెస్‌తోనూ అందరినీ ఆకట్టుకుంటున్నారు. 37 ఏళ్ల వయసులో కూడా కోహ్లీ చూపిస్తున్న ఫిట్నెస్, ఆట పట్ల ఉన్న అంకితభావం అద్భుతమని, అది ఏ యువ ఆటగాడికైనా స్ఫూర్తిదాయకమని కమ్మిన్స్ కొనియాడారు. ఆస్ట్రేలియా బ్యాటర్లు ఒత్తిడికి లోనై వికెట్లు పారేసుకున్న చోట కోహ్లీ ఉంటే పరిస్థితి మరోలా ఉండేదని కమ్మిన్స్ అభిప్రాయపడ్డారు.

## బంగ్లాదేశ్‌ను బలిపశువును చేసిన పాకిస్థాన్..

క్రికెట్ ప్రపంచంలో ఇప్పుడు ఒక సంచలన వార్త హల్‌చల్ చేస్తోంది. 2026 టీ20 వరల్డ్ కప్ వేదికగా భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్ మధ్య జరిగిన డ్రామా వెనుక అసలు సూత్రధారి పాకిస్థాన్ క్రికెట్ బోర్డ్ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ అని తాజాగా వెలుగులోకి వచ్చింది. భారత్‌లో అడుగుపెట్టేందుకు బంగ్లాదేశ్‌ను ఒప్పించకుండా, వారిని రెచ్చగొట్టి టోర్నీ నుంచి తప్పుకునేలా చేయడంలో నఖ్వీ కీలక పాత్ర పోషించారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.టీ20 వరల్డ్ కప్ 2026 కోసం భారత్‌కు వచ్చేందుకు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డ్ భద్రతా కారణాల దృష్ట్యా నిరాకరించిన సంగతి తెలిసిందే. దీనిపై పెద్ద ఎత్తున చర్చలు జరిగాయి. ఆ సమయంలో పాకిస్థాన్ కూడా బంగ్లాదేశ్‌కు మద్దతుగా నిలిచి, తాము కూడా భారత్‌తో ఆడే మ్యాచ్‌ను బహిష్కరిస్తామని ఐసీసీని బెదిరించింది. చివరకు ఐసీసీ జోక్యంతో పాకిస్థాన్ దారికి వచ్చినప్పటికీ, బంగ్లాదేశ్ మాత్రం తన పంతం వీడలేదు. ఫలితంగా ఐసీసీ బంగ్లాదేశ్‌ను టోర్నీ నుంచి తప్పించి, వారి స్థానాన్ని స్కాట్లాండ్‌కు కేటాయించింది.బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డ్ మాజీ జనరల్ సెక్రటరీ సయ్యద్ అష్రఫుల్ హక్ తాజాగా రేవ్‌స్పోర్ట్స్?కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సంచలన నిజాలు వెల్లడించారు. బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు అమినుల్ ఇస్లాం, పాక్ బోర్డు ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ మాటలు నమ్మి మోసపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "అమినుల్ ఇస్లాం చాలా అమాయకంగా నఖ్వీ వేసిన ఉచ్చులో పడిపోయారు. నఖ్వీ తన



మాటలతో అమినుల్‌ను ప్రభావితం చేసి, భారత్‌కు వ్యతిరేకంగా నిర్ణయం తీసుకునేలా ప్రోత్సహించారు. దీనివల్ల బంగ్లాదేశ్ క్రికెట్ ప్రతిష్ట అంతర్జాతీయంగా దెబ్బతింది" అని అష్రఫుల్ మండిపడ్డారు. పాకిస్థాన్ కూడా మొదట భారత్‌తో ఆడబోమని భీష్మించుక కూర్చుంది. కానీ, ఐసీసీ కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చడంతో తోకముడిచింది. మాకు వ్యక్తిగత ప్రయోజనం లేదు, కేవలం బంగ్లాదేశ్‌కు గౌరవం దక్కాలనే మేం పోరాడాం అని నఖ్వీ అప్పట్లో బిల్డప్ ఇచ్చినప్పటికీ, అసలు ఉద్దేశం భారత్‌ను ఇబ్బంది పెట్టడమేనని ఇప్పుడు అర్థమవుతోంది. తీరా మ్యాచ్ ఆడిన తర్వాత, భారత జట్టు పాకిస్థాన్‌ను 61 పరుగుల తేడాతో ఘోరంగా ఓడించి బుద్ధి చెప్పింది.అష్రఫుల్ హక్ అభిప్రాయం ప్రకారం.. రాజకీయాల వల్ల బంగ్లాదేశ్ క్రికెట్ 5 నుంచి 10 ఏళ్లు వెనక్కి వెళ్లే ప్రమాదం ఉంది. ముస్తాఫిజుర్ రెహమాన్, లిటన్ దాస్ వంటి సీనియర్ ఆటగాళ్లకు ఇది చివరి వరల్డ్ కప్ కావొచ్చు, కానీ బోర్డు తీసుకున్న తప్పుడు నిర్ణయం వల్ల వారు ఒక గొప్ప అవకాశాన్ని కోల్పోయారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers,
RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609